# అగ్రిక్లినిక్ SM

సమగ్ర వ్యవసాయ మాసపత్రిక

## సంక్షుభిత వ్యవసాయానికి సమగ్ర సస్య చికిత్స

సంపుటి : 2   సంచిక : 8   జనవరి, 2012   పేజీలు : 56   వెల : ₹ 30/-



నూతన సంవత్సర మరియు సంక్రాంతి 2012 శుభాకాంక్షలు

## ఘాటైన మిరపసాగుకు లోతైన ఆలోచన
## రైతులను ఉత్తేజపరుస్తున్న
# నోవా ఆధునిక మిరపసాగు యజ్ఞం



భవిష్యత్ వ్యవసాయంపై ఎన్.ఆర్.ఐ. మేధోమథనం



చిలకడదుంప సాగు
మేలైన యాజమాన్య పద్ధతులు




వ్యవసాయ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతు ముంగిటకు చేరవేస్తూ,
భారతదేశ వ్యవసాయ ముఖచిత్రాన్ని సమున్నతంగా తీర్చిదిద్దుటకు

## నోవా అగ్రిటెక్ ప్రై. లిమిటెడ్ - హైదరాబాద్ వారి

మరో అత్యున్నత ఉత్పాదన

# నోవా మల్చ్™

5 LAYER FILM

భారత దేశంలో మొట్టమొదటిసారిగా ప్రపంచ శ్రేణి ప్రమాణాలతో,
యు.వి. స్టెబిలైజ్డ్ టెక్నాలజీతో తయారుచేయబడిన 5 లేయర్డ్ నోవా మల్చ్™ ఫిల్మ్

వివరములకు మరియు సరఫరా కొరకు సంప్రదించండి

AN ISO 9001:2008 CERTIFIED COMPANY
NOVA AGRITECH

## అగ్రిప్లాస్టిక్ విభాగం

## నోవా అగ్రిటెక్ ప్రై. లిమిటెడ్

MJR రెసిడెన్సీ, విఠల్‌నగర్, చిన్నతోకట్ట, న్యూ బోయినపల్లి, సికింద్రాబాద్ - 500 011
ఫోన్ : 040-27957082, ఫ్యాక్స్ : 040-27957081, మొబైల్ : 8121678999.
E-mail : agriplastics@novaagritech.com Website : www.novaagritech.com

**An ISO 9001 : 2008 Certified Company** **...for better HARVEST**

అగ్రి క్లినిక్ SM
సమగ్ర వ్యవసాయ మాసపత్రిక
RNI APTEL / 2010 /34567

సంపుటి : 2 సంచిక : 8 జనవరి, 2012

ఎడిటర్
ఏలూరి సాంబశివరావు, M.Sc., (Hort)

అసోసియేట్ ఎడిటర్
వై.వి. నరసింహారావు

మార్కెటింగ్ మేనేజర్
ఉదయ్ పైడిపాటి, M.B.A. (HR)

డిజైనింగ్ & డి.టి.పి.
ఎమ్. ఆదినారాయణ (బాబు)
ఎమ్. మధుబాల

Printer, Publisher, and Owned by :
Yeluri Sambasiva Rao, M.Sc., (Hort)

Printed at Prajasakthi Daily Printing Press
M.B. Bhavan, RTC 'X' Roads, Hyderabad - 20.

Published at :
Plot No. 5, MJR Residency, Vittal Nagar,
Chinatokatta, New Bowenpally,
Secunderabad - 11. A.P. India

Editor :
Yeluri Sambasiva Rao, M.Sc., (Hort)

Editorial & Marketing Office :
Kisan Media Innovations Pvt. Ltd.
Plot No. 5, MJR Residency, Vittal Nagar,
Chinatokatta, New Bowenpally,
Secunderabad - 11. A.P. India
Phone : 040-40206238, Fax :040-27957081
E-mail : agriclinic.org@gmail.com
info@agriclinic.org
kisanmediainnovations@gmail.com,

No Part of this magazine can be reproduced, limited or transmitted in any form, including electronic, mechanical, photo copying, recording or any information stage retrieval system or extracted in any way without permission from the publisher. Views expressed in the magazine need not necessarily be those of the Editor / Publisher

చదవండి! చదివించండి!!
అగ్రి క్లినిక్ SM
సమగ్ర వ్యవసాయ మాసపత్రిక
www.agriclinic.org
www.kisanmedia.com

సంపాదకీయం



# భారత భాగ్య విధాతల బాధలు తీరేనా!

కొత్త సంవత్సరంలోకి అడుగిడడానికి కొద్ది రోజుల ముందే రవీంద్రుడు రచించిన జాతీయ గీతానికి వందేళ్ళు నిండాయి. ఆ సంబరాలు అంబరాన్ని అంటే సమయంలోనే 2012 ముంగిట్లోకి వచ్చేసింది. ఆరుపదుల స్వాతంత్ర్య దినోత్సవాలను పూర్తిచేసుకుని మూడేళ్ళు గడచినా స్వతంత్ర్య భారతంలో ఇంకా కూడా అన్నార్తులు, ఆపన్నులు ఉన్నారు. స్వాతంత్ర్య ఫలాలు కొద్దిమందికే లభించి, సంపద సృష్టికర్తలైన కార్మికులు, కర్షకులు నేటికీ పోరాటాల బాటలోనే ఉన్నారు. కార్మికులు చాలా శాతం వరకు సంఘటితమై తమ హక్కుల కొరకు పోరాటం చేసి కొంత ప్రయోజనం పొందుతున్నారు. కానీ కర్షకులు మాత్రం తమ జీవన పరిస్థితులను మెరుగుపరచుకోలేని స్థితిలో సంఘటిత వర్గాల, రంగాల, సంపన్న వర్గాల మాయలోపడి కుడి ఎడమల దోపిడీకి గురౌతున్నారు. రవీంద్రుడు భారత భాగ్య విధాత అని ఎవరి గురించి అన్నారో గాని నిజమైన భాగ్య విధాతలు అన్నదాతలేనని అవగాహన లేని వారు ఇప్పటికీ అధికారంలో, పాలనా పగ్గాలను చేతులలో ఉంచుకుని రైతన్న పట్ల వివక్షత ప్రదర్శిస్తూనే ఉన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్ళలో డొక్కల కరువుతో బెంగాల్ సీమ అలమటిస్తే, ఆహార భద్రతకు తమ భూములను, శ్రమను పణంగా పెట్టి ఆదుకున్నది రైతాంగమే. దేశ స్వావలంబనకు పట్టుకొమ్మలుగా నిలచి సస్య విప్లవంలో ప్రజలను ఆదుకుని నష్టపోయింది మాత్రము రైతాంగమే! ఇలా అంటే! చాలా మందికి కోపం రావచ్చు. కానీ ఇది వాస్తవం. అణుబాంబు విస్ఫోటనంలా జనసంఖ్య పెరిగిపోతుంటే వారందరికీ తిండి పెట్టేందుకు రసాయనాలు వినియోగించి, ఎన్నో తరాలు రైతులు తమ బిడ్డలకు వారసత్వంగా ఇచ్చే భూమి తల్లి నిస్సారమైపోయింది. పెరుగుతున్న జన సంఖ్యతో పాటే భూమి పరిమాణం కుంచించుకుపోయి చిన్న చిన్న కమతాలు కోట్లాదిగా చీలిపోయి బృహత్తర వ్యవసాయ ప్రక్రియను చేపట్టలేని దుస్థితి ఏర్పడింది. భూమితోపాటు నీరు, వాతావరణం కలుషితమైపోయి పంటలపై వాటి ప్రభావం విపరీతంగా పడింది. అనాలోచిత ప్రక్రియల వలన ప్రకృతి మాతకు కోపమొచ్చి, అతివృష్టి, అనావృష్టితో రైతన్నలను బాధిస్తుంది. మళ్ళీ మరో పెనుసవాల్ రైతాంగం ముందుంది. 2050 సం॥ నాటికి 150 కోట్లకు చేరుకోనున్న భారత జనాభా పోషణ బాధ్యత కూడా రైతన్నపైనే ఉంది. కానీ అయిన వారికి ఆకుల్లోనూ, కాని వారికి కంచాల్లోనూ వడ్డించే పాలకులు రైతన్నను చివరి బంతిలోనే కూర్చోబెడుతున్నారు. వ్యవసాయానికి, నీటి పారుదలకు, నిధులు తగ్గించి వేసి క్రమేణా బడ్జెట్‌లో ప్రాధాన్యతలను కుంచింపచేశారు. మొదటి సస్య విప్లవంలో విత్తనాల అభివృద్ధిపై పెట్టిన శ్రద్ధను ఇప్పుడు చూపకుండా విత్తన సాధికారతను బహుళజాతి సంస్థలకు దారపోశారు. పండిన పంటకు గిట్టుబాటు లేక, మద్ధతు ధరపై మీనమేషాలు లెక్కపెడుతూ రైతు సహనానికి పరీక్షపెడుతున్నారు. దున్నబోతే దూడలలోనూ, తినబోతే ఎద్దుల్లోనూ కలిసే సామెతగా రైతు అమ్మేసమయంలో తక్కువ ధరను, దళారులు వర్తకం చేసుకునే సమయంలో ఎక్కువగానూ, ఆహార పదార్థాలు, ఇతర వ్యవసాయ ఉత్పత్తుల విధానాన్ని అమలు చేయడం క్షంతవ్యం కాని పరిస్థితి. తక్షణమే రైతాంగానికి ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసి ఆదుకోవాలి. వినియోగదారుల కొరకు ఆహార భద్రతా చట్టాన్ని తెస్తున్న ప్రభుత్వం, రైతు రక్షణ నిధిని ఏర్పాటు చేయకపోవడం నిజంగా విచారకరం. భారత భాగ్య విధాతలైన అన్నదాతలు నిరాశ నిస్పృహతో వ్యవసాయం దండగని భావించి, పంట విరామానికి శ్రీకారం చుట్టిన 2011 నాటి పరిస్థితులను, అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఆహార భద్రతలతో పాటు రైతుకు కూడా సామాజిక న్యాయం, సహజ భద్రత చేకూరడానికి అందరూ చేయీ చేయీ కలపాలి. **నూతన సంవత్సర సందర్భంగా రైతులకు, రైతు హితులకు, శాస్త్రవేత్తలకు అందరికీ ఆకుపచ్చ శుభాకాంక్షలతో..**

ఏలూరి సాంబశివరావు

# విషయ సూచిక



కృశించిన మిరపకు నోవా మందులు ప్రాణం పోశాయి 31 లో




బాసుమతి సాగులో ముందడుగు వేస్తున్న కృష్ణా రైతులు 34 లో



డ్రమ్‌సీడర్‌తో నేరుగా వరి విత్తు పద్ధతిలో మెళకువలు 42 లో




సేద్యం ఆధునీకరణకు 'సిఎం' పిలుపు 50 లో


| | | |
|---|---|---|
| 1. | ఘాటైన మిరపసాగుకు లోతైన ఆలోచన<br>రైతులను ఉత్తేజపరుస్తున్న నోవా ఆధునిక మిరపసాగు యజ్ఞం | 5 |
| 2. | నోవా మిరపసాగు యజ్ఞానికి అభ్యుదయ రైతుల సంఘీభావం | 7 |
| 3. | వెల్లివిరిసిన రైతు చైతన్యం - నోవా అగ్రిటెక్‌కు ప్రశంసల వెల్లువ | 10 |
| 4. | చేతులు కలుపుదాం! సంచలనాలు సృష్టిద్దాం!<br>రైతులను ఉత్తేజపరచిన ఏలూరి ప్రసంగం | 15 |
| 5. | నవీన మిరపసాగుతో భవిష్యత్తు దశ - దిశ నిర్దేశం | 16 |
| 6. | నోవా స్ఫూర్తికి శాస్త్రజ్ఞుల ప్రశంస | 16 |
| 7. | రైతులను ఆకట్టుకున్న నోవా 'అర్జున్' మిరప | 16 |
| 8. | వివిధ పంటలపై నోవా మందుల ప్రభావం | 17 |
| 9. | మేము సైతం అంటున్న ఖమ్మం రైతు మిత్రులు | 17 |
| 10. | మధిర, ఎర్రుపాలెం రైతుల పరిణతి | 17 |
| 11. | వైవిధ్య పంటలలో విభిన్న సస్య యాజమాన్యం | 18 |
| 12. | డ్రిప్‌తో సాగుకు కూరగాయ రైతులు రెడీ | 18 |
| 13. | ఓరుగల్లు రైతుల హోరు | 18 |
| 14. | పచ్చని చేల నడుమ కనువిందుగా రైతు దినోత్సవం | 19 |
| 15. | రైతు శాస్త్రవేత్తలలకు యువతరం కొండంత అండ | 25 |
| 16. | జనవరి 18న ప్రకాశం జిల్లాలో మహా రైతు సదస్సు | 25 |
| 17. | అధినేతకు తోడు ఆ ఐదుగురు! అంకిత భావానికి ప్రతీకలు వారు | 26 |
| 18. | నోవా మల్చ్ విశిష్టత - సాగులో ప్రయోజనాలు | 27 |
| 19. | పలు జిల్లాల్లో ప్రయోగాత్మక మిరపసాగుకు నోవా సహకారం | 28 |
| 20. | మిరప నాణ్యతను కాపాడుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు | 30 |
| 21. | కృశించిన మిరపకు నోవా మందులు ప్రాణం పోశాయి | 31 |
| 22. | రబీలో దనియాల సాగు - సూచనలు | 32 |
| 23. | బాసుమతి సాగులో ముందడుగు వేస్తున్న కృష్ణా రైతులు | 34 |
| 24. | చిలకడదుంప సాగు - మేలైన యాజమాన్య పద్ధతులు | 36 |
| 25. | సమస్య - పరిష్కారం | 38 |
| 27. | రైతుల సంక్షేమమే ధ్యేయంగా సేవలు కొనసాగాలి<br>ప్రకాశం జిల్లా వ్యవసాయ శాఖ జెడి నర్సింహులు | 41 |
| 28. | డ్రమ్ సీడర్‌తో నేరుగా వరి విత్తు పద్ధతిలో మెళకువలు | 42 |
| 29. | సోయా సాగుతో లాభాల బాటలో గుంటూరు రైతులు<br>ప్రత్తికి ప్రత్యామ్నాయంగా సాగు | 44 |
| 30. | దేశానికి బాట - మన రైతు పోరుబాట | 45 |
| 31. | 15 ఏళ్ళలో పావు మిలియన్ రైతుల ఆత్మహత్యలు | 47 |
| 32. | సేద్యం ఆధునీకరణకు 'సిఎం' పిలుపు | 50 |
| 33. | భవిష్యత్ వ్యవసాయంపై ఎన్.ఆర్.ఐ. మేధోమధనం | 51 |



## ఘాటైన మిరపసాగుకు లోతైన ఆలోచన

## రైతులను ఉత్తేజపరుస్తున్న

# నోవా ఆధునిక మిరపసాగు యజ్ఞం

వ్యవసాయం ఒక పవిత్ర కార్యక్రమం. ఒక నిర్ధేశిత లక్ష్యంతో ప్రణాళికాబద్దంగా ముందుకువెళితే కాదేదీ అసాధ్యమని **నోవాఅగ్రిటెక్** కంపెనీ ప్రగాఢంగా విశ్వసిస్తుంది. వివిధ ప్రాంతాలలో, వివిధ నేలల్లో, భిన్న వాతావరణ పరిస్థితులలో రైతులతో మమేకమై, సుస్థిర వ్యవసాయం కోసం ఏర్పాటు చేసుకున్న బాట - **నేటి వైవిధ్య మిరపసాగు యాత్ర.** ఇప్పటికే వ్యవసాయాన్ని నిత్యనూతన వసంతంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా **నోవాఅగ్రిటెక్** కంపెనీ వారు **బయోఉత్పాదనల**లో తమకంటూ ఒక ప్రత్యేకతను సాధించుకున్నారు. దానితోపాటు **సూక్ష్మపోషకాల తయారీ**లో అద్భుతాలు సృష్టించారు. సమకాలీన సస్య జీవనంలో ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలలో ఈ ఉత్పత్తులు విజయదుందుబి మోగిస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. త్వరలో అధిక దిగుబడులనిచ్చే **హైబ్రీడ్ విత్తన ఉత్పత్తి రంగం**లో కూడా ప్రవేశించనున్నారు. వ్యవసాయాన్ని లాభసాటి వృత్తిగా మార్చే ప్రక్రియలో భాగంగా నోవా అగ్రి ఇంజనీరింగ్ మరియు ప్లాస్టిక్ విభాగాలను ఏర్పాటు చేశారు. రంగుల హరివిల్లులా వ్యవసాయ సాంకేతిక సమాచారాన్ని అగ్రిక్లినిక్ సమగ్రవ్యవసాయ మాసపత్రిక ద్వారా రైతు ముంగిటకు చేర్చుటలో సఫలీకృతులయ్యారు. నిరంతరం వేలాదిమంది రైతులను నోవా రైతుసేవా కేంద్రం ద్వారా స్వచ్ఛందంగా చైతన్యపరుస్తూ రైతులోకంలో తనకంటూ ఒక విశిష్ట స్థానాన్ని పొందింది.

ప్రపంచంలో అత్యధిక వినియోగ సామర్థ్యం కలిగిన మిరప వాణిజ్య పంటను సంక్షోభం నుండి రక్షించడానికి, మిరప రైతు అన్ని సమస్యలను అధిగమించి లాభాల బాటలో పయనించాలనే బృహత్తర లక్ష్యంతో నోవా అగ్రిటెక్ కంపెనీ వినూత్న రీతిలో ఆధునిక మిరపసాగు యజ్ఞాన్ని ప్రారంభించింది. పంట నాటిన నుండి మార్కెట్‌కు చేరే వరకు అన్ని దశలలో రైతు సంక్షేమమే ధ్యేయంగా లక్ష్యసిద్ధి కొరకు వ్యూహాత్మక వ్యవసాయ పథాన్ని రూపొందించింది. రైతులకు దశ - దిశ నిర్దేశిస్తూ మిరప ప్రామాణికతను, ఎగుమతులు, ఉప ఉత్పత్తుల అభివృద్ధి ద్వారా ఈ లక్ష్యాలను సాధించడానికి అభివృద్ధి మరియు పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. అన్ని హంగులతో ఏర్పడిన పరిశోధనా అభివృద్ధి కేంద్రం ద్వారా పరిశోధనాంశాలను పొలంగట్లకు తీసుకువెళ్ళడంలో నోవా సిబ్బంది, యాజమాన్యం సఫలీకృతమైంది.

**ప్రయోగాత్మక ఆధునిక మిరప సాగు :**

ప్రపంచంలో అత్యధిక మిర్చి పంటను సాగు చేసే దేశాలలో భారత్ ప్రధానమైనది. దానిలో అధిక శాతం మిర్చిని రాష్ట్రంలోని గుంటూరు, ఖమ్మం, వరంగల్, కరీంనగర్, కృష్ణా, ప్రకాశం జిల్లాలలో పండిస్తారు. అయితే పసుపు, ఇతర ఉద్యాన పంటలు అధికంగా పండించే నిజామాబాద్, మెదక్ జిల్లాలతో సహా కృష్ణా, ప్రకాశం జిల్లాలలో కూడా వందలాది ఎకరాలలో మిరప సాగును **నోవా అగ్రిటెక్** కంపెనీ ప్రయోగాత్మకంగా ప్రారంభించింది. పూర్తి బిందుసేద్య విధానంలో, మల్చింగ్ సహకారంతో విశిష్టమైన సాంకేతిక పరిజ్ఞానంతో ప్రారంభించిన ఈ సాగు లక్ష్యాలు ప్రయోజనాత్మకంగా ఉంటాయి. సమకాలీన రైతులతో పాటు వర్ధమాన, భావి రైతులకు ఒక స్ఫూర్తిగా ఈ సాగును ఆదర్శ ప్రాయంగా సాగించాలని యాజమాన్యం ఉద్దేశ్యం. 2014 సంవత్సరం వరకు 5,000 ఎకరాల విస్తీర్ణంలో, అప్పటికి అందుబాటులో వచ్చే మరింత సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయం పండుగేనని నిరూపించడానికే ఈ ప్రయత్నం సాగుతుంది.

**సాగు విశిష్టతలు :**

1. తొలిసారిగా డ్రిప్‌తో అనుసంధానించిన మల్చింగ్ షీటును పరచి సాగుకు శ్రీకారం చుట్టారు.
2. డ్రిప్ వలన నీటి యాజమాన్యం, ఫెర్టిగేషన్ ద్వారా ఎరువుల యాజమాన్యాన్ని నిర్వహించడం వలన మంచి ఫలితాలు వస్తాయి. నీరు, ఎరువులు వృధాకాకుండా తగిన మోతాదులో మొక్క వినియోగించుకుని సత్వర ఎదుగుదలకు అవకాశం ఏర్పడుతుంది.
3. మల్చిషీటు పరచడం ద్వారా భూమిలో తేమ సమతుల్యం కావడం, కలుపు బెడద నివారణ కావడం, సూర్యరశ్మి నుండి వచ్చే ఫలితాలను మొక్క సక్రమంగా సంగ్రహించుకోవడం జరుగుతుంది.
4. నిజామాబాద్, మెదక్, కృష్ణా, ప్రకాశం జిల్లాలలోని వివిధ వాతావరణ పరిస్థితులలో మొక్క స్వభావాన్ని, పెరుగుదల విధానాన్ని పరిశీలించి వైవిధ్య భరితమైన ప్రక్రియల ద్వారా అధిక దిగుబడులు సాధించే లక్ష్యం.
5. నోవా అగ్రిటెక్ స్వంతంగా రూపొందించిన **సమగ్ర పోషక యాజమాన్యం** ద్వారా పోషకాలను డ్రిప్ ద్వారా ఎప్పటికప్పుడు అందిస్తుంటారు.
6. చీడపీడల నివారణకు నోవా అగ్రిటెక్ వారి సేంద్రియ, బయో ఉత్పత్తులను వినియోగించి సమగ్ర సస్యరక్షణ, సమగ్ర రోగనిరోధక యాజమాన్య పద్ధతుల ద్వారా అధిక దిగుబడులు సాధించడమే లక్ష్యం.
7. అధిక దిగుబడులు సాధించడంతో పాటు ఎగుమతి అర్హత కలిగిన రసాయన అవశేషాలు లేని దిగుబడుల సాధన ప్రధాన కర్తవ్యం.
8. వ్యవసాయ కూలీల సమస్యను అధిగమించి ఎక్కువ విస్తీర్ణంలో నాణ్యమైన అధిక దిగుబడుల సాధనే లక్ష్యం.
9. పంట కోత అనంతర ప్రక్రియలలో నూతనత్వాన్ని చొప్పించి అఫ్లోటాక్సిన్ రహిత మిరప ఉత్పత్తులను తయారు చేయుట.



నోవా ఆధునిక మిరపసాగు సాంకేతిక ప్రక్రియలను అధ్యయనం చేస్తున్న ఉద్యాన విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తల బృందం

# నోవా మిరప సాగు యజ్ఞానికి అభ్యుదయ రైతుల సంఘీభావం

## నోవా వ్యవసాయ పరిశోధనా - అభివృద్ధి - ప్రదర్శన క్షేత్రంలో వెల్లివిరిసిన రైతు చైతన్యం

## పచ్చని వ్యవసాయ క్షేత్రం సాక్షిగా మూడు రోజులపాటు రైతు దినోత్సవం




ఒక ఆలోచన వందలాది మంది రైతులను కదిలించింది. ఒక కార్యాచరణ సార్ధకతకు అద్దం పట్టింది. ఘాటైన మిరపకు లోతైన ఆలోచన ఉత్తేజాన్నిచ్చింది. వ్యవసాయ రంగంలో సంక్షోభ నివారణకు ప్రపంచమంతా తలక్రిందులై ఆలోచిస్తున్న నేపథ్యంలో కంపెనీ అధినేతతో సహా అందరూ యువకులే పాలు పంచుకుంటున్న మిరప యజ్ఞం అధిక దిగుబడులతో ప్రకంపనలు సృష్టిస్తున్నది. రాష్ట్రంలోనే అత్యంత శీతల ప్రదేశాన్ని, వైవిధ్యభరితమైన కరకు రాతినేలను, చినుకుపడగానే ఇంకిపోయే గరప నేలను ఎంపిక చేసుకుని మిరప సాగును చేయడం అత్యంత సాహసమైన ప్రక్రియే. అక్కడ సాగు అనావశ్యకమని, నష్టపోక తప్పదని హెచ్చరించిన మిత్రుల ప్రతిపాదనలను సున్నితంగా తిప్పికొట్టి, తాను నమ్మిన, ఆచరణసాధ్యమని భావించిన పనిని చేసితీరడం, ప్రతికూల పరిస్థితులను అధిగమించి, సమున్నతంగా ఫలితాలను సాధించడం విశేషం.

వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించి ప్రపంచంలోని ఏ కొత్త ఆవిష్కరణనైనా భారత రైతుకు మేలు చేసే ఎటువంటి అధునాతన ప్రక్రియనైనా రైతులకు అందించి తీరాలనే తపనే ఈ మహాయజ్ఞం లక్ష్యమని రైతు దినోత్సవ సందర్భంగా వందలాది మంది రైతుల సాక్షిగా నోవా అగ్రిటెక్ కంపెనీ అధినేత ఏలూరి సాంబశివరావు ప్రకటించారు. నూటికి నూరుపాళ్ళు తాను నమ్మిన ప్రక్రియ విజయవంతమైనదని ఈక్షేత్రాన్ని చూసిన రైతుల సానుకూల స్పందన నిజంగా ఎంతో ఆనందాన్ని కలిగించిందని ఆయన అన్నారు. మెదక్ జిల్లా, జహీరాబాద్ మండలం, హుగ్గెల్లి గ్రామ పరిధిలో నోవా అగ్రిటెక్ కంపెనీ వినూత్నంగా, ఆధునిక సాంకేతిక ప్రక్రియలతో ప్రారంభించిన మిరప సాగు ప్రదర్శన క్షేత్రంలో మూడురోజుల పాటు జరిగిన రైతుల విజ్ఞాన సదస్సు, తెలుగు వ్యవసాయ రంగంలో కొత్త మార్పులకు, నవీన పోకడలకు శ్రీకారం చుట్టనున్నది. రాష్ట్రంలోని మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, అనంతపురం, మహబూబ్‌నగర్, కర్నూలు, రంగారెడ్డి జిల్లాలతో పాటు కర్నాటక నుండి కూడా వందలాది మంది రైతులు వచ్చి ఈ అభివృద్ధి–పరిశోధనా కేంద్రాన్ని సందర్శించారు. నోవా అగ్రిటెక్ కంపెనీ ఆహ్వానం మేరకు వచ్చిన రైతులందరూ దాదాపు మిరప పంట సాగులో ముందున్నవారే. దానిలో ఎకరాకు 30 – 35


మొదటి రోజు క్షేత్ర ప్రదర్శనకు హాజరయిన రైతులు, నోవా బృందం




క్వింటాళ్ళ దిగుబడి చేసి ప్రాముఖ్యత పొందిన వారే కావడం విశేషం. అయితే తమ జీవితాలను పణంగా పెట్టి లక్షల పెట్టుబడితో మిరప సాగు చేయడంలో ఎదురైన ఇబ్బందులను అధిగమించి, పరిశోధనల ద్వారా పంట యాజమాన్యం, నీటి యాజమాన్యం, కోత అనంతర ప్రక్రియలు, మిరప ఉప ఉత్పత్తులు, ఎగుమతి ప్రమాణాలు అనే అంశాలపై తగు శ్రద్ధ వహించి, మార్కెట్ ఎగుడు, దిగుడులను తట్టుకుని, మిరప ఉత్పత్తిని లాభసాటి ప్రక్రియగా మార్చేందుకు చేపట్టే ప్రణాళికలో రైతులను భాగస్వామ్యం చేసేందుకు ఉద్దేశించిన ఈ సదస్సు లక్ష్యాలు రైతుల సానుకూల ధృక్పదంతో దాదాపు నెరవేరినట్లేనని అందరూ అంగీకరించారు. ఈ సదస్సు, విజ్ఞానయాత్ర లక్ష్యాలు కేవలం మిరప పంటకే కాకుండా ఈ ప్రాంతంలో పండే చలిపంటలు ముఖ్యంగా అల్లం, బంగాళాదుంప సాగు పట్ల రాష్ట్ర వ్యాప్తంగా తరలి వచ్చిన రైతులు ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. దానితో పాటు ములగ, కర్వేపాకు పంటల పట్ల కూడా సదస్సుకు వచ్చిన శాస్త్రజ్ఞులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా సంగారెడ్డి ఫల పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్తలు, డా॥ రాజకుమార్, డా॥ అడపా కిరణ్‌కుమార్, ఉద్యానవన పరిశోధనలో ఈ ప్రాంతంతో అత్యంత సన్నిహితంగా ఉన్న మెదక్ జిల్లా, డ్వామా, అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధరరావులు వివిధ పంటలపై రైతుల సందేహాలకు సమాధానమిచ్చారు.

## మిరప పంటకు ఉద్దీపనం - మల్చ్

ఈ సదస్సుకు హాజరైన అగ్రిక్లినిక్ ప్రతినిధులు 37 ఎకరాల ఈ క్షేత్రంలో దశల వారీగా ప్లాస్టిక్ మల్చిషీట్లను పరచి, డ్రిప్ సహకారంతో నాటిన మిరప మొక్కలను బ్లాక్‌ల వారీగా పరిశీలించారు. 25 ఎకరాలలో మిరప పంట ప్రస్తుతం 85-95 రోజుల వయస్సులో ఉంది. పూత, పిందె, పండ్లతో మొక్కలు కళకళలాడుతున్నాయి. 8 డిగ్రీలకు లోపుగా రాత్రి ఉష్ణోగ్రతలు పడిపోవడంతో అక్కడక్కడా మొక్కలు ముడుచుకుని ఉన్నా కూడా మొక్క ఆరోగ్యస్థితి తేజోవంతంగా ఉండడం రైతులు గమనించారు. మల్చింగ్ షీట్లతో బెడ్ కప్పబడి ఉండడంతో వేరు వ్యవస్థపై చలి ప్రభావం పడడంలేదు. అదే మల్చింగ్ వేయని మరో బ్లాక్‌ను పరిశీలించినప్పుడు ఈ తేడా స్పష్టంగా కనబడుతున్నది. రైతులు మల్చింగ్ వలన లభించే ఉపయోగాలను స్పష్టంగా తెలుసుకోగలిగారు. అంతేకాకుండా కలుపుపై కూడా మల్చింగ్ ప్రభావం గణనీయంగా పడింది. మామూలు మిర్చి సాగులో వరుసలలోనూ, ప్రక్కన బోదెలలోనూ, కలుపు బాగా ఉండి తరచుగా వాటి నిర్మూలనకు కూలీలను వినియోగించాల్సి వచ్చేది. ఎకరాకు 6 వేల రూపాయల చొప్పున కూలి ఖర్చులు మిగలడం ఇక్కడ గమనించారు. అదే విధంగా తరచుగా పై పాటు చేయవలసిన అవసరం ఈ సాంకేతికత వలన ఏర్పడలేదు. ముందుగానే కొంచెం పై స్థాయిలో బెడ్లు ఏర్పాటు చేసుకోవడం వాటిపై డ్రిప్పు అనుసంధానంతో మల్చి పరచడం వలన నేల బెట్టకు గురికాకుండా, మొక్క వేళ్ళ చుట్టూ మట్టి గుల్లబారి ఉండడం వలన అదనపు ఖర్చులు తగ్గినట్లు రైతులు గమనించారు. అదేవిధంగా బిందు వ్యవస్థతో నీటి యాజమాన్యాన్ని క్రమబద్ధీకరించడంతో నీరు భూమిపై కాకుండా నేరుగా వేరు వ్యవస్థకే చేరుకోవడం మరో సుగుణం. బిందుతో అనుసంధానమైన ఫర్టిగేషన్ విధానం వలన పోషకాలు, ఎరువుల అవసరాలను మొక్కకు ఎంత పరిమాణంలో అవసరమో అంతవరకే మొక్క తీసుకుంటుంది. అవసరం లేకపోయినా మితిమీరిన ఎరువుల వినియోగం, పురుగు మందుల వాడకం వలన పంటకు, భూమికి జరిగే నష్టాన్ని నిరోధిస్తుంది. మల్చి షీట్లు పరచి పంట సాగుచేయడం




రెండవ రోజు క్షేత్ర ప్రదర్శనకు హాజరయిన రైతులు, నోవా బృందం

వలన చీడపీడల బెడద పూర్తిగా తగ్గిపోయింది. మొక్క తనకు కావలసిన పత్రహరితాన్ని తగినంతగా తయారు చేసుకోవడానికి వేరు వ్యవస్థ బలంగా ఉండడం, తగినంత రోగనిరోధక శక్తి మొక్కలకు సమకూరడం వలన వైరస్‌ల నుండి మొక్క తట్టుకోగలిగిన పంట ప్రామాణికాలను రైతులు స్పష్టంగా గమనించారు.

యువి స్టెబిలైజ్డ్ సాంకేతిక పరిజ్ఞానంతో తయారైన మల్చిషీటును నోవా అగ్రిటెక్ కంపెనీ సరఫరా చేయడం, ఈ క్షేత్రంలో వినియోగించడం వలన పంటలకు హాని చేసే నీలలోహిత కిరణాలను నిరోధించి మొక్కలను కాపాడుకుంటున్న వైనాన్ని రైతులు గమనించారు. సాధారణంగా మిరప పంట నీటి ఎద్దడిని గాని, అతిగా నీరు ప్రవహించడాన్ని గాని సహించలేని స్థితిలో జహీరాబాద్ ప్రాంతంలో మిరపసాగు కష్టసాధ్యమని అందరూ భావిస్తున్న సమయంలో, చుక్క నీరు నిల్వ ఉండే అవకాశం లేని భూమిలో ఈ సాగు అసిధారావృతమని భావించినప్పటికీ అందరి అంచనాలను తారుమారు చేస్తూ ఇక్కడ మిరప సాగు సాధ్యమని నోవా అగ్రిటెక్ కంపెనీ నిరూపించినట్లు రైతులు, శాస్త్రవేత్తలు, ఏకోన్ముఖంగా అంగీకరించారు.

## విశ్వసనీయతను నిరూపించుకున్న నోవా బయో ఉత్పాదకాలు



సాధారణంగా అధిక దిగుబడుల కొరకు, చీడ పీడలు, వైరస్‌ల నివారణకు రైతులు రసాయన ఎరువులు, రసాయన పురుగు మందులను మోతాదుకు మించి వినియోగించడం వలన ఇటు పంటలో రసాయన అవశేషాలు, అటు భూమి తన స్వభావాన్ని కోల్పోవడం, కొన్నాళ్ళకు సేద్యానికి పనికిరాకుండా మారిపోవడం



మనం చూస్తున్నాం. నోవా అగ్రిటెక్ కంపెనీ మిరప పంటలో వచ్చే స్వాభావిక సమస్యలకు, ప్రత్యేక స్థితిగతులకు అనుగుణంగా తయారు చేసిన ఉత్పాదకాలను తయారు చేసి మార్కెట్‌లో ఒక విశ్వాసం, ఒక నమ్మకం, ఒక విశ్వసనీయత ద్వారా అనతికాలంలోనే రైతుల అభిమానాన్ని చూరగొన్న సంగతి విదితమే! ఈ నేపథ్యంలో అవే మందులు వినియోగించి రసాయన అవశేషాలు లేని మిరప ఉత్పత్తి ద్వారా సమాజానికి ఒక నూతన సందేశాన్ని అందజేసేందుకు ఈ యజ్ఞం ప్రారంభించిన సంగతి అందరికీ తెలిసిందే. తన ఉత్పాదకాల వినియోగదారులకు ఈ సంగతిని స్వయంగా నిరూపించేందుకు హుగ్గెల్లి వ్యవసాయ క్షేత్రంలో వాటిని ప్రయోగించి, సత్ఫలితాలను రైతులు గ్రహించేటట్లు ఈ విజ్ఞాన యాత్ర ద్వారా నిరూపించగలిగింది. ప్రతికూల పరిస్థితులలో మొక్క వ్యాధి నిరోధక తత్వాన్ని పెంచి, తగు కాలం వరకు రక్షించుకోగలిగితే ఆ తరువాత చక్కటి ఫలితాలను పొందవచ్చునని రుజువు చేసింది. ప్రస్తుతం ఎముకలు కొరికే చలిలో మిరప పంట రక్షణ కొరకై దశల వారీగా వివిధ మందులను స్ప్రేచేయడం, తగు విధంగా వినియోగించి మొక్కకు చలి వత్తిడి తగ్గే వరకు దానిని కాపాడుకోవడం అనే ప్రక్రియ ద్వారా సాగులో నూతనత్వానికి ఆహ్వానం పలికింది. భూగర్భజలాలు అడుగంటడం, విపరీతంగా కరెంటు కోతలు బాధిస్తున్న సమయంలో అందుబాటులో ఉన్న తక్కువ నీటిని బిందు సేద్య వ్యవస్థ ద్వారా, మల్చింగ్‌కు అనుసంధానిస్తూ చేపట్టిన వినూత్న సాంకేతిక పరిజ్ఞానంతో పాటు, సంవత్సరాల తరబడి రైతులు వినియోగిస్తున్న కంపెనీ మందుల విశిష్టతను ఈ వ్యవసాయ క్షేత్రం రుజువు చేస్తున్నది.



# వెల్లివిరిసిన రైతు చైతన్యం - నోవా అగ్రిటెక్‌కు ప్రశంసల వెల్లువ

## నోవా మందులతో అధిక దిగుబడులు సాధించాను



గత రెండేళ్ళుగా మిరపసాగుకు తాను నోవా బయో మందులనే వినియోగిస్తున్నానని, అధిక దిగుబడులకు రసాయన అవశేష రహిత మిరప ఉత్పత్తులకు ఈ కంపెనీ పెట్టింది పేరని ఖమ్మం జిల్లా అభ్యుదయ రైతు పెంట్యాల పుల్లయ్య అన్నారు. ఈ సంవత్సరం తన ఎనిమిది ఎకరాల ప్రత్తి చేలో పూర్తిగా నోవా అగ్రిటెక్ వారి మందులనే వినియోగించానని, ఎకరానికి 22 క్వింటాళ్ళ ప్రత్తి పండించి రికార్డుస్థాయి దిగుబడులు సాధించానని గర్వంగా తెలిపారు. చిన్న వయస్సులోనే ఒక మంచి కంపెనీ అధినేతగా ఎదిగి, రైతుల అభివృద్ధికి దార్శనిక మార్గదర్శకం చేస్తున్న ఏలూరి సాంబశివరావుకు అభినందనములు తెలుపుతున్నామని అన్నారు.

– **పెంట్యాల పుల్లయ్య** (మాజీ సర్పంచ్), ప్రొద్దుటూరు, చింతకాని మండలం, ఖమ్మం జిల్లా, ఫోన్ : 9701490399

## వ్యవసాయాన్ని లాభసాటి వృత్తిగా చేసే ప్రక్రియ అద్భుతం



వ్యవసాయాన్ని లాభసాటి వృత్తిగా మార్చే ప్రక్రియపై సర్వత్రా చర్చ నడుస్తున్న సందర్భంలో మిరపసాగుకు అవకాశంలేని ప్రాంతంలో దాని సాగుకు అవకాశం ఉన్నట్లు నిరూపించడం తమ ప్రాంత వాసులకు ఆశ్చర్యాన్ని కల్పించిందని జహీరాబాద్ మండలం రంజోల్ గ్రామానికి చెందిన అల్లం రైతు, నాళ్ళ రామిరెడ్డి అన్నారు. పై అవగాహనను కలిగి ఉన్న వారందరూ ఖచ్చితంగా నోవా కంపెనీ కార్యకలాపాలలో భాగం పంచుకోవడానికి సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు.

– **నాళ్ళ రామిరెడ్డి,** రంజోల్, జహీరాబాద్ మండలం, మెదక్ జిల్లా, ఫోన్ : 9490867936

## కూరగాయ పంటల వృద్ధికి మల్చ్



దేశంలో కూరగాయల ఆవశ్యకత అధికంగా ఉన్న దశలో మల్చ్, డ్రిప్పు పరికరాల ద్వారా ఇంకా అధికోత్పత్తి సాధించే అవకాశమున్నదని ప్రముఖ కూరగాయల రైతు తాళ్ళూరి ధర్మారావు తెలిపారు. చిరకాలంగా తమ ప్రాంతంతో ఉద్యానవన అధికారిగా సంబంధమున్న సాంబశివరావు పెద్ద ఎత్తున మిరపసాగు యజ్ఞానికి పూనుకోవడం ఆనందంగా ఉందని, రంగుల హరివిల్లులా ఉన్న అగ్రిక్లినిక్ పత్రిక దినదిన ప్రవర్ధమానం కావాలని కోరారు.

– **తాళ్ళూరి ధర్మారావు,** పాత అంజనాపురం, వయా : సింగభూపాలం, కొత్తగూడెం మండలం, ఖమ్మం జిల్లా, ఫోన్ : 939463442

## వ్యవసాయంలో మెళుకువలు తెలుసుకుంటున్నాం



గత అనేక సంవత్సరాలుగా నోవా వారి మందులు వాడుతూ, విజ్ఞానం, క్రమశిక్షణ, బాధ్యతతో కూడిన వారి సిబ్బంది సేవలను పొందుతూ, పంట దిగుబడులు, ఇతర సాంకేతికత మెళుకువలను అర్ధం చేసుకుంటున్నాం. వారి ప్రామాణిక సేవలలో భాగంగా నోవా రైతు సేవా కేంద్రం, అగ్రిక్లినిక్ మాసపత్రికలు విస్తరణ వ్యవస్థలోటును పూరిస్తున్నాయి. ఈ సేవలు మరింత ద్విగుణీకృతం కావాలని ఆశిస్తున్నాను.

– **ఆరికట్ల శ్రీనివాసరావు,** చింతోనిచలక, టేకులపల్లి మండలం, ఖమ్మం జిల్లా, ఫోన్ : 9704517070

## నాలుగేళ్ళ నాటి అనుభవం-ఎంతో మధురం



గత అనేక సంవత్సరాలుగా నోవా వారి మందులు వాడుతూ, విజ్ఞానం, క్రమశిక్షణ, బాధ్యతతో కూడిన వారి సిబ్బంది సేవలను పొందుతూ, పంట దిగుబడులు, ఇతర సాంకేతికత మెళుకువలను అర్ధం చేసుకుంటున్నాం. వారి ప్రామాణిక సేవలలో భాగంగా నోవా రైతు సేవా కేంద్రం, అగ్రిక్లినిక్ మాసపత్రికలు విస్తరణ వ్యవస్థలోటును పూరిస్తున్నాయి. ఈ సేవలు మరింత ద్విగుణీకృతం కావాలని ఆశిస్తున్నాను.

– **ఏలూరి జానకిరాం,** రావులపాడు, టేకులపల్లి మండలం, ఖమ్మం జిల్లా, ఫోన్ : 9949012072

## వెంటనే ఆధునిక సాగుకు శ్రీకారం చుడతాను



గత 15 సంవత్సరాల నుండి కూరగాయల సాగులో మంచి అనుభవాన్ని సంపాదించినా కూడా ఈ నోవా పరిశోధన - అభివృద్ధి క్షేత్రంలో మిరప పంటను చూసి చాలా కొత్త విషయాలను తెలుసుకున్నాను. వెంటనే బిందు పరికరాలను తెప్పించుకుని, మల్చ్ అనుబంధంతో కూరగాయల సాగుకు శ్రీకారం చుడతాను. దీనికి నోవా అగ్రిటెక్ వారి సహకారాన్ని స్వీకరిస్తాను.

**- నర్రా అజయ్ కుమార్,** పాత అంజనాపురం, కొత్తగూడెం, ఖమ్మం జిల్లా, ఫోన్ : 9949743709

## ఈ కంపెనీతో అనుబంధం కలిగి ఉండటం నా పూర్వజన్మ సుకృతం



గత నాలుగు సంవత్సరాలనుండి మిరప సాగుకు నోవా అగ్రిటెక్ బయో ఉత్పత్తులు, పోషక ఉత్పత్తులను వినియోగించుకుంటూ అద్భుతమైన ఫలితాలను సాధిస్తున్నానని, ఎప్పటికప్పుడు నోవా రైతు సేవా కేంద్రం సలహాలను తీసుకుంటూ వారి కంపెనీ క్షేత్ర సిబ్బంది సూచనలతో మంచి ఫలితాలను సాధించానని, ఇలాంటి కంపెనీతో అనుబంధం కలిగి ఉండటం నా పూర్వజన్మ సుకృతమని, ఎవరెన్ని సార్లు ఈ మందులు వాడవద్దని దుష్ప్రచారం చేసి భయపెట్టినా నా పంట చేలో వచ్చిన ఫలితమే ప్రాతిపదికగా తీసుకుని పుకార్లను లెక్కచేయకుండా గత నాలుగు సంవత్సరాలుగా మిరప అధిక దిగుబడులు సాధిస్తున్నానని తెలిపారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ సిబ్బంది ఈ బయో ఉత్పత్తులను ఎక్కువమంది రైతుల దగ్గరకు తీసుకువెళ్ళాల్సిన అవసరం ఉందని తెలిపారు.

**- ఎన్. రాజకుమార్‌రెడ్డి,** తిమ్మంపేట గ్రామం, దుగ్గొండి మండలం, వరంగల్ జిల్లా. ఫోన్ : 8008112590

## రకాల వారిగా సూచనలివ్వండి



కర్నాటకలో ప్రముఖంగా సాగుచేస్తున్న బ్యాడిగ రకం మిరపసాగుకు తగు సూచనలివ్వాలని రైతు పి. రాఘవేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మల్చితో మిరప సాగుకు తన ఆసక్తిని ప్రదర్శించారు. అగ్రిక్లినిక్ పత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

**- పి. రాఘవేందర్ రెడ్డి,** బుక్కాపురం గ్రామం, ఆలంపూర్ మండలం, మహబూబ్‌నగర్ జిల్లా, ఫోన్ : 9492943164

## మామిడి పంటకు మహర్దశ చూపించిన ఏలూరి



ఖమ్మం జిల్లాలో చంద్రగొండ మండలం మామిడితోటలకు ప్రసిద్ధి చెందినది. తరతరాలుగా సాంప్రదాయ పద్ధతిలో మామిడిని సాగు చేయడం కష్టతరమైన స్థితిలో ఏలూరి సాంబశివరావు మామిడి పంటకు డ్రిప్పును అనుసంధానం చేసే విధంగా మమ్ములను ప్రోత్సహించారు. అదే విధంగా హైడెన్సిటీ, ప్రూనింగ్, ఇతర సాంకేతిక పద్ధతులు అమలయ్యే విధంగా మా రైతులకు శిక్షణ ఇచ్చి, వెన్నుతట్టి ప్రోత్సహించారు. నోవా అగ్రిటెక్ కంపెనీ చైర్మన్‌గా బృహత్తర కర్తవ్యాలను నిర్వహిస్తూ, మా కందరికీ గర్వకారణంగా నిలిచారు.

**- బోదా శ్రీనివాసరెడ్డి,** రాజాపురం, చంద్రగొండ మండలం, ఖమ్మం జిల్లా, ఫోన్ : 9618161857

## సస్యరక్షణకు పెట్టింది పేరు



తాను వ్యాపారం నిర్వహిస్తున్న ప్రాంతంలో నోవా బయో ఉత్పాదనలు పంట చేలలో సంచలనాలు సృష్టిస్తున్నాయి. ప్రతి పంటకు ఒక మందును గుర్తించి, పంటల స్వభావాన్ని, సమస్యలను అధ్యయనం చేసి సాంకేతిక పరిపుష్టితో రైతులకు అందజేయడం ముదావహం. రానున్న రోజుల్లో వినూత్న సేవలతో కంపెనీ పురోగమన పథంలో పయనించాలి. సస్యరక్షణకు వేదికగా ఈ సంస్థ వర్ధిల్లాలి.

**- పూనాటి కృష్ణారావు,** మణికంఠ హైబ్రిడ్ సీడ్స్ & అన్నదాత ఆగ్రో ఏజన్సీస్, ప్రొద్దుటూరు, చింతకాని మండలం, ఫోన్ : 9701671183

## మల్చితో మేలే!

మల్చిషీటుతో మిరపసాగు బాగుందని రైతు జి. లక్ష్మారెడ్డి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. డ్రిప్పు అవసరాన్ని చక్కగా తెలియజెప్పారని తనకున్న మూడెకరాలలో డ్రిప్పును ఏర్పాటు చేసుకుంటానని, అగ్రిక్లినిక్ పత్రికను ప్రతి జిల్లాలకు విస్తరింపచేయాలని ఆయన కోరారు.

**- జి. లక్ష్మారెడ్డి,** పుస్పూరు గ్రామం, లోకేశ్వరం మండలం, ఆదిలాబాద్ జిల్లా, ఫోన్ : 9542598152

## నోవా స్ఫూర్తితో ఆకాశమే హద్దుగా...



నోవా కంపెనీ అధినేత ఏలూరి సాంబశివరావు అంకిత భావం, స్ఫూర్తి, అకుంఠిత దీక్ష, వ్యవసాయ సమస్యలపై అవిశ్రాంత పోరాటం తమనెంతో ఆకర్షించాయి. ఆయన నేతృత్వంలో తయారైన మందులు ఖమ్మం జిల్లాలో విశేష ప్రాచుర్యం సంపాదించుకున్నాయి, ప్రస్తుతం తాము నాలుగు జిల్లాల పరిధిలో వ్యాపారాన్ని విస్తృతం చేయడం వెనుక నోవా కంపెనీ విశ్వసనీయత ఉంది. మార్కెటింగ్ సిబ్బంది కూడా అంకితభావంతో సమస్యలపట్ల తక్షణమే స్పందిస్తూ ప్రోత్సహించడం వలన, మందులు మంచి ఫలితాలు ఇవ్వడం వలన రైతుల్లో నమ్మకం ఏర్పడింది.

– రైతుమిత్ర పెస్టిసైడ్స్ & సీడ్స్, హనుమాన్ ఆలయం వద్ద, కాలువవడ్డు, ఖమ్మం. ఫోన్ : 9848951303

## ఇకపై సంపూర్ణ వ్యవసాయ దారుడిని!

తాను ప్రస్తుతం వ్యవసాయాన్ని ప్రధాన వృత్తిగా ఎంచుకోలేదని, ఇక్కడ క్షేత్ర ప్రదర్శన, కంపెనీ యాజమాన్య పద్ధతులను చూసిన తరువాత, రైతుల పట్ల ఉన్న అంకిత భావానికి ముగ్ధుడనైనానని, ఇకపై సంపూర్ణ రైతుగా తన కర్తవ్యాన్ని నిర్వహిస్తానని కక్కెర్ల రమేష్ తన నిచ్చిత అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అగ్రిక్లినిక్ పత్రిక రాష్ట్రంలోని ప్రతి మండలంలోనికి విస్తరించి రైతు సమస్యల మూలాలను వెలికితీసి, సమాజానికి నూతన వెలుగునివ్వాలని ఆయన అభిలషించారు.

కక్కెరాల రమేష్, మొదుగుల గూడెం, వయా : బోడు, టేకులపల్లి మండలం, ఖమ్మం జిల్లా, ఫోన్ : 9949372361

## నోవా కుటుంబ సభ్యుడినవుతా!

నూతన ఆవిష్కరణలతో డ్రిప్పు అనుసంధానిత మల్చితో మిరప సాగు అద్భుతంగా ఉంది. ఈ క్షేత్రాన్ని చూసిన తరువాత నేనుకూడా ఈ తరహా వ్యవసాయాన్ని చేపట్టాలని నిర్ణయం తీసుకున్నా. అగ్రిక్లినిక్ పత్రిక చందాదారుడిగా వ్యవసాయ రంగంలో జరుగుతున్న అద్భుతాలను తెలుసుకుంటున్నాము. ఈ పత్రిక ప్రతి ఒక్క రైతు చేతిలో కరదీపికగా ఉండాలని అభిలషిస్తున్నాము. మిరప పంటను లాభసాటిగా నిర్వహించే యజ్ఞంలో నేను కూడా భాగస్వామినవుతా. నోవా కుటుంబంలో ఒకడిగా ఉంటా..

– జి. శ్రీరాములు, కొప్పురాయి గ్రామం, టేకులపల్లి మండలం, ఖమ్మం జిల్లా, ఫోన్ : 9963664351.

## అగ్రిక్లినిక్ అభివృద్ధి కావాలి

గ్రామీణ ప్రాంత రైతుల సమస్యలను రంగులలో వెలికితెస్తున్న అగ్రిక్లినిక్‌కు అభినందనములు. ఇకపై అన్ని రకాల పంటలపై వచ్చే తెగుళ్ళు, పురుగులు, వాటిపై సస్యరక్షణ చర్యలు, నూతన ఆవిష్కరణలు మరింతగా వెలుగులోకి తీసుకురావాలని ఖమ్మం జిల్లా గిరిజన రైతు వాంకుడోతు గాంధీ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

– వాంకుడోతు గాంధీ, సామ్యాతండా, వయా : భాగ్యనగర్ తండా, ఇల్లెందు మండలం, ఖమ్మం జిల్లా, ఫోన్ : 9849207182

## మా ఊరంతా భాగస్వాములమవుతాం!

నోవా అగ్రిటెక్ కంపెనీ రైతులకందిస్తున్న బహుముఖ సేవలు అపూర్వం. అగ్రిక్లినిక్ పత్రిక చాలా బాగుంది. మీరు చేస్తున్న శాస్త్రీయ వ్యవసాయ విధానంలో మిరప పంట బాగుంది. మిరప పంటను లాభసాటిగా చేసేందుకు మీరు చేస్తున్న ప్రయత్నాలకు మా ఊరి రైతులమంతా అండగా ఉంటాం.

– బీరం ప్రభాకర్ రెడ్డి, తిమ్మంపేట గ్రామం, దుగ్గొండి మండలం, వరంగల్ జిల్లా, ఫోన్ : 9618114881

## రైతే రాజయ్యే సమయం ఆసన్నమైంది

మీ కంపెనీ ఆధ్వర్యంలో ప్రచురిస్తున్న అగ్రిక్లినిక్ పత్రికను చదివితే రైతే రాజయ్యే సమయం ఆసన్నమైందనే అనుభూతి కలుగుతోంది. ఈ పత్రిక ద్వారా రైతులకు ఉపయోగపడే అంశాలను తెలుసుకుంటున్నాము. ప్లాస్టిక్ మల్చిషీటుతో సేద్యం ఆసక్తి కలిగిస్తుంది. నేను కూడా ఈ ప్రక్రియను అనుసరించాలని నిర్ణయించుకున్నాను.

– బి. జోజిరెడ్డి, తిప్పాపురం గ్రామం, కరీంనగర్ జిల్లా, ఫోన్ : 7893312128

## కర్నాటకలోనూ నోవా ప్రతి ధ్వనులు

నోవా అగ్రిటెక్ కంపెనీ సేవలు కర్నాటకకు విస్తరించి రైతుల మెప్పుపొందుతున్నాయి. ఇప్పుడు మేము చూసిన వ్యవసాయ క్షేత్రం నమూనాను హృదయంలో ముద్రించుకున్నాము. అక్కడ కూడా ఈ వినూత్న వ్యవసాయ ప్రక్రియకు శ్రీకారం చుట్టాలని ఆశతో ఉన్నాము. అగ్రిక్లినిక్ వ్యవసాయ మాసపత్రిక అద్భుతంగా ఉంది. కర్నాటకలో ఉన్న తెలుగు రైతులకు మార్గదర్శకంగా ఉండేందుకు అక్కడకు కూడా ఈ పత్రిక విస్తరించాలని కోరుకుంటున్నాము.

– **గంగాధర్ రావు,** మావూరు, జెవర్గీ తాలూకా, గుల్‌బర్గా జిల్లా, కర్నాటక, ఫోన్ : 9980749134

## నోవా సేవలు వినూత్నం, అపూర్వం

వ్యవసాయ రంగంలో నోవా అగ్రిటెక్ కంపెనీ నిర్వహిస్తున్న బహుముఖ సేవలు అపూర్వం, అనితర సాధ్యం. ఏ ఉత్పత్తిలోనైనా అత్యంత ప్రామాణికత రుజువవుతుంది. నోవా పురుగు మందులు, పోషకాలు, మల్చితో వ్యవసాయంతో పాటు అగ్రిక్లినిక్ పత్రిక అన్నీ అద్భుతమైన ప్రమాణాలతో నిండి ఉన్నది. ఈ సంస్థ మరింత అభివృద్ధి కావాలి. మాలాంటి చిన్న సన్నకారు రైతులు దీనిలో భాగస్వాములు కావాలి.

– **వనగండ్ల ఉప్పలయ్య,** నర్శింహులగూడెం, నెల్లికుదురు మండలం, వరంగల్ జిల్లా, ఫోన్ : 9963564164

## కొంగ్రొత్త ఆలోచనలతో ముందుకు వెళ్ళాలి

మల్చింగ్, బిందు వ్యవస్థతో అసాధారణంగా మిరప పంటను సాగు చేయడం చూశాము. రెండెకరాల పొలంలో ప్రస్తుతం బిందు సేద్య వ్యవస్థ ద్వారా సేద్యం చేస్తున్నాము. ఇకపై మల్చి సాంకేతికతను వినియోగించుకోగలమని అభిప్రాయం. రంగుల హరివిల్లుగా వెలువడుతున్న అగ్రిక్లినిక్ పత్రికలో పురుగులను నేరుగా గుర్తించే అవకాశం కలుగజేస్తున్నందుకు అభివందనములు. మరింత కొత్త సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలియజేయగలరని ఆశిస్తాను.

– **తోట బాలలింగం,** పాల్వంచ, మాచారెడ్డి మండలం, నిజామాబాద్ జిల్లా, ఫోన్ : 9440134743

## రైతుకు మేలు చేసే దమ్మున్న ఏకైక పత్రిక

ఆంధ్రప్రదేశ్‌లో, ఆ మాటకొస్తే దేశంలోనే ప్రాంతీయ భాషల్లో వెలువడుతున్న రంగుల పత్రిక అగ్రిక్లినిక్. రైతును రాజును చేసేందుకు కృషి చేస్తున్న ఏకైక దమ్మున్న పత్రిక. నోవా కుటుంబం ప్రామాణిక సేవలలో నేను సైతం పాలు పంచుకోవడానికి సిద్ధంగా ఉన్నాము.

– **ఎస్. నర్సిరెడ్డి,** చొప్పకట్లపాలెం, ఎర్రుపాలెంమండలం, ఖమ్మం జిల్లా, ఫోన్ : 9963823369

## నోవా మందులు మంచి ఫలితాలను ఇస్తున్నాయి

మిర్చి, ప్రత్తి పంటలలో నోవా మందులు మంచి ఫలితాలను ఇస్తున్నాయి. సస్యరక్షణకు పట్టుకొమ్మగా నిలుస్తున్నాయి. రంగుల వ్యవసాయ మాసపత్రిక అగ్రిక్లినిక్‌కు అందరూ చందాదారులు కావాలి.

– **నరహరి చౌదరరెడ్డి,** తిమ్మంపేట, దుగ్గొండి మండలం, వరంగల్ జిల్లా, ఫోన్ : 9704991017

## ప్రగతి బాట-నోవా మాట

ఏ వ్యాపార సంస్థ అయినా లాభాన్ని ఆర్జించే పని చేస్తుంది. తన వ్యాపారంతో పాటు నిరంతరం రైతు ప్రగతి గురించి ఆలోచించే సంస్థ నోవా అగ్రిటెక్ లిమిటెడ్‌గా భావిస్తున్నాము. భవిష్యత్‌లో రైతుకు దిక్సూచిగా, వ్యవసాయ విజ్ఞాన సమాచార వేదికగా అగ్రిక్లినిక్ రూపుదిద్దుకోవాలని ఆశిస్తున్నాను. సంస్థ ముందుకు వెళుతూ, తమలాంటి మధ్యతరగతి, చిన్నతరహా రైతులను అభివృద్ధి బాటలో నడిపించాలని కోరుతున్నాను.

– **మోకిరెడ్డి బుచ్చిరెడ్డి,** దాసరిపల్లి, నర్సంపేట మండలం, వరంగల్ జిల్లా, ఫోన్ : 9550876912



మూడవ రోజు క్షేత్ర ప్రదర్శనకు హాజరయిన రైతులబృందం

## మల్చితో సాగు -మంచి అనుభవం

మల్చింగ్‌తో ప్రతికూల పరిస్థితులలో మిరపసాగును చూడడం అద్భుతం. ఇది చూసిన వెంటనే నేను కూడా డ్రిప్పు ఏర్పాటు చేసుకుని మల్చింగ్ ద్వారా మిరప పంటను సాగుచేయాలనే నిర్ణయానికి వచ్చాను. వ్యవసాయంలో అనుభవం లేకపోయినా అగ్రిక్లినిక్ మాసపత్రికలో వ్యవసాయాన్ని రంగులలో చూపించడంతో నాకు ఆసక్తి పెరిగింది. వీలుంటే నోవా జట్టుతో కలసి పయనించడం ఆనందంగా భావిస్తున్నాను.

– **పోలసాని నిర్గుణరావు**, గాంధీనగర్, నవభారత్ ఎదురుగా, పాల్వంచ, ఖమ్మం జిల్లా, ఫోన్ : 9441319717

## మల్చిని సబ్సిడీపై అందజేయాలి

రైతులకు, పంటలకు, భూసారాన్ని పరిరక్షించుకునేందుకు, ఇతరత్రా అనేక రకాలుగా ఉపయోగపడే మల్చిషీటును సబ్సిడీపై అందజేయాలి. ప్రతి మండలంలో కూడా నోవా కంపెనీ మందులు అందుబాటులో ఉంచాలి. మల్చిపరచే యంత్రాన్ని అందుబాటులోకి తేవాలి. అగ్రిక్లినిక్‌ను సక్రమంగా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలి.

– **యండ్లూరి బ్రహ్మేశ్వరరావు**, నాచారం, ఏనుకూరు మండలం, ఖమ్మం జిల్లా, ఫోన్ : 8985849814

## వ్యవసాయాన్ని లాభసాటి ప్రక్రియ చేసే కల నెరవేరుతుంది

చాలా మంది ప్రస్తుత కాలంలో వ్యవసాయం లాభసాటి కావాలనే నినాదాన్ని ఇస్తున్నారు. కానీ ఇక్కడ నోవా అగ్రిటెక్ కంపెనీ ఆ కర్తవ్యాన్ని చేసి చూపడం ముదావహం. వ్యవసాయానికి గ్లామర్ తెచ్చే విధంగా అగ్రిక్లినిక్ పత్రిక చదివిన వారిలో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నది. దీని అభివృద్ధికి సమిష్టిగా కృషి చేసేందుకు రైతులుగా తోడుంటాము.

– **ఫాత్రియా వెంకన్న**, గోవిందు తండా, కారేపల్లి మండలం, ఖమ్మం జిల్లా, ఫోన్ : 9949508821

## అగ్రిక్లినిక్‌తో వ్యవసాయంపై ఆసక్తి పెరిగింది

అగ్రిక్లినిక్ పత్రిక చదివిన ప్రతివారికి వ్యవసాయంపై ఆసక్తి కలుగుతున్నది. నోవా అగ్రిటెక్ కంపెనీ సేవలన్నింటిలోనూ అత్యున్నత ప్రమాణాలు కనిపిస్తున్నాయి. కంపెనీలో రైతుల అవగాహన కొరకు ఏర్పడిన ఫార్మింగ్ డివిజన్ జహీరాబాద్ కేంద్రంగా కార్యక్రమాలు నిర్వహించడం ఇక్కడి రైతులకు గొప్ప స్ఫూర్తిని కలిగిస్తున్నది.

– **టి. వెంకట రెడ్డి**, అత్యుత్తమ అల్లం రైతు, రంజోల్, జహీరాబాద్ మండలం, మెదక్ జిల్లా, ఫోన్ : 9440929846

## మరిన్ని పంటల పరిజ్ఞానం కావాలి

ప్లాస్టిక్ మల్చిషీటును వినియోగించి మిరప పండించడం అద్భుత అనుభూతి. ఏడు ఎకరాలలో పామాయిల్, ఒక ఎకరంలో పుచ్చతోట, కూరగాయలు, జామతోట ఉన్నాయి. డ్రిప్ వినియోగంలో కొన్ని సమస్యలు ఇక్కడికి వచ్చిన తరువాత అడిగి తెలుసుకున్నాను. ఇంకా మరిన్ని పంటల పరిజ్ఞానం కొరకు నోవా కంపెనీతో అనుబంధం కొనసాగిస్తాను. అగ్రిక్లినిక్ పత్రికలో కూడా వైవిధ్య పంటల పరిజ్ఞానాన్ని మరింతగా పొందుపరచాలి.

– **చిలకపాటి జయచంద్రరావు**, రాజుపేట కాలనీ, ముల్కలపల్లి మండలం, ఖమ్మం జిల్లా, ఫోన్ : 9912546865

## గ్రామస్థాయికి సేవలను అందజేయాలి

నోవా అగ్రిటెక్ కంపెనీ సేవలు, అగ్రిక్లినిక్ మాసపత్రిక, రాష్ట్రంలోని ప్రతిమారుమూల గ్రామానికి విస్తృతం కావాలి. నాతోపాటు అనేక మంది ఈ వ్యవసాయ యజ్ఞంలో పాలు పంచుకోవడానికి సిద్ధంగా ఉన్నాం.

– **గన్ను వెంకటరెడ్డి**, పుస్పూరు, లోకేశ్వరం మండలం, ఆదిలాబాద్ జిల్లా, ఫోన్ : 9848428246





# చేతులు కలుపుదాం! సంచలనాలు సృష్టిద్దాం!

## రైతులను ఉత్తేజపరచిన ఏలూరి ప్రసంగం

"నవయువకులే కలసి చేయీ చేయీ కలిపి" వ్యవసాయ యజ్ఞంలో ముందుకు వెళితే సస్య విప్లవం సాధ్యమేనని నోవా అగ్రిటెక్ ప్రైవేటు లిమిటెడ్ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ ఏలూరి సాంబశివరావు ఆశాభావం వ్యక్తం చేశారు. డిసెంబరు 22-25 వరకు జహీరాబాద్ మండలం, హుగ్గెల్లి గ్రామంలోని ఆధునిక మిరప సాగు-అభివృద్ధి-పరిశోధనా క్షేత్రంలో జరిగిన రైతుల విజ్ఞాన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. దేశ వ్యాప్తంగా వ్యవసాయ రంగం ఎదుర్కుంటున్న ఇబ్బందులు, వ్యవసాయం పట్ల ఎదురవుతున్న నిరాసక్తతను గమనించి తాను ఈ నవీన మిరపసాగు యజ్ఞాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. తనకంటే పెద్దవారు, మిరప సాగులో అనితర సాధ్యంగా కృషి జరిపి, 30-40 క్వింటాళ్ళ మిర్చిని ప్రతి ఎకరాకు దిగుబడి చేసిన రైతు శాస్త్రజ్ఞులు ఇక్కడ ఎందరో ఉన్నా, వారిని అధిగమించేందుకు లేదా ఇతర కారణాలతో ఈ కృషి ప్రారంభించలేదని ఆయన తన ప్రసంగంలో వినమ్రంగా పేర్కొని, వారికి స్వాగతం పలికారు.

ప్రతికూల పరిస్థితుల మధ్య మిరపసాగును కొనసాగించి, ఆ పంట వాతావరణ వత్తిడులను కొన్ని ప్రత్యేక పద్ధతులు అమలు చేయడం ద్వారా తట్టుకోగలదని నిరూపించేందుకే ఈ ప్రక్రియకు శ్రీకారం చుట్టామని తెలిపారు. దక్కన్‌పీఠభూమిపై, అత్యంత ఎత్తైన ప్రదేశంలో, నీరు త్వరగా ఇంకిపోయే కఠిన శిలాత్మక భూములలో ఈ సాగు అనుకూలం కాదని అనేక మంది సలహాలిచ్చిన, వైవిధ్య వాతావరణ పరిస్థితులలో డ్రిప్పు అనుసంధానంతో బెడ్లపై మల్చితోనూ, లేకుండానూ, సాగుచేస్తే జరిగే పరిణామాలను రైతాంగానికి తెలియజెప్పడానికి ఈ ప్రయోగశాలను ఎంచుకున్నామని తెలిపారు. దిగుబడులు, లాభ నష్టాలతో సంబంధం లేకుండా ఈ ప్రయోగ ఫలితాలు రాష్ట్రంలోని రైతులందరికీ మార్గదర్శకంగా ఉండాలనే ఉద్దేశ్యంతోనే చేపట్టామని వివరించారు. దీనితో పాటు కృష్ణా, ఖమ్మం సరిహద్దులలో మక్కపేట వద్దను, కృష్ణాజిల్లాలోని మైలవరంలోనూ, ప్రకాశం జిల్లాలోని కోణంకి జొన్నతాలి గ్రామాలలోనూ విభిన్న వాతావరణ పరిస్థితుల మధ్య మిరపసాగులో వైవిధ్యాన్ని చూపించడానికి, అనాదిగా మిరపసాగు ఎదుర్కుంటున్న ఇబ్బందుల పరిష్కారానికి కృషిలో భాగంగా తమ కంపెనీ ఈ యజ్ఞానికి అంకురార్పణ జరిపిందని వివరించారు.

వివిధ పంటలలో తనకున్న అనుభవాన్ని, ఎదుర్కున్న సమస్యలను బేరీజువేసుకుని, ముఖ్యంగా సస్యయాజమాన్యం, నీటి యాజమాన్యం, కోత అనంతర పరిస్థితులను గమనించి ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేసే లక్ష్యంలో భాగంగా, ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి **నోవా అగ్రిటెక్** కంపెనీని స్థాపించామని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగంలోనూ అంతకుముందు వివిధ కార్పొరేట్ సంస్థలలో పనిచేసిన అనుభవంతోనూ, రైతులకు ఎల్లవేళలా నమ్మకస్తునిగానూ, విశ్వాసపాత్రుడిగానూ, విశ్వసనీయమైన నిపుణుడిగానూ ఉండి అదే లక్ష్యాన్ని కొనసాగిస్తూ, ఆ లక్ష్యాల ప్రాతిపదికగా స్థాపించిన నోవా అగ్రిటెక్ ఐదేళ్ళ క్రితం నాటి చిన్న విత్తనం నేడు చిరు వృక్షంగా మారింది. బహుముఖ సేవలతో దీని వ్రేళ్ళు మరింత బలపడి, తెలుగు వ్యవసాయ రంగంలో ఒక నిర్దేశక పాత్రను వహించేందుకు ముందుకు వెళు తున్నామని వివరించారు. ఈ లక్ష్యాలలో భాగంగా తెలుగు వ్యవసాయ విజ్ఞాన సమాచార రంగంలో నూతన దృక్పధాన్ని ఆవిష్కరిస్తూ సమగ్ర, సప్తవర్ణ రంగుల మాలికగా, విజ్ఞాన విపంచిగా **అగ్రిక్లినిక్** మాసపత్రికను ముందుకు తీసుకువచ్చామని అనూహ్యంగా ఈ పత్రిక వ్యవసాయ రంగంలో నిష్ఠాతులైన అభ్యుదయ రైతుల వేదికగా ప్రాచుర్యం పొందడం ముదావహం కలిగించిందని తెలిపారు. ప్రపంచంలో నూతనత్వం ఎక్కడున్నా, ఏ ప్రక్రియ, ఏ యంత్రం, ఏ ఉత్పాదన, ఏ సాంకేతిక పరిజ్ఞానం, రైతుల సమస్యల పరిష్కారానికి ఉపయోగపడే విధంగా ఉన్నా దానిని వారి ముందు ఆవిష్కరింప చేయడం కంపెనీ కర్తవ్యంగా భావించామని తెలిపారు. ఈ విధానాలకు కొనసాగింపుగానే **నోవా రైతు సేవాకేంద్రం** ఆవిర్భవించిందని, ఆధునిక సమాచార వ్యవస్థ ద్వారా రైతుల సమస్యలను పరిష్కరించేందుకు, వ్యవసాయ విజ్ఞాన నిపుణులను సెల్‌ఫోన్ ద్వారా అందుబాటులో ఉంచిందని తెలిపారు.

**నోవా అగ్రిటెక్** కంపెనీ సాంకేతిక ప్రగతి ద్వారా వ్యవసాయాన్ని కొత్త పుంతలు తొక్కించే నేపధ్యంలో **అగ్రి ఇంజనీరింగ్** మరియు **ప్లాస్టిక్ డివిజన్**ను ఏర్పాటు చేసి, ఆధునిక పంట ప్రక్రియల స్వరూపాన్ని మార్చివేసేందుకు నోవా ప్లాస్టిక్ మల్చ్ షీటును అందుబాటులోకి తెచ్చిందని, ప్రత్తి రైతులు చిరకాలంగా ఎదుర్కొంటున్న కూలీల కొరతను నివారించేందుకు నోవా కాటన్ పిక్కర్‌ను మార్కెట్‌లో ప్రవేశ పెట్టిందని, మల్చి పరచే యంత్రాన్ని అందుబాటులో ఉంచామని తెలిపారు. వ్యవసాయ బావుల క్రింద, భూగర్భ జలాలతోనూ, సేద్యం చేసేవారు తప్పనిసరిగా ప్రభుత్వ సహాయంతో బిందు సేద్య వ్యవస్థను ఏర్పాటు చేసుకుని సమగ్ర నీటి యాజమాన్యం ద్వారా అధిక దిగుబడులు సాధించాలని, తక్కువ నీటితో ఎక్కువ ఉత్పత్తి ఎక్కువ దిగుబడులు సాధించే దిశలో డ్రిప్పు సాంకేతిక పరిజ్ఞానం ఒక మలుపుగా ఆయన భావించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ తరహా మిరపసాగు అనంతరం, మిరప ఉప ఉత్పత్తుల కొరకు ప్రక్రియ (ప్రాసెసింగ్) పరిశ్రమలను స్థాపించి ఎండుమిర్చి, పచ్చిమిర్చి, మిరప కారం, ఓలేరెజిన్ పదార్థాలను వెలికితీసి వాటిని బ్రాండింగ్ చేసి మార్కెట్‌లో విలువ జోడిత వస్తువులుగా విక్రయించేందుకు వ్యూహాత్మక కార్యాచరణను త్వరలో వెలికితీసున్నట్లు తెలిపారు. ఈ యజ్ఞంలో పాలుపంచుకున్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# నవీన మిరపసాగుతో భవిష్యత్తు దశ - దిశ నిర్దేశం

ఎగుమతి ప్రమాణాలకు అనుగుణంగా దిగుబడులను సాధించడం, రైతుల సంఘటిత శక్తి ద్వారా మార్కెట్‌పై పట్టు సాధించడం, మిరప ఉప ఉత్పత్తుల తయారీ, బ్రాండింగ్ ద్వారా వ్యాపార విలువను జోడించడం లక్ష్యంగా సాగే యజ్ఞంలో రైతులు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. పచ్చిమిర్చి, ఎండుమిర్చి రూపంలో అమ్మకాలు, కారం తయారీ, ఆహార పదార్థాల తయారీకి వినియోగించే సహజ రంగు తయారీ, ఎండు మిరప నుండి అత్యంత విలువైన నూనె, అటుకులు లాంటి పదార్థం, బాష్పవాయువు గోళాల తయారీలో ఉపయోగించే ఓలే రెజిన్ తయారీకి జరుగుతున్న సన్నాహాలను ఆయన వివరించారు. గరిష్ఠంగా 10 వేల ఎకరాలలో మిరపసాగును చేపట్టి, పై లక్ష్యాల సాధనకు నడుంకట్టేందుకు తమతో కలసి వస్తే సంచలనాలకు వేదికగా మారవచ్చునని ఏలూరి సాంబశివరావు వివరించారు.





## నోవా స్ఫూర్తికి శాస్త్రజ్ఞుల ప్రశంస

వ్యవసాయ విద్యలో మాస్టర్స్ డిగ్రీ పొంది, ఇంత పెద్ద ఎత్తున సేంద్రియ మిరప యజ్ఞాన్ని ప్రారంభించిన నోవా అగ్రిటెక్ కంపెనీ చైర్మన్ ఏలూరి సాంబశివరావు మిగిలిన రైతులకు ఆదర్శప్రాయుడని, సంగారెడ్డి ఫల పరిశోధనా కేంద్రం ముఖ్య పరిశోధనాధికారి డా॥ రాజ్‌కుమార్ ప్రశంసించారు. రైతు బిడ్డలకు మరో రైతు తన సంతానంతో వివాహం చేయని ప్రస్తుత పరిస్థితులలో, రైతుబిడ్డ సాంబశివరావు ఉన్నత విద్యావంతుడై ఉండి పొలంబాట పట్టడం హర్షణీయమని మరోశాస్త్రవేత్త డా॥ అడపా కిరణ్ కుమార్ ప్రశంసించారు. చలి అధికంగా ఉండే జహీరాబాద్ ప్రాంతంలో తాను పనిచేసినప్పుడు మిరపపంట వేసేందుకు ఎవ్వరూ ముందుకు వచ్చేవారు కాదని, ప్రత్యామ్నాయ సాంకేతిక పరిజ్ఞానంతో సాంబశివరావు ఇక్కడ తాను అనుకున్న ఫలితాలను సాహసోపేతంగా నెరవేర్చుకోవడం అభినందనీయమని ఆ ప్రాంతపు పూర్వ ఉద్యానవన అధికారి శ్రీధర్‌రావు అన్నారు.

# రైతులను ఆకట్టుకున్న నోవా అర్జున్ మిరప

నోవా బయో మందులు, పోషకాలు, ఇతర సస్యరక్షణ మందులు ఇప్పటికే మనరాష్ట్రంతో పాటు, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలలో రైతులకు విశ్వసనీయత కల్పించిన నేపధ్యంలో, ప్రామాణికాలలో ఆకాశమే హద్దుగా ఇతర సేవలు రైతుల మన్ననలు పొందుతున్న విషయం తెలిసిందే. కేవలం డబ్బుల సమపార్జనే కాకుండా, రైతుల హితం కొరకు పాటుబడుతున్న ఈ సంస్థ కీర్తికిరీటంలో అర్జున్ మిరప విత్తనం కలికి తురాయి కానున్నది. అనేక దశాబ్దాలుగా విత్తన సంక్షోభం మిరప పంటకు శాపంగా మారిన నేపథ్యంలో దివిజ బ్రాండు పేరుతో నోవా అగ్రిటెక్ కంపెనీ తొలిసారిగా **'అర్జున్'** అస్త్రాన్ని మార్కెట్‌లో ప్రయోగించనున్నది. **సన్న మిరప కాయలు, మంచి రంగుతో, ఘాటైన కారంతో మంచి వాణిజ్య విలువలు కలిగి ఉండి, ఎగుమతి ప్రమాణాలతో అర్జున్ రూపంలో ముందుకు రానున్నాయి. అధిక తేమను, నీటి ఎద్దడిని తట్టుకునే విధంగానూ, వివిధ వాతావరణ పరిస్థితులను తట్టుకునే విధంగా నూతన సాంకేతికతతో రూపాంతరం చేసి రైతుల ముందుకు తెచ్చింది. మొక్క గుబురుగా పెరిగి, కణుపుల మధ్య దూరం తక్కువగా ఉండి వైరస్‌ను తట్టుకునే లక్షణంతో నాణ్యమైన అధిక దిగుబడినిచ్చే అర్జున్ మిరప గుణగణాలను రైతులకు వివరించారు.** మిరప నారు వేసినప్పటి నుండి, కోత అనంతర ప్రక్రియలు, ప్రత్యేక నిల్వ పద్ధతులు, ఉపఉత్పత్తుల తయారీదశ వరకు మెరుగైన నాణ్యతా ప్రమాణాలు కొనసాగే విధంగా ఈ విత్తనాన్ని రూపొందించినట్లు కంపెనీ చైర్మన్ తెలిపారు. ప్రముఖ విత్తన ప్రజననదారుడు (బ్రీడర్) విజయభాస్కర్‌రెడ్డి ఆధునిక విజ్ఞానాన్ని, సాంకేతికతను జోడించడంలో సహాయ పడ్డారని ఏలూరి సాంబశివరావు తెలిపారు. మిర్చితో పాటు వివిధ కూరగాయ పంటల విత్తనాలను తయారు చేసేందుకు రూపొందించిన విత్తన క్షేత్రం, అక్కడ ఆచరిస్తున్న పద్ధతులు రైతులను ఆకట్టుకున్నాయి.





# వివిధ పంటలపై నోవా మందుల ప్రభావం

మెదక్ జిల్లా, జహీరాబాద్ మండలం, హుగ్గెల్లి గ్రామంలోని మిరప అభివృద్ధి-ప్రదర్శనాక్షేత్రానికి వచ్చిన రైతులందరూ మిరప పంటతో సహా అనేక పంటల పరిస్థితిని, సస్యయాజమాన్యపు పద్ధతులను ఏకరువు పెట్టి నిజమైన రైతు శాస్త్రజ్ఞులుగా నిరూపించుకున్నారు. మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, ఖమ్మం, నల్గొండ, మహబూబ్‌నగర్, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల నుండి వైవిధ్య పంటలు పండిస్తున్న రైతుల వేదికగా ఈ ప్రదర్శన కడ వరకు ఆసక్తికరంగా సాగింది. మిర్చి, ప్రత్తి వంటి వాణిజ్య పంటలతోపాటు కూరగాయలు, అపరాలు, వేరుశనగ, పుచ్చ, పామాయిల్, పొగాకు వంటి పంటలు, దుంప జాతికి చెందిన బంగాళాదుంపలు, చామదుంపలు, అల్లంతోపాటు మొక్కజొన్న, వరి, గోధుమ వంటి ఆహారపంటలు. చెఱకు, మామిడి విస్తారంగా పండించే రైతులు, పసుపు రైతులు కూడా తరలివచ్చారు. అరటి రైతులు, పచ్చిమిర్చిపై ఆధారపడిన రైతులు కూడా పాల్గొన్నారు. మిరపలో తలమాడు, వైరస్, పండాకు, ముడత, సూక్ష్మపోషక లోపాలు ప్రముఖంగా ప్రస్తావనకు వచ్చాయి. కాయ కుళ్ళు తెగులు, పచ్చదోమ, పేనుబంక, తెల్లదోమ, లద్దెపురుగు, తామర పురుగులు, నల్లి, ఎండు తెగులు, ముడత, పూతరాలే సమస్యలు అధికంగా ప్రస్తావనకు వచ్చాయి. ప్రత్తిలో తెల్లదోమ వీరవిహారం చేస్తున్నట్లు రైతులు అభిప్రాయం వ్యక్తం చేశారు. కొత్తగూడెం ప్రాంతం నుండి వచ్చిన టమాటా రైతులు వైరస్ ఎండు ఆకు తెగులు గురించి వాపోయారు. వేరుశెనగలో టిక్కా ఆకుమచ్చ తెగులు ప్రబలుతున్నట్లు వివరించారు. చెఱకు పంటలో పిండినల్లి ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు. బంగాళదుంపలో ఆకుమచ్చ తెగులు జహీరాబాద్ ప్రాంతంలో కనిపిస్తున్నట్లు అక్కడి రైతులు వివరించారు. చాలామంది రైతులు **నోవా అగ్రిటెక్** కంపెనీ మందుల గురించి, పంటలపై వాటి ప్రభావం గురించి స్వయంగా వివరించారు.

## మేము సైతం... అంటున్న ఖమ్మం రైతు మిత్రులు



ఖమ్మం, వరంగల్ జిల్లాల నుండి జహీరాబాద్ వ్యవసాయ ప్రదర్శనా క్షేత్రానికి వచ్చిన వారిలో అత్యధికంగా పెట్టుబడి పెట్టి మిరప, ప్రత్తి వాణిజ్య పంటల సాగులో నిష్ణాతులైన అనేక మంది రైతు శాస్త్రవేత్తలు ఉన్నారు. ఎకరాకు 30-40 క్వింటాళ్ళు మిరప పంటను దిగుబడి చేయడంలో వీరంతా వారి రంగంలో కష్ట నష్టాలు చూసినవారే. **నోవా అగ్రిటెక్ సేంద్రియ మిరప యజ్ఞాన్ని** వీరందరూ పూర్తిగా బలపరుస్తూ, మిరప పంట వేసిన నాటి నుండి మార్కెట్‌కు చేరే వరకు నోవా కంపెనీ దానిని విలువ జోడించిన ఉత్పత్తిగా మార్చి లాభసాటి బాటలో పయనించే కృషిలో భాగస్వాములు అవడానికి సిద్ధపడినవారే. అయితే ఇప్పటికే వీరంతా నోవా ఉత్పాదకాలను, పోషక ఎరువులను ఉపయోగించిన వారే కావడం గమనార్హం. ఖమ్మం కేంద్రంగా రైతు మిత్ర వ్యాపార సంస్థ నిర్వహిస్తూ ఖమ్మం, వరంగల్, నల్గొండ, కృష్ణా జిల్లాల రైతులతో సన్నిహిత సంబంధాలు, ముఖ్యంగా మిర్చి సాగులో రైతులకు విజ్ఞానాన్ని అందించి, వ్యాపారంతోపాటు సామాజిక బాధ్యతను కూడా నెత్తికెత్తుకున్న శ్రీనివాసరావు బృందం ఈ రైతు సదస్సులో తమ అనుభవాన్ని రంగరించి రైతులకు కొన్ని విషయాలను, ముఖ్యంగా నోవా కంపెనీ మందుల గురించి అరమరికలు లేకుండా తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ముఖ్యంగా ప్రదర్శనాక్షేత్రంలో మల్చి లేకుండా సాగుచేసిన బ్లాకులో స్వర్ణ అనే మందును వినియోగించి, మొక్కలో ఉత్తేజాన్ని కలిగించవచ్చునని సూచించారు.

## మధిర, ఎర్రుపాలెం రైతుల పరిణతి

అనాదిగా ప్రత్తి, మిరప సాగులో ఇక్కడి రైతులు ఎంతో ఎత్తుకు ఎదిగారు. మధిర మండలంలోని నిదానపురం, మాటూరుపేట, ఎర్రుపాలెం మండలంలోని మామూనూరు గ్రామాల రైతులు అత్యధిక సాంకేతిక పరిజ్ఞానంతో మిరప సాగులో పేరెన్నికగన్న వారు. దనిశెట్టి అప్పారావు అనే రైతు వీరిలో ప్రముఖులు. నోవా మందులను అనేక ఏళ్ళుగా వినియోగిస్తూ, అధిక దిగుబడులు సాధిస్తున్నారు. పై ముడత, క్రింది ముడత వచ్చినప్పుడు **స్నైపర్+పినాకిల్**ను కలిపి వాడారు. పురుగు నివారణకు **మిత్ర**ను, మొక్క ఎదుగుదలకు ఎరువులతో పాటు వండర్ గుళికలను వినియోగించి మంచి ఫలితాలను సాధించారు. అదేవిధంగా ఇదే గ్రామానికి చెందిన వంగర రమేష్ బోర్‌వెల్ మరియు డ్రిప్పు సహాయంతో మిరప మరియు ప్రత్తి పంటలను సాగుచేస్తున్నారు. పై విధంగానే రమేష్ కూడా **మిత్ర, స్నైపర్, పినాకిల్, నోవా వండర్**లను మిర్చి పంటలకు వినియోగించారు. ఎర్రుపాలెం మండలం చొప్పకట్ల పాలానికి చెందిన శీలం నర్సిరెడ్డిది కూడా ఇదే ఆదర్శం. ఆయన వీటితో పాటు ప్రత్తి పంటకు **ఎస్-కౌంటర్** ప్లస్, **జి.టి ఎక్సెల్** వాడారు.

మధిర మండలం నిదానపురం గ్రామస్థులు కూడా బిందు సేద్య పద్ధతిలో మిరప పంటను సాగు చేస్తున్నారు. నోవా వ్యవసాయ ప్రదర్శనా క్షేత్రాన్ని సందర్శించిన వారు వచ్చే సంవత్సరం వినూత్నంగా మల్చితో సాగుచేయడానికి ముందుకు వస్తున్నారు. మధిర మండలం నిదానపురం గ్రామానికి చెందిన బాదా కృష్ణారెడ్డి, అమరవాది నర్సిరెడ్డి, గుండా నీలాద్రి రెడ్డి, సుంకు మధుసూధన రెడ్డి, అమరవాది మురళీకృష్ణ రెడ్డి, తదితర రైతులు కూడా **స్పైపర్, పినాకిల్, నోవా వండర్, మిత్ర** మందులు తమ పంటల సస్య యాజమాన్యానికి, పోషకాల సమతూకం కొరకు వినియోగిస్తున్నట్లు తెలిపారు. వీరిలో కొంత మంది వాణిజ్య పంటలతో పాటు వరిని కూడా సాగుచేస్తున్నారు.

# వైవిధ్య పంటలలో విభిన్న సస్య యాజమాన్యం

ఖమ్మం జిల్లాలోని ముదిగొండ మండలం, వైవిధ్య భరితమైన పంటల ప్రదర్శనశాల. నాగార్జునసాగర్ ఎడమకాలువ కింద రైతులు చెఱకు, వరితో పాటు విస్తారంగా మిరపను కూడా పండిస్తారు. సామాజికంగా, వ్యవసాయికంగా అత్యంత చైతన్యం కలిగిన ఇక్కడ రైతాంగం నూతన ప్రక్రియల ఆవిష్కరణలో ముందుంటారు. ఇక్కడి అభ్యుదయ గ్రామం బాణాపురంలో ఇప్పటికే నెల్లూరి సీతయ్య, ఆళ్ళ సత్యన్నారాయణ, పోట్ల మాధవరావు అనే రైతులు మల్చితో మిరపసాగును చేపట్టి సంచలనాలు సృష్టిస్తున్నారు. వీరు ఎన్నో సంవత్సరాలుగా నోవా మందులు, సూక్ష్మపోషకాలను వినియోగించి మిరప, ప్రత్తి పంటలలో మంచి దిగుబడులను సాధిస్తున్నారు. **స్పైపర్** + **పినాకిల్, మిత్ర,** ***తారక్***లను వినియోగిస్తున్నారు. ఇటీవలనే నోవా విడుదల చేసిన **పంచామృత్** మందులతో వీరికి పరిచయమున్నది. ముదిగొండ మండలం యడవల్లికి చెందిన వల్లాల ముత్తులింగం అనే 25 ఎకరాల రైతు కాలువ కిందనూ, బావి సహాయంతోనూ నీటిని వినియోగించి గరిష్టంగా 21 ఎకరాల్లో మిర్చి సాగును చేస్తున్నారు. వీరి పొలంలో తెల్లదోమ ఆవహిస్తే **పంచామృత్** అనే మందు ద్వారా పరిష్కారాన్ని పొందారు. అదే గ్రామానికి చెందిన పరికపల్లి ఆదినారాయణ కూడా **పంచామృత్**తో తెల్లదోమను ఎదుర్కొన్నారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన పాలేరు జలాశయానికి ఆనుకుని ఉన్న కూసుమంచి, తిరుమలాయపాలెం మండలాల్లో కూడా నోవా ప్రకంపనలు సృష్టిస్తున్నది. గురువాయి గూడెం గ్రామానికి చెందిన బానోతు వీర్యా, రావిచెట్టు తండాకు చెందిన బాణోతు వెంకటేశ్వర్లు అనే గిరిజన రైతులుకూడా తెల్లదోమను పారద్రోలడానికి **పంచామృత్**ను, **స్పైపర్+పినాకిల్**ను పరిష్కారంగా ఎంచుకున్నారు.

## డ్రిప్‌తో సాగుకు కూరగాయ రైతులు రెడీ

ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెం సమీపంలో అంజనాపురం, సుజాత్‌నగర్ గ్రామాలు కూరగాయల సాగుకు అనాధిగా ప్రసిద్ధి ఎన్. అజయ్ కుమార్, టి. ధర్మారావు, జి. ప్రసాదరావు, తాళ్ళూరి పాపారావు, జి. చంద్రశేఖర్ అనే రైతులు మిరప, ప్రత్తి, వంకాయ, టమాటా, కాకర, సొరకాయ, బెండ తదితర కూరగాయ పంటలను పండించడంలో నిష్ణాతులు. ఒకరకంగా చెప్పాలంటే రైతు శాస్త్రవేత్తలు, రైతు వ్యాపారవేత్తలు కూడా. గత కొన్నేళ్ళుగా ఈ సాగులో పండిపోయిన అనుభవంతో ప్రస్తుతం వారు మిరపలో వైరస్, టమాటాలో వైరస్ ఎండాకు, ఇతర పంటలలో అనేక సస్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. వీరికి నోవా కంపెనీతో విడదీయరాని బంధం ఉంది. నోవా వ్యవసాయ ప్రదర్శనా క్షేత్రాన్ని సందర్శించిన ఈ రైతులు అప్పటికప్పుడే తమ పొలంలో డ్రిప్పు అనుసంధానిత మల్చి వేయడానికి నిర్ణయం తీసుకున్నారు. నోవా బయో మందుల వినియోగం ద్వారా గత కొన్నేళ్ళుగా వీరు కంపెనీతో అనుబంధంలో ఉన్న రైతులు. కారేపల్లి, కామేపల్లి, సింగరేణి మండలాలకు చెందిన గిరిజన మిర్చి రైతులు ఈ వ్యవసాయ ప్రదర్శనాక్షేత్రాన్ని అధిక సంఖ్యలో దర్శించారు.

## ఓరుగల్లు రైతుల హోరు

ప్రత్తి వంటి తెల్ల బంగారం పంటకు, ఘాటైన వాణిజ్య విలువలున్న మిర్చి దిగుబడికి కాణాచి వరంగల్ జిల్లా. ఇక్కడి ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ గుంటూరు తరువాత అత్యంత పెద్ద వాణిజ్య పంటల మార్కెట్. ఉత్తర భారత దేశానికి, ఇతర దేశాలకు ఇక్కడి నుండి నాణ్యమైన మిరప ఎగుమతి అవుతుంది. ఈ రెండు పంటలలో నిష్ణాతులైన అనేక మంది రైతులు, అనేక మండలాలనుండి హుగ్గెల్లి మిరప పరిశోధనా కేంద్రానికి చేరుకున్నారు. వీరిలో దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామానికి చెందినవారు అధికంగా ఉన్నారు. నర్సంపేట, మహబూబాబాద్, కురవి, శాయంపేట, డోర్నకల్ మండలాల నుండి కూడా రైతులు పాల్గొన్నారు. వీరిలో వరి, వేరుశెనగ రైతులు కూడా ఉన్నారు. నోవా కంపెనీ వినూత్న మిరపసాగు ప్రక్రియను తాము కూడా చేపడతామని తిమ్మంపేట గ్రామం రైతులు ఒక్కుమ్మడిగా తీర్మానించుకున్నారు. ఎన్. చెన్నారెడ్డి, నరహరి భాస్కర్‌రెడ్డి, పాలడుగుల చంద్రమౌళి, ఎమ్. రాజకుమార్ రెడ్డి, బీరం. ప్రభాకర్ రెడ్డి, నరహరి. చౌదర్ రెడ్డి అనే రైతులు తిమ్మంపేట గ్రామం నుండి వచ్చిన వారు వీరందరూ నోవా ఉత్పాదనలతో సంబంధం ఉన్న వారే. డోర్నకల్ మండలం పెరుమాళ్ళ సంకీస గ్రామానికి చెందిన నాగునూరి ఉపేందర్, సానబోయినశ్రీను మిరప పంటపై తెల్లదోమ నివారణకు పంచామృతాన్ని వినియోగించినట్లు తెలిపారు. నెల్లికుదురు మండలం, నర్సింహుల గూడెంకు చెందిన కమతం నరేష్ అనే రైతు మిరపలో ఎరుపు నివారణకు, పసుపులో ఎరుపు మచ్చ నివారణకు నోవా వారి ***తారక్*** + ***నోవామ్యాక్స్***, **సంజీవని** వినియోగిస్తున్నామని తెలిపారు.

# పచ్చని చేల నడుమ కనువిందుగా రైతు దినోత్సవం

అగ్రిక్లినిక్ పత్రిక అనేక ప్రచురణలలో రైతు దినోత్సవం గురించి, సంపాదకీయాలు, శీర్షికలలో ప్రముఖంగా ప్రస్తావించిన సంగతి రైతు సోదరులందరికీ విదితమే. సమాజంలోని ప్రముఖ వ్యక్తులు, వర్గాలు-వృత్తులు, అన్నిటికీ వేరువేరుగా ప్రత్యేక దినోత్సవాలున్నాయి. తుదకు ప్రేమికులకు, వివిధ వేడుకలకు, కొన్ని దురాచారాల నిలుపుదలకు దినోత్సవాలున్నాయి. ఐక్యరాజ్య సమితి గుర్తించిన అనేక ప్రపంచ దినోత్సవాలున్నాయి. కానీ రైతులకు మాత్రం ప్రపంచ దినోత్సవాలు అసలు లేనేలేవు. ఐక్యరాజ్య సమితి, ఇతర మానవ వనరుల సంస్థలు అన్నదాతను, వారి సమస్యలను గుర్తించిన పాపాన పోలేదు. రైతు సమస్యలపై ప్రపంచం మొత్తం ఒక్కరోజు స్పందించిన పాపాన పోలేదు. అలా చేయమని అడిగిన దేశమే లేదు, ప్రశ్నించిన మీడియా కూడా లేదు. ఈ నేపథ్యంలో గుడ్డిలో మెల్లలా భారత దేశ మాజీ ప్రధాని చరణ్‌సింగ్ స్మృతిచిహ్నాంగా డిసెంబరు 23వ తేదీని రైతు దినోత్సవంగా ప్రకటించింది. ఈ కార్యక్రమాన్ని నోవా అగ్రిటెక్ ప్రై. లిమిటెడ్ హుగ్గెల్లి వ్యవసాయ క్షేత్రంలో పసిడి కాంతుల మధ్య వైభవంగా జరుపుకుంది. ఈ సందర్భంగా మూడు రోజుల పాటు రైతులు, కంపెనీ అధికారులు, సిబ్బంది, రైతు సేవలో పునీతమైన నేతలు, శాస్త్రజ్ఞులకు, వ్యవసాయ విప్లవంలో సమిదలుగా మారిన వీరులకు నివాళి అర్పించారు. సంఘటితపడితేనే రైతు సామాజిక ప్రగతి సాధించగలడని, కుడి ఎడమల దగాను ఎదుర్కోగలడని ఈ సందర్భంగా మాట్లాడిన వక్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు. పంట వారీగా సంఘాల ఏర్పాటు, పరస్పర సహాయ వ్యవసాయ సహకార సంఘాలు (మ్యాక్స్) ఏర్పాటు అవసరమని భావించారు. ఈ సందర్భంగా సాంబశివరావు ప్రసంగిస్తూ రైతును విలువైన ఉత్పత్తి దారుడుగానూ, గర్వించదగ్గ భూమిపుత్రునిగానూ, గొప్ప సహజ శాస్త్రవేత్తగానూ పరిగణించే సమాజం కొరకు అంకితం కావలసిన ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా 350 మంది రైతులను ఘనంగా ఆకుపచ్చ శాలువాలతో సత్కరించారు.
































# రైతు శాస్త్రవేత్తలకు యువతరం కొండంత అండ

నోవా అగ్రిటెక్ ప్రై. లిమిటెడ్ తలపెట్టిన ఆధునిక మిరపసాగు యజ్ఞం నిర్వహణకు అంకిత భావం గల జట్టును ఎంపిక చేసుకుంది. అరికట్ల పూర్ణచంద్రరావు అనే పేరెన్నికగన్న రైతు శాస్త్రవేత్తను నాలుగు జిల్లాల వ్యవసాయ క్షేత్రాల యాజమాన్య నిర్వాహకుడిగా ఎంపికచేసి ఆయన ద్వారానే వ్యవసాయంలో అనుభవం ఉన్న బొప్పన వెంకట సుబ్బారావును జహీరాబాద్ క్షేత్ర పర్యవేక్షకుడిగాను, గద్దె శేషగిరిరావును కృష్ణాజిల్లాలోని మక్కపేట, చిల్లకల్లు ప్రాంత క్షేత్ర పర్యవేక్షకుడిగాను, ఉప్పలపాటి రాము అనే యువరైతును జొన్నతాళి క్షేత్ర పర్యవేక్షకుడిగాను నియమించి ప్రణాళికా బద్ధంగా సాగుకు ఉపక్రమించారు. అయితే వీటన్నిటిలో జహీరాబాద్ మండలం హుగ్గెళ్ళిలోని వ్యవసాయ క్షేత్రం అతిపెద్దది. ఈ క్షేత్రంలో కార్యనిర్వహణకు అనుభవజ్ఞులైన రైతు సుబ్బారావుతోపాటు మరికొంత మంది యువకులను రంగంలోకి దించింది. వీరు దశల వారీగా పంట యాజమాన్యం, నీటి యాజమాన్యం, సస్య రక్షణ యాజమాన్యంతో పాటు రోజువారి విద్యుత్ నియంత్రణ, ఇతర కార్యక్రమాలను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తుంటారు. వ్యవసాయానికి సంబంధం లేని యువకులు ఈ రంగంలో ప్రవేశించి వంతుల వారీగా పై కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ ప్రదర్శన క్షేత్రంలో జరిగిన రైతు సదస్సులో ఈ యువకులు పాల్గొని తమ పనితీరును, యాజమాన్యం ఇస్తున్న శిక్షణను ప్రస్తావించి, వ్యవసాయం ఒక వినూత్న ప్రక్రియగాను, దానిలోని సాంకేతిక విలువలను, ఆధునికతను తాము ఔపోసన పట్టి భవిష్యత్తులో స్వంతంగా వ్యవసాయం చేసుకుని తమతోపాటు పదిమందికీ ఉపాది కల్పించే అవకాశాలను తాము కనుగొన్నామని, నోవా అగ్రిటెక్‌లో వ్యవసాయ నిపుణిడిగా సంపాదించిన అనుభవాన్ని తమ భవిష్యత్ తీర్చిదిద్దేందుకు వినియోగించుకుంటామని తెలిపారు.

## జనవరి 18న ప్రకాశం జిల్లాలో మహా రైతు సదస్సు

### పాల్గొననున్న శాస్త్రవేత్తలు, రైతులు, రైతు సంఘ నాయకులు

నోవా అగ్రిటెక్ కంపెనీ తలపెట్టిన ఆధునిక మిరపసాగు యజ్ఞం విజయవంతమైన నేపథ్యంలో **ప్రకాశం జిల్లా, మార్టూరు మండలం, జొన్నతాళి గ్రామం, ఎన్.హెచ్-5 పెట్రోల్ బంక్ ప్రక్కన గల నోవా ఆధునిక మిరపసాగు వ్యవసాయ క్షేత్రంలో ఈ నెల 18వ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు మహా రైతు క్షేత్ర ప్రదర్శన - సదస్సును ఏర్పాటు చేసింది.** ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ వ్యవసాయ, ఉద్యానవన, సుగంధ ద్రవ్యాల శాస్త్రవేత్తలు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా మిరప రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై భారీ ఎత్తున సదస్సు నిర్వహించేందుకు కంపెనీ సన్నాహాలను ప్రారంభించింది. మల్చింగ్‌కు అనుసంధానంగా బిందు సేద్య వ్యవస్థతో మిరపసాగు వలన కలిగే ప్రయోజనాలను రైతులకు తెలియజేయడం, మెరుగైన కోత అనంతర ప్రక్రియలను వివరించడం, ప్రక్రియ పరిశ్రమల ద్వారా విలువను జోడించిన అనుబంధ ఉత్పత్తుల ద్వారా మిరప దిగుబడులను రైతులకు లాభసాటిగా మలుచుకొనుట అనే అంశాలపై శాస్త్రవేత్తలు రైతులకు వివరిస్తారు. ఈ మహా ప్రదర్శనకు రెండువేలకు పైగా రైతులు హాజరుకానున్నారు. వ్యవసాయ, ఉద్యానవన నిపుణులు, రైతు శాస్త్రవేత్తలు, మిరప వాణిజ్యంతో సంబంధం ఉన్న వ్యక్తులు, సంస్థలు అందరూ ఈ క్షేత్ర ప్రదర్శనకు హాజరుకావాలని **నోవా అగ్రిటెక్ ప్రై. లిమిటెడ్** చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ **ఏలూరి సాంబశివరావు** పిలుపునిచ్చారు.

**వివరములకు మరియు రిజిస్ట్రేషన్ కొరకు సంప్రదించండి :**

**పుల్లెల అజయ్‌బాబు**, రీజనల్ మేనేజర్ - గుంటూరు, ఫోన్ : 9177998789

**ఉప్పలపాటి శ్రీరామమూర్తి**, క్షేత్ర పర్యవేక్షకులు, 9652892585

**వి. సుధాకర్**, ఫీల్డ్ ఆఫీసర్, నోవా అగ్రిటెక్ ప్రై. లిమిటెడ్, ఫోన్ : 7842061789

# అధినేతకు తోడు ఆ ఐదుగురు! అంకిత భావానికి ప్రతీకలు వారు

నోవా అగ్రిటెక్ కంపెనీ తన కార్యకలాపాలను విస్తరించే దశలో నేడు గణనీయమైన ప్రాచుర్యాన్ని ఇప్పటికే సంతరించుకుంది. ఒక నమ్మకం, ఒక విశ్వాసం, విశ్వసనీయత అనే ప్రామాణిక లక్ష్యాలతో రైతు సేవే ధ్యేయంగా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. కంపెనీ ప్రతిభను గ్రామస్థాయి వరకు విస్తరింప చేయడానికి బాధ్యత వహిస్తున్న ఐదుగురు అంకిత భావం గల అధికారులు చేస్తున్న కృషి అందరికీ తెలిసిందే. ఈ అన్ని విభాగాల సేవలను రైతులకు చేర్చేందుకు వారధులుగా ఉపయోగపడుతున్న వీరు కంపెనీకి మూలస్థంభాలుగా చెప్పవచ్చు. మార్కెటింగ్ మరియు విస్తరణ నిపుణులుగా వీరి అభిప్రాయాలను తెలుసుకుందాం...

## నడిచేది మేము, నడిపించేది రైతులే!



నోవా అగ్రిటెక్ కంపెనీ ఏ ఉత్పాదకాన్ని మార్కెట్లోకి ప్రవేశపెట్టినా, బహుముఖ సేవలతో ముందుకు వెళుతున్న దాని అంతిమ లక్ష్యం రైతు సర్వతోముఖాభివృద్ధి మాత్రమే. అధీకృత డీలర్లను నోవా కుటుంబసభ్యులుగా భావించి, రైతుల పట్ల, వారి పట్ల, అంకిత భావాన్ని ప్రదర్శిస్తూ నేడు మార్కెట్లో ప్రముఖ సంస్థగా నిలదొక్కుకున్నది. వ్యాపారంతో పాటు సామాజిక బాధ్యతను గుర్తెరిగి ప్రవర్తించడంతో ఇటు రైతులు, అటు డీలర్ల మన్ననలను పొందింది. తన విశ్వసనీయతకు ప్రతీకగా కంపెనీ తన స్వంత బయో ఉత్పాదకాలను వినియోగించి, వాటికి అనుబంధంగా మిరప సాగులో ఎదురవుతున్న ఇబ్బందులను అధిగమించి, ఆ పంటను లాభసాటి ప్రక్రియగా మార్చేందుకు చేసిన ప్రయత్నాన్ని రైతులు హర్షించడాన్ని గమనించాము.

**మహ్మద్ ఆలీ, మార్కెటింగ్ హెడ్, హైదరాబాద్,**
**ఫోన్ : 9177515786**

## వ్యవసాయం దండుగకాదు-పండుగని నిరూపిస్తున్నాం!



సాగుకు అనువైన పరిస్థితులు లేకపోవడం, పంట ఖర్చులు విపరీతంగా పెరిగిపోవడం, మద్దతు గిట్టుబాటు ధర లేక అల్లాడిపోతూ వ్యవసాయం దండగని ఈ పవిత్ర వృత్తికి అనేక మంది దూరమైపోతున్న నేపధ్యంలో వ్యవసాయం పండుగని భావించే విధంగా సంప్రదాయ రైతులతో పాటు ఇతర వృత్తుల వారిని ఆకర్షించడం ప్రధాన ధ్యేయంగా కంపెనీ పనిచేస్తున్నది. అత్యుత్తమ వ్యవసాయ నిపుణులైన మార్కెట్ సిబ్బంది నోవా రైతు సేవా కేంద్రం అగ్రిక్లినిక్ పత్రికలు ఈ దిశగా రైతులను చైతన్యం చేస్తున్నాయి.

**జి. వేణుగోపాల్, రీజినల్ మేనేజర్ - కర్నూలు**
**ఫోన్ : 9177965789**

## అధినేతే మా స్ఫూర్తి ప్రధాత!



ప్రతిష్టాకరమైన మదర్ డైరీలో సప్లయ్ చైన్ మార్కెటింగ్ వ్యవస్థలో అసిస్టెంట్ మేనేజర్ స్థాయిలో పనిచేస్తున్న నేను నోవా అగ్రిటెక్ కంపెనీ అధినేత ఏలూరి సాంబశివరావు స్ఫూర్తితో కంపెనీలో చేరాను. ఉత్పాదక మార్కెటింగ్ రంగాలలో అనుభవం లేకపోయినా, ఆయన శిక్షణతో, ఎప్పటికపుడు అందజేసే మెళకువలతో ఈ కంపెనీలో పనిచేయగలుగుతున్నాను. డీలర్ - రైతు లకు అనుసంధానకర్తగా విశ్వవిద్యాలయంలో చదువుకున్న నాటినుండే ఏర్పాటుచేసుకున్న అంకితభావాన్ని రైతులపట్ల ప్రదర్శించి కంపెనీ ప్రతిష్టను నిలబెడుతున్నాను. బయోమార్కెట్లో అగ్రగామిగా రూపుదిద్దుకున్న కంపెనీ మందుల విశ్వసనీయత, సేవల నాణ్యత కంపెనీని ఈ స్థాయిలో నిలబెట్టాయి. దానికి ప్రధాన కారణం చైర్మన్ ఏలూరి సాంబశివరావు నాయకత్వ లక్షణాలే అని స్పష్టంగా చెప్పవచ్చు. సాంకేతిక ప్రక్రియల ప్రగతిని, పరిశోధనాశాలను పొలం గట్లకు చేర్చడం వంటి బృహత్తర కార్యక్రమాలతో కంపెనీ వైభవం ముందు ముందు పెరుగుతుంది.

**వై. శ్రీకాంత్, రీజనల్ మేనేజర్ - ఖమ్మం,**
**ఫోన్ : 9177515789**

## తిరుగులేని బ్రాండ్ ఇమేజ్!



వ్యవసాయ ఉత్పాదకాల మార్కెటింగ్‌లో 30 సంవత్సరాల అనుభవం ఉంది. పనిచేసిన కంపెనీలన్నిటికంటే నోవాలో నాకు అత్యున్నత గౌరవం, హోదా లభించాయని, కష్టానికి ఫలితం లభించిందనే సంతృప్తి ఉందని తెలిపారు. ప్రస్తుత మార్కెట్ వ్యవస్థలో నోవా బ్రాండ్ ఇమేజ్ రైతులను కట్టిపడవేసిందని, ఇంతకుముందుగాని, సమీప భవిష్యత్తులోగాని మరే కంపెనీ ఇంతటి ఆదరణకు నోచుకోలేదు. తిరుగులేని ప్రమాణాలతో నోవా రోజురోజుకు కొత్త ప్రాంతాలకు విస్తరిస్తున్నదని, మల్చ్‌తో మిరప సాగు యజ్ఞం భవిష్యత్తులో ప్రకంపనలు సృష్టిస్తుంది. డీలర్‌లను కుటుంబ సభ్యులుగా పరిగణించి విస్వసనీయత ప్రాతిపదికపై సంస్థ వైభవాన్ని మరింత పెంచుకునే అవకాశం ఉంది.

**పున్నం సుధాకర్, రీజనల్ మేనేజర్ - వరంగల్,**
**ఫోన్ : 9701671215**

## సరిలేరు నోవాకెవ్వరూ...!



రైతుల కొంగుబంగారంగా, డీలర్ల అభిమాన కంపెనీగా నోవా అగ్రిటెక్ కంపెనీ ఉన్నత శిఖరాలకు ఎదిగింది. అందుకు కారణం మందుల పనితనమే. మార్కెట్‌లో విశ్వసనీయతను పెంచుకున్న స్నైపర్, మిత్ర, కిన్నోవా, తారక్, స్వర్ణ వంటి ఎన్ని ఉత్పత్తులున్నా ఒక్కో పంటకు ఒక మందు ప్రాధాన్యతను సంతరించుకుంది ఈ రకమైన బ్రాండ్ ఇమేజ్ ఉన్న బయో కంపెనీలు లేవు. ఈ రంగంలో నెం.1గా ఎదుగుతున్న ఈ కంపెనీ డీలర్లు, రైతుల విశ్వసనీయమైన మిత్రుడుగా ఎదిగింది.

**పుల్లెల అజయ్‌బాబు, రీజనల్ మేనేజర్ - గుంటూరు,**
**ఫోన్ : 9177998789**

# నోవా మల్చ్™ విశిష్టత - సాగులో ప్రయోజనాలు


భారతదేశంలో మొట్టమొదటిసారిగా ప్రపంచశ్రేణి ప్రమాణాలతో U.V. స్టెబిలైజ్డ్ టెక్నాలజీతో తయారుచేయబడిన 5 లేయర్డ్ ఫిల్మ్. మల్చింగ్ ప్రక్రియకు ఉన్న ప్రాముఖ్యతను, ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన మల్చ్ ఫిల్మ్‌ను **నోవా మల్చ్**™ బ్రాండ్ ద్వారా మరియు మల్చింగ్ పరిజ్ఞానాన్ని, ఆధునిక సాగు పద్ధతులను రైతు ముంగిటకు తీసుకుని వెళ్ళే మహోన్నత యజ్ఞానికి నోవా అగ్రిటెక్ అంకురార్పన చేసింది.

### ప్లాస్టిక్ మల్చింగ్ ఉపయోగాలు

- **సాగునీటి ఆదా :** మొక్క చుట్టూ ఉండే తేమను ఆవిరి కాకుండా నివారించుట ద్వారా 30 నుండి 70% వరకు నీరు ఆదా అవుతుంది.
- **కలుపు నివారణ :** సూర్యరశ్మి నేరుగా కలుపు మొక్కలకు చేరకుండా చేయడం వలన సుమారు 85% వరకు కలుపు నివారణ అవుతుంది.
- **ఎరువుల వాడకం తగ్గుదల :** సాంప్రదాయ యాజమాన్య పద్ధతులతో పోలిస్తే, ఈ పద్ధతిలో మనం వేసిన ఎరువును మొక్క పూర్తిగా సద్వినియోగం చేసుకోగలుగుతుంది. దీనివలన నాణ్యమైన అధిక దిగుబడులు పొందవచ్చును.
- **భూసార సంరక్షణ :** వర్షపు నీరు నేరుగా భూమిపై పడి మట్టి కోతకు గురికాకుండా ఉండుట వలన భూసారం పరిరక్షించబడుతుంది.
- **నేల ఉష్ణోగ్రత నియంత్రణ :** మొక్క వేళ్ళు చుట్టూ సానుకూల సూక్ష్మ వాతావరణ పరిస్థితులు కలుగజేస్తూ నేల ఉష్ణోగ్రతను నియంత్రించే అవకాశం ఏర్పడుతుంది.
- **భూమిలో చీడపీడల నివారణ :** వేసవిలో పారదర్శక ఫిల్మ్ పరచడం ద్వారా భూమిలో సూర్యరశ్మి దారాళంగా ప్రసరించి సోలరైజేషన్ పద్ధతిద్వారా భూమిలోని క్రిమి కీటకాదులు, తెగులు కారక సూక్ష్మజీవులు నశిస్తాయి.
- **విత్తనం నాటే వేళల్లో మార్పులకు అవకాశం కల్పిస్తుంది.**
- **వ్యవసాయ కూలీల ఖర్చు తగ్గుతుంది.**

### మిరపలో మల్చ్ షీటు పరిమాణం మరియు నాటుకునే విధానం

మిరప పంటలో బెడ్ యొక్క వెడల్పు 90 సెం.మీ. ఎత్తు 30 సెం.మీ. రెండు బెడ్‌ల మధ్య దూరం 60 సెం.మీ. ప్రతి బెడ్ మధ్యలో డ్రిప్ లేటరల్ అమర్చి చెరొక వైపు 30 సెం.మీ. దూరంలో మొక్కలను అమర్చుకోవలెను. ఒక సాలులోని మొక్కలమధ్య దూరం 45 సెం.మీ.గా మరియు జంట సాళ్ళ మధ్య దూరం 60 సెం.మీ.గా ఉండవలెను. బెడ్‌లయొక్క వెడల్పు 90 సెం.మీ. కావున 1.2 మీటర్ల వెడల్పు, 25 మైక్రాన్‌ల మందం కల మల్చింగ్ షీటు అమర్చుకోవలెను.




ఒక ఎకరానికి కావలసిన డ్రిప్ లేటరల్స్ పొడవు = $\frac{\text{4,000 (చ.మీ.)}}{\text{డ్రిప్ లేటరల్స్ మధ్య దూరం (మీ.)}} = \frac{4000}{1.5}$ = 2666 (మీ.)

ఒక ఎకరానికి కావలసిన మల్చింగ్ షీటు విస్తీర్ణం = మల్చింగ్ షీటు వెడల్పు (1.2మీ.) X డ్రిప్ లేటరల్ పైపు పొడవు (2666మీ.) = 3200 చ.మీ.



# పలు జిల్లాల్లో ప్రయోగాత్మక మిరపసాగుకు నోవా సహకారం

**నోవా అగ్రిటెక్ ప్రై. లిమిటెడ్ ఈ సంవత్సరం చేపట్టిన ప్రయోగాత్మక మిరపసాగు యజ్ఞాన్ని తమ స్వీయ పర్యవేక్షణా క్షేత్రాల్లోనే కాకుండా, ఉత్సాహవంతులైన, సాంకేతిక పరిణతిని ఆహ్వానించగలిగిన పలువురు అభ్యుదయ రైతులను ప్రోత్సహించి ఈ యజ్ఞంలో భాగస్వాములను చేయడంలో సఫలీకృతులయ్యారు. ముఖ్యంగా ఖమ్మం, కృష్ణా జిల్లాల్లో అనేక మంది రైతులు మల్చ్‌తో అనుసంధానమైన బిందు సేద్య వ్యవస్థ ద్వారా మిరప పంటను సాగు చేస్తూ కేవలం నోవా బయో ఉత్పాదకాలు, సూక్ష్మపోషకాలను మాత్రమే వినియోగించి అద్భుత ఫలితాలను సాధించారు. వారి అనుభవాలను ఇక్కడ ప్రస్తావించడం ద్వారా రాష్ట్రంలోని రైతుమిత్రులందరూ ఈ స్ఫూర్తిని స్వీకరిస్తారని ఆశిస్తున్నాము.**


## నవీన సాంకేతికతకు రైతుల నీరాజనం




ఖమ్మం జిల్లాలో 30 మంది రైతులు మిరప పంటను నోవా మల్చింగ్ మరియు బిందు సేద్యంతో ఇప్పటికే సాగుకు ఉపక్రమించారు. కలుపు నివారణ, భూమిలో తేమను కాపాడడం, మల్చ్ రక్షణ ఉండడంతో వేళ్ళు బలంగా చొచ్చుకుపోవడం, మల్చ్ లేకుండా సాగుచేసే పంటతో పోలిస్తే మొక్క బలిష్టత, పూత, కాత, చీడపీడలు తక్కువగా ఉండడం ఈ వినూత్న పంటలో కనిపిస్తున్నదని అభ్యుదయ రైతు, న్యాయవాది బత్తుల బసవపున్నయ్య తెలిపారు. ముదిగొండ మండలం, వనం వారి కృష్ణాపురంలో ప్రముఖ వ్యవసాయ కుటుంబంలో జన్మించిన బసవపున్నయ్య సోదరులు, ఆదినారాయణ, నర్సింహారావు యువతరం రైతులకు ప్రతీకగా కొత్తను ఆహ్వానించే స్వభావం కలిగిన వారు. వత్సవాయి మండలం మక్కపేట గ్రామంలో నోవా అగ్రిటెక్ కంపెనీ అభివృద్ధి, పరిశోధనా క్షేత్రాన్ని సందర్శించిన సందర్భంలోనే మల్చితో సాగుకు బసవపున్నయ్య నిర్ణయం తీసుకున్నారు. హుటాహుటిన ఈ వినూత్న వ్యవసాయ ప్రక్రియకు శ్రీకారం చుట్టి సంచలనం కలిగించారు. ప్రస్తుతం ఏపుగా ఎదిగిన మిరప పైరు నోవా వైజ్ఞానిక, మార్కెటింగ్ సిబ్బంది పర్యవేక్షణలో సేంద్రియ, బయో మందుల వినియోగంతో రసాయన అవశేష రహిత, ఎగుమతి ప్రమాణాలకు అనుగుణంగా దిగుబడులు సాధించేందుకు సిద్ధమౌతున్నది. పై పాటు ఖర్చులు తగ్గడం, బెడ్ల నిర్మాణంతో నేల ఎప్పుడూ గుల్లబారి ఉండడంతో బెట్టకు గురికాకపోవడం అతి వృష్టి పరిస్థితులు ఏర్పడినప్పుడు మొక్క వేళ్ళకు రక్షణగా తడిని మొక్క దరి చేరనీయకుండా మల్చి రక్షణ కవచంగా పనిచేయడం వంటి ఫలితాలను రైతులు స్వయంగా చూడడం విశేషమని బసవపున్నయ్య తెలిపారు.

**– బత్తుల బసవపున్నయ్య, న్యాయవాది, వనంవారి కృష్ణాపురం, ముదిగొండ మండలం, ఖమ్మం జిల్లా, ఫోన్ : 9393789699**

## మల్చింగ్ పట్ల తోటి రైతుల ఆసక్తి





ఖమ్మం జిల్లాలోని ముదిగొండ మండలం బాణాపురం రైతులు శతాబ్దాలుగా మిర్చి పంటలో ఆరితేరిన వారు. టి.వి ఛానళ్ళలో మల్చిపరచిన టమాటాల సాగును గమనించిన ముగ్గురు రైతులు దానిని మిర్చి పంటలో ప్రయోగాత్మకంగా చేసి చూడాలని తపన పడ్డారు. నోవా అగ్రిటెక్ కంపెనీ వారికి అండగా నిలచింది. ప్రస్తుతం మోకాలి ఎత్తున మల్చిపరచిన బెడ్లపై పూత, కాతతో మిర్చి పంట సమీప గ్రామాలలోని రైతులను ఆకట్టుకుంటుంది. నోవా కంపెనీ సాంకేతిక పరిజ్ఞానాన్ని అండగా ఎంచుకుని పోట్ల మాధవరావు, ఆళ్ల సత్యన్నారాయణ, నెల్లూరి సీతయ్య అనే ముగ్గురు రైతులు ఈ నూతన ఆవిష్కరణకు శ్రీకారం చుట్టారు. వైవిధ్య భరితమైన వాతావరణ పరిస్థితులలో సస్య రక్షణ యాజమాన్యం, మెరుగైన నీటి యాజమాన్యం వలన ఫలితాలు లభిస్తున్నాయని ఈ రైతులు అభిప్రాయం వ్యక్తం చేశారు. వినూత్న ప్రక్రియలకు నిలయమైన ఖమ్మం జిల్లా రైతులు మల్చి షీటుతో మిరపసాగు పట్ల ఆసక్తి కనబరుస్తున్నారని ఇక భవిష్యత్‌లో నోవా అగ్రిటెక్ కంపెనీ మరింత శ్రద్ధతో అభివృద్ధి-పరిశోధనా రంగాలలో ముందుకు వెళ్ళాలని ఆ రైతులు ఆకాంక్షించారు.

**– పోట్ల మాధవరావు, బాణాపురం గ్రామం, ముదిగొండ మండలం, ఖమ్మం జిల్లా, ఫోన్ : 9490556408**

## ముందుగానే దిగుబడులు



జిల్లాల్లోని చింతకాని మండలంలో అనాదిగా మిరపసాగులో రైతులు పండిపోయారు. ఈ సాగులో కష్ట నష్టాలతో మమేకమైన ఈ మండల రైతాంగం ఇప్పుడు మార్పు దిశగా పయనిస్తున్నారు. నర్సింహాపురం గ్రామం మిరపసాగుకు పెట్టిందిపేరు. ఈ గ్రామంలో నన్నక కృష్ణమూర్తి అనే అభ్యుదయ రైతు 10 ఎకరాల విస్తీర్ణంలో డ్రిప్ అనుసంధానిత మల్చింగ్ సహాయంతో మిరప పంటను నాటారు. ప్రస్తుతం ఈ పైరు అత్యంత తేటగానూ, తేజస్సుతోనూ పెరుగుతుందని, అద్భుతమైన ఫలితాలను అందించే దిశగా పంట దినదినాభివృద్ధి చెందుతుందని రైతు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సాంప్రదాయ సాగు కంటే ఒక నెల ముందుగానే దిగుబడులు ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. నోవా బయో ఉత్పత్తుల అసాధారణ ఫలితాలతో మునుపెన్నడూ లేని నాణ్యమైన అధిక దిగుబడులు పొందనున్నట్లు తెలిపారు.

**– నన్నక కృష్ణమూర్తి,** సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు, నర్సింహాపురం, చింతకాని (మం), ఖమ్మం జిల్లా, ఫోన్ : 90102 72240

## కలుపు నుండి విముక్తి



కృష్ణాజిల్లా, విస్సన్నపేట మండలం, కొర్లమండ గ్రామానికి చెందిన ముత్తినేని సుబ్బారావు ఒక ఎకరం భూమిలో గతంలో కూరగాయలు సాగు చేసేవారు. ప్రస్తుతం జహీరాబాద్‌లో నోవాఅగ్రిటెక్ వారి ఆదర్శ వ్యవసాయ క్షేత్రాన్ని, దానిలో మిరప సాగు పద్ధతులను తెలుసుకుని ఈ ఆధునిక వ్యవసాయ బాట పట్టారు. తన పొలంలో కూరగాయల పంటలను సాగు చేస్తున్న సమయంలో తుంగ జాతి కలుపు బెడద హెచ్చుగా ఉండేదని, మల్చింగ్‌తో అనుసంధానమైన డ్రిప్‌ను వినియోగించడం వలన మొత్తం పొలంలో అక్కడక్కడా కొద్దిచోట్ల మాత్రమే మొక్క మొదళ్ళలో తుంగ కనిపించిందని, ఇక ఇతర జాతుల గడ్డి లేక కలుపు మొక్కలు అసలు లేవని, కలుపు మొక్కలతో పోటీలేకపోవడంతో మొక్క దినదినాభివృద్ధి చెందుతుందని తెలిపారు. సేంద్రియ పద్ధతిలో, పశువుల ఎరువు ప్రారంభంలో వినియోగించానని, ప్రస్తుతం పురుగుల ప్రభావం అంతగా కనిపించడం లేదని వివరించారు. రసాయన అవశేషరహిత మిరప దిగుబడుల సాధనలో భాగంగా నోవా సేంద్రియ మరియు బయోఉత్పత్తులు, సూక్ష్మపోషకాల వినియోగం వలన సత్ఫలిస్తున్నాయని సుబ్బారావు నమ్మకం వ్యక్తం చేశారు.

**ముత్తినేని సుబ్బారావు,** విస్సన్నపేట మండలం, కొర్లమండ గ్రామం, కృష్ణాజిల్లా, ఫోన్ : 9490333307

## క్రీడా శాస్త్రవేత్తల ప్రశంస




నోవా అగ్రిటెక్ ప్రై. లిమిటెడ్ ప్రయోగాత్మకంగా చేపట్టిన ఆధునిక మిరప సాగు పరిశోధన – అభివృద్ధి – ప్రదర్శన క్షేత్రాన్ని అక్టోబరు 30వ తేదీన "CRIDA"కు చెందిన శాస్త్రవేత్తలు శ్రీకృష్ణ నేతృత్వంలో సందర్శించారు. మెట్ట ప్రాంతాలలో, సరైన నీటి సౌకర్యాలు లేని చోట్ల, పరిమిత నీటి యాజమాన్య పద్ధతిలో మల్చితో కూడిన బిందు సేద్యాన్ని ప్రోత్సహిస్తున్న క్రీడా సంస్థ ఈ క్షేత్రం పట్ల ప్రత్యేక ఆసక్తిని ప్రదర్శించి, రైతులను బృందాలుగా తీసుకువస్తున్నది. జహీరాబాద్ సమీపంలోని ఈ క్షేత్ర ప్రదర్శనకు కరీంనగర్ జిల్లా నుండి పెద్దఎత్తున రైతులు తరలివచ్చారు. ఈ క్షేత్రంలో మిరప సాగు వైవిద్యాన్ని గురించి శాస్త్రవేత్తలు పరిశీలించి సంతృప్తికరమైన అభిప్రాయానికి వచ్చారు. ఈ సందర్భంగా నోవా రైతు సేవా కేంద్రం నిపుణులు మరియు రైతు శాస్త్రవేత్తలు ఇక్కడ అమలవుతున్న పద్ధతులను గురించి వివరించారు. ముఖ్యంగా మిరప సాగులో ఇంతకాలం ఎదుర్కొంటున్న అనేక సస్యరక్షణ సమస్యలు, నీటి వినియోగ సమస్యలకు జవాబులు లభించినట్లు రైతులు భావించారు. వచ్చే సీజన్‌లో తాము కూడా కనీసం ఒక ఎకరా పొలంలోనైనా మల్చింగ్‌తో కూడిన బిందు సేద్య పద్ధతులను అమలు చేస్తామని వెల్లడించారు. మల్చింగ్ వలన కలిగే ఉపయోగాలను నోవా ప్రతినిధులు రైతులకు ప్రత్యేకంగా వివరించారు.



# మిరప నాణ్యతను కాపాడుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

బి.సి. వెంకటేశ్వరరావు, సహాయ వ్యవసాయ సంచాలకులు, రైతు శిక్షణా కేంద్రం, ఖమ్మం

మిరప వినియోగం, ఉత్పత్తి మరియు ఎగుమతుల్లో మనదేశం ప్రపంచంలో అగ్రస్థానంలో ఉంది. ముఖ్యంగా మిరపను కాయల రూపంలో, ముక్కలుగా, పొడిగానూ, రంగులుగా ఘాటు కలిగి ఓలియోరెసిన్‌ల రూపంలోనూ ఎగుమతి చేస్తూ విలువైన విదేశీమారక ద్రవ్యాన్ని సంపాదిస్తున్నాము. భారతదేశం నుండి మిరప ఎగుమతులు ముఖ్యంగా శ్రీలంక, అమెరికా, కెనడా, సౌదీ అరేబియా, సింగపూర్, మలేసియా, జర్మనీ మరియు ఇంగ్లాండ్ దేశాలకు జరుగుచున్నవి.

మన జిల్లాలో సుమారు 50-60 వేల ఎకరాల్లో మిరపను సాగు చేస్తున్నారు. కావున రైతులు మిరప నాణ్యతను పెంపొందించుటకు కావలసిన జాగ్రత్తలు తీసుకుని ఎగుమతులను అధికం చేసి దేశ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి దోహదపడాలి.

**పంట కోతకు ముందు ఆచరించు పనులు :**

★ కీటకాలు, తెగుళ్ళు సోకని విత్తనాన్ని మాత్రమే విత్తనంగా వాడాలి.

★ విత్తన శుద్ధి చేసుకోవాలి.

★ ఒకవేళ పంటకు కీటకాలు ఆశించితే రసాయనిక సస్యరక్షణ మందులు ఎక్కువగా ఉపయోగించే బదులు జీవ సంబంధిత సస్యరక్షకాలను వాడడం మేలు.

★ మిరప సాగులో సేంద్రియ ఎరువులను తప్పనిసరిగా వాడాలి.

**కాయకోత ముఖ్యమైన విషయాలు :**

★ మిరపకాయలు పండిన వెంటనే కోయాలి. పండిన తరువాత కాయలు ఎక్కువ కాలం చెట్టుమీద ఎండితే కాయలు ముడతపడి సరైన ఘాటు, రంగు కలిగి ఉండవు.

★ పండు కాయలను కోసేముందు పురుగు మందులను పిచికారి చేయరాదు.

★ క్వినాల్‌ఫాస్, డైకోఫాల్, ఇథియాన్ మందుల అవశేషాలు ఎగుమతికి నిర్దేశించిన ఎండుమిర్చిపై ఉన్నట్లు గమనించారు. ఇవి నిషేదిత పురుగు మందులు కావున ఎక్కువగా వాడరాదు.

**పంట కోత తరువాత తీసుకోవలసిన జాగ్రత్తలు :**

★ కోత కోసిన కాయలను 2-3 రోజులు నీడలో లేదా గదులలో కుప్పలుగా పోసి ఉంచితే సరైన రంగు అభివృద్ధి చెందుతుంది.

★ తరువాత కాయలను శుభ్రమైన సిమెంటు గచ్చు లేదా పాలిథీన్ పట్టాల మీద గాని ఎండబెట్టాలి.

★ ఎండబెట్టేటప్పుడు ఏ విధమైన పదార్థాలు (దుమ్ము, ధూళి, కోళ్ళు, కుక్కలు, ఇతర పెంపుడు జంతువుల వ్యర్థపదార్థాలు) బయట నుండి కాయలతో కలవకుండా జాగ్రత్తపడాలి.

★ కాయలను పలుచగా ఆరబోసి అప్పుడప్పుడు తిరగ కలపాలి.

★ రాత్రిపూట కాయలను కుప్పలుగా చేసి శుభ్రమైన గోతాలలో కప్పాలి.

★ కాయలు బాగా ఎండకపోయినట్లయితే రంగును, మెరుగును, ఘాటును త్వరగా కోల్పోతాయి. అఫ్లోటాక్సిన్ అనే విషపూరితాలు విడుదలవుతాయి.

★ కాయలను 10-12 శాతం తేమ ఉండేటట్లు ఎండబెట్టాలి.

★ ఏ విధమైన రంగు పదార్థాలను మిరపకాయలకు కలుపరాదు.

★ మిరపకాయలను నిల్వ ఉంచే ముందు తాలుకాయలను, మచ్చల కాయలను వేరుచేసి నిల్వ ఉంచాలి.

★ ఎండిన కాయలను శుభ్రమైన గోనె సంచులలో తేమ దరి చేరకుండా ఎత్తైన ప్రదేశాలలో నిల్వ చేయాలి.

★ నిల్వ చేసిన గదులలోనికి పురుగులు, ఎలుకలు, ఇతర జంతువులు వెళ్ళకుండా చూసుకోవాలి.

★ కోల్డ్‌స్టోరేజ్ సదుపాయం ఉంటే కాయ రంగు, నాణ్యత చెడిపోకుండా 8-10 నెలల వరకు నిల్వచేసుకోవచ్చు.

★ అకాల వర్షాలకు గురికాకుండా, మంచు బారిన పడకుండా, రంగు కోల్పోకుండా ఆధునిక డ్రయ్యర్లలో గాని లేదా టొబాకో బారన్‌లలో గాని ఎండబెట్టి నాణ్యమైన మిరపకాయలను పొందవచ్చు.



# కృశించిన మిరపకు నోవా మందులు ప్రాణం పోశాయి

## ప్రకాశం జిల్లా సూరేపల్లి రైతు జక్కంపూడి వీరాంజనేయులు

ప్రకాశం జిల్లా, కంభం మండలం సూరేపల్లి గ్రామం. దశాబ్దాలుగా ఇక్కడి రైతులు మిర్చి సాగులో ఆరితేరారు. అయితే ఎక్కువ పెట్టుబడితో, ఎక్కువ కూలీల అవసరంతో, రోజురోజుకూ పెరిగిపోతున్న సస్య సమస్యలతో ఒక ప్రక్క మార్కెట్ ఎగుడు దిగుడులు మరో ప్రక్క రైతులను క్రుంగదీస్తున్నాయి. అయితే ప్రపంచ వ్యాప్తంగా ఎండుమిర్చి, పచ్చిమిర్చి, కారం, ఔషధ గుణాలు, శాంతి భద్రతల అదుపునకు వినియోగించే ఓలేరెజిన్ వంటి ఉపఉత్పత్తుల వలన రోజురోజుకూ దీని డిమాండ్ పెరుగుతుండడంతో ఏదో ఒక రోజు తమకు కలిసి వస్తుందనే ఆశతో రైతులు ఎన్ని కష్టాలెదురైనా మిరప సాగును వదలుకోవడం లేదు. ఇటువంటి అభిప్రాయమే ఉన్న సూరేపల్లి గ్రామానికి చెందిన జక్కంపూడి వీరాంజనేయులు మంచి పట్టుదల గల అభ్యుదయ రైతు. మిరపతో పాటు శనగ పంటను పంట మార్పిడి విధానం ద్వారా సాగు చేస్తుంటారు. గత సంవత్సరం తీవ్రమైన పురుగులు, తెగుళ్ళ బెడదను నివారించేందుకు అనేక బహుళజాతి కంపెనీల మందులను వినియోగించినా కూడా పంటదక్కే పరిస్థితి లేకపోవడం పూర్తిగా నిరాశకు గురిచేసింది. వేసిన ఏడెకరాలలో ఒక ఎకరం పూర్తిగా చీడపట్టిపోయింది. మిగిలిన ఆరెకరాలలో 105 క్వింటాళ్ళ కనీస దిగుబడులతో సరిపెట్టుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. ఇక అంతటితో సరిపెట్టుకుని రానున్న భారీ నష్టాలకు కలత చెంది ఉన్న సమయంలో జిల్లాలోని మరో ప్రాంతంలో ఉన్న రైతులిచ్చిన సమాచారంతో **నోవా అగ్రిటెక్** కంపెనీ వారి **మిత్ర**ను వినియోగించి చూశారు. కృశించిపోతున్న మిరప మొక్కలు తిరిగి చిగురించడం ప్రారంభించడాన్ని చూసి దశల వారీగా **స్నైపర్, పినాకిల్,** ***తారక్,*** **కిన్నోవా, సంజీవని, జెట్‌ఫ్లవర్** మందులను వినియోగించగా మరో 95 క్వింటాళ్ళ దిగుబడి లభించడంతో రైతు తనకు రక్షణ లభించిందని ఆనందంతో తెలిపారు.

ఈ సంవత్సరం అగ్రిక్లినిక్ ప్రతినిధులు ఈ రైతు పొలాన్ని పరిశీలించడానికి వెళ్ళినప్పుడు తోటను చూసి సంభ్రమాశ్చర్యాలకు గురికావడం వారి వంతైంది. రైతు ఆంజనేయులు భుజాల వరకు మొక్కలు ఏపుగా ఎదిగి ఉండడం, కొమ్మలు, రెమ్మలు, పూత, కాత బరువుతో మొక్క ఒక ప్రక్కకు వాలి ఉండడం గమనించారు. ఇంతటి అద్భుతానికి కారణమేమని రైతును ప్రశ్నించగా గత సంవత్సరం అనుభవంతో తాను ప్రణాళికాబద్ధంగా **స్నైపర్, కిన్నోవా** నూతనంగా నోవా వారు పరిచయం చేసిన **పంచామృత్,** ***తారక్,*** **సంజీవని, జెట్‌ఫ్లవర్**లతో పాటు **టెర్మినేటర్**లను ప్రణాళికా బద్ధంగా వినియోగించి పంటను ఈ స్థితికి తీసుకురాగలిగానని, ప్రస్తుతం వేసిన 7 ఎకరాలలో ఎకరాకు 30–35 క్వింటాళ్ళు దిగుబడి నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు. రసాయన పురుగు మందులు వినియోగించక పోవడంతో, ఉత్పత్తిలో వాటి అవశేషాలు కనిపించవని పంట చూసిన వారు చాలా మంది తనను అభినందిస్తున్నారని, మార్కెట్‌లో తన ఉత్పత్తికి మంచి ధర కూడా పలికే అవకాశమున్నదని తోటి రైతులు అంటున్నారని ఆంజనేయులు వివరించారు.

వీరాంజనేయులు తనకున్న మరో 13 ఎకరాలలో సాగు చేస్తున్న శనగ పంటకు కూడా **నోవా** వారి బయో ఉత్పత్తులనే వినియోగిస్తున్నారు. **టెర్మినేటర్ గోల్డు, స్వర్ణ. ఎన్–కౌంటర్** ప్లస్ మందులు పంట ఎదుగుదలకు, పూత బాగా వచ్చేందుకు, చీడ పీడల నివారణకు అద్భుతంగా తోడ్పడుతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు.

**రైతు వివరాలకు :**

**జక్కంపూడి వీరాంజనేయులు,**

సూరేపల్లి గ్రామం, కంభం మండలం, ప్రకాశం జిల్లా.

ఫోన్ : 9963669386

– అగ్రిక్లినిక్ డెస్క్



# రబీలో ధనియాల సాగు - సూచనలు

డా॥సి.హెచ్ శ్రీలతావాణి, డా॥. పి కిషోర్ వర్మ, కె. గోపాలకృష్ణమూర్తి

**ఆం**ధ్రప్రదేశ్‌లో పండించే విత్తన సుగంధ ద్రవ్య పంటలలో ధనియాలు ముఖ్యమైనది. ఈ పంట మన రాష్ట్రంలో సుమారు లక్ష హెక్టార్లలో సాగు చేయబడుతూ 27 వేల టన్నుల ఉత్పత్తిని ఇస్తుంది. రాష్ట్రంలో అన్ని జిల్లాలలోనూ ధనియాల పంట సాగు చేయబడుతుంది.

**ఉపయోగాలు :**

1. నిత్యం వంటల్లో రుచి, వాసన కోసం వాడతారు.
2. సలాడ్‌గా కూడా ఉపయోగిస్తారు.
3. ధనియాలు రసాన్ని షర్బత్తులలోను, ఔషధాలలోనూ, ఆయుర్వేద మందులలోనూ వాడుతున్నాము.
4. ధనియాల నుండి తీసిన నూనెలను పరిమళ నూనెల్లో వాడతారు.
5. ధనియాలలో ఉండే కొన్ని ఈ రకాల ఉత్పత్తులు కాలేయం నుండి విడుదలయ్యే బైలు ఎంజైము రక్తంలోని కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి తోడ్పడుతుంది.
6. ధనియాల రసాన్ని పసుపుతో కలిపి మొటిమల నివారణకు వాడవచ్చు.
7. ఇది యాంటి బ్యాక్టీరియల్ గుణాన్ని కలిగి ఉంటాయి.

**ధనియాల పోషక విలువలు (100 గ్రా. ధనియాలలో) :**

| | | |
|---|---|---|
| శక్తి | - | 23 కి. క్యాలరీలు |
| పిండి పదార్థాలు | - | 4 గ్రా. |
| పీచు | - | 3 గ్రా. |
| క్రొవ్వు | - | 0.5 గ్రా. |
| ప్రొటీన్ | - | 2 గ్రా. |
| విటమిన్-ఎ | - | 37 మైక్రో గ్రా. |
| విటమిన్-సి | - | 27 మి.గ్రా. |

**అనువైన వాతావరణం :**

చల్లని వాతావరణంతో పాటు, రాత్రి ఉష్ణోగ్రతలు తక్కువగా తగినంత మంచు అవసరం. అందువల్లనే ఈ పంటను రబీలో సాగు చేస్తున్నాము.

**నేలలు :**

వర్షాధారం క్రింద సాగు చేయడానికి తేమను ఎక్కువ నిల్వ చేసుకోగల్గి మురుగు నీరు పోయే వసతి గల నల్ల రేగడి భూములు చాలా అనుకూలం. ఆమ్ల, క్షార గుణాలు ఉన్న భూములు, లోతట్టు భూములు ఈ పంట సాగుకు పనికి రావు.

**విత్తేకాలం :**

అక్టోబరు 15 నవంబరు 15 వరకు నీటి సదుపాయం ఉన్న చోట నవంబరు నెలాఖరు వరకు విత్తుకోవచ్చు. అక్టోబరుకు ముందే నాటినట్లయితే మొలకశాతం తగ్గుతుంది. నవంబరు తరువాత నాటితే తెగుళ్ళ ఉధృతి పెరుగుతుంది.

**అనువైన రకాలు :**

సింధు, సాధన, స్వాతి, సుధ.

**నేల తయారీ, విత్తుట :**

మెత్తటి పదును వచ్చే వరకు భూమిని 3-4 సార్లు దున్నాలి. సరిగా దుక్కి చేయకుండా విత్తితే మొలకశాతం బాగా తగ్గే అవకాశం ఉంది. ఆఖరి దుక్కిలో ఎకరాకు 4 టన్నుల పశువుల ఎరువు వేయాలి. ఎకరాకు 4-6 కిలోల విత్తనం వాడుకోవాలి. కిలో విత్తనానికి 2-5 గ్రా. మాంకోజెబ్‌తో గానీ, 1 గ్రా. కార్బండాజిమ్‌తో గాని విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి. విత్తనాన్ని సాలుకు సాలుకు మధ్య 30 సెం.మీ మొక్కల మధ్య 10 సెం.మీ దూరం ఉండేటట్లు 4 సెం.మీ లోతులో





గొర్రుతో విత్తుకోవాలి. విత్తిన 8వ రోజు మొలక ప్రారంభం అవుతుంది. 12-14 రోజులకు మొక్క పైకి కనబడుతుంది. విత్తనాలను బద్దలు చేసి విత్తడం వలన విత్తనం ఆదా అవడమేకాకుండా మొలక కూడా తొందరగా వస్తుంది. విత్తే ముందు 5-6 గం॥ నానబెట్టి ఆరిన తరువాత విత్తినట్లయితే మొలక త్వరగా వస్తుంది. విత్తేముందు అజోస్పైరిల్లం ఎకరాకు 600 గ్రా. చొప్పున మోతాదు విత్తనానికి కలిపి శుద్ధి చేసినట్లయితే దిగుబడి 10-15 శాతం వరకు పెరుగుతుంది. బయోఫెర్టిలైజర్ మరియు శిలీంధ్ర నాశినులతో విత్తన శుద్ధి చేయవలసినప్పుడు శిలీంధ్ర నాశనితో రెండు - మూడు రోజుల ముందు విత్తన శుద్ధి చేయాలి. బయోఫెర్టిలైజర్‌తో మాత్రం విత్తే ముందు విత్తన శుద్ధి చేయాలి.

**ఎరువులు :**

ఎకరాకు 25 కిలోల యూరియా, 75 కిలోల సూపర్‌ఫాస్ఫేట్, 15 కిలోల మ్యూరేట్‌ఆఫ్ పొటాష్ ఆఖరి దుక్కిలో వేయాలి. విత్తిన 30 రోజులకు 15 కిలోల యూరియా, 10 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ పై పాటుగా వేసి మంచి దిగుబడులు పొందవచ్చు.

**అంతర కృషి :**

విత్తిన తరువాత 6-7 రోజలకు తేలికగా గుంటక తోలాలి. మొలక శాతం ఎక్కువగా ఉండి, మొక్కల సాంద్రత ఎక్కువ అయినట్లయితే అధికంగా ఉన్న మొక్కలు తీసివేయాలి. పైరు తొలిదశలో పెరుగుదల తక్కువగా ఉంటుంది. కాబట్టి కలుపు బెడద ఎక్కువగా ఉంటుంది. కలుపు నిర్మూలనకు ఎకరానికి పెండిమిథాలిన్ 1 లీటరు లేక అలాక్లోర్ 1.6 లీటర్లు, 200 లీ॥ నీటితో కలిపి విత్తనం వేసిన వెంటనే నేలంతా తడిసేలా పిచికారి చేయాలి. కలుపు మందు స్ప్రే చేసే ముందు నేలలో తేమ ఉండాలి. పైరు తొలిదశలో (40 రోజుల్లో) 2-3 సార్లు గొర్రుతో అంతర కృషి చేయాలి.

**సస్య రక్షణ :**

* ధనియాలను ముఖ్యంగా రసం పీల్చే పురుగులు, లద్దె పురుగులు ఆశిస్తాయి. పేనుబంక ఆకులు పూత నుండి రసాన్ని పీల్చి గింజలు ఏర్పడకుండా చేస్తాయి. దీని నివారణకు లీటరు నీటిలో 1.6 మి.లీ మోనోక్రోటోఫాస్ లేదా మిథైల్ డెమిటాన్ 2.0 మి.లీ, లేదా డైమిథోయేట్ 2 మి.లీ కలిపి పిచికారి చేయాలి.
* ఎర్రనల్లి పంటను ఆశించినట్లయితే నీటిలో కరిగే గంధకం పొడిగాని, డైకోఫాల్ అరుకు మందులు గాని పిచికారి చేసి నివారించాలి.
* ఆకులపై లద్దె పురుగులు, ఆకు తొలిచే పురుగులు ఆశిస్తే మోనోక్రోటోఫాస్ గాని క్వినాల్‌ఫాస్ గాని పిచికారి చేసి నివారణ చేయవచ్చు.
* బూడిద తెగులు ఆశించినట్లయితే నీటిలో కరిగే గంధకం పొడి గాని కార్బండిజమ్ 1 గ్రా. లీటరు నీటికి కలిపి గాని పిచికారి చేయాలి.
* గింజ నలుపు తిరగడాన్ని గమనించినట్లయితే మాంకోజెబ్ 3 గ్రా. లీటరు నీటికి కలిపి పూత నుండి గింజ పట్టే దశలలో 2 సార్లు పిచికారి చేయాలి.

**కోత :**



పైరు రకాన్ని బట్టి 40-45 రోజులకు పూత మొదలై, 80-100 రోజలకు కోతకు వస్తుంది. మొక్కలపై 60 శాతం గింజలు పక్వానికి వచ్చి గింజలు పసుపు రంగులోనికి మారినప్పుడు కోత కోయాలి. తరువాత 2-3 రోజులు పొలంలోనే ఆరనిచ్చి నూర్చుకోవాలి. ధనియాలు 7-10 రోజలు సాయంత్రం ఎండలో ఆరబెట్టాలి. అలా చేసినట్లయితే మంచి రంగు, సువాసన అభివృద్ధి చెందుతాయి. మిట్ట మధ్యాహ్నం ఎండలో ఆరబెడితే గింజ బరువు, నాణ్యత తగ్గుతాయి. గింజలలో తేమ శాతం ఎక్కువ ఉంటే బూజు తెగులు ఆశిస్తుంది. 10 శాతం కంటే ఎక్కువ తేమ లేకుండా ఆరబెట్టాలి. గింజలను విత్తనంగా నిల్వ ఉంచినట్లయితే సంచులలో మలాథియాన్ చల్లడం, విత్తనం అప్పుడప్పుడు ఆరబెట్టడం ద్వారా నిల్వలో ఆశించే పురుగుల నుండి రక్షించుకోవచ్చు.



# బాసుమతి సాగులో ముందడుగు వేస్తున్న కృష్ణా రైతులు

పి.యస్.ఆర్. దాస్, కిసాన్ సర్వీస్ ఆర్గనైజేషన్, ప్రధాన కార్యదర్శి, కృష్ణాజిల్లా, ఫోన్ : 9491586690

**వరి పంటకు పుట్టిల్లు దక్షిణ బారతదేశం "మన ప్రధాన ఆహారం వరి బియ్యం. వరి పండించడంలో మన రాష్ట్రం అగ్రస్థానంలో ఉంది. కర్నాటక, కేరళ, తమిళనాడు రాష్ట్రాలకు మనం బియ్యం పంపించే వాళ్ళం. ఇప్పుడా పరిస్థితి లేదు. ప్రతి రాష్ట్రమూ వరి పంటలో స్వయం సమృద్ధమైనాయి. ప్రకృతి వైపరిత్యాలు వచ్చినప్పటికీ గత రెండు సంవత్సరాల నుండి వరి పంట పుష్కలంగా పండింది. ప్రభుత్వ, ప్రవేటు గిడ్డంగులు నిండిపోయి ఉన్నాయి. ఇప్పుడు మనరాష్ట్రంలో కోటి ఎకరాల సాగు భూమి ఉన్నదని ప్రభుత్వం చెప్పుతున్న దానిలో అత్యధికంగా వరి పండిస్తున్నారు. "ఏ" గ్రేడ్ "బి" గ్రేడ్ అని పండిస్తున్న ధాన్యపు రకాలన్నీ దాదాపు ముతకరకాలే!**

ఆహారపుటలవాట్లు మారాయి! వరి బియ్యం వాడకం తగ్గింది. ఉదయం లేవగానే ఇంటిల్లపాది చద్దన్నం, ఆవకాయ, నెయ్యి పెరుగుతో అన్నం తిని కాయకష్టం చేసేవారు. అప్పట్లో ఆరునెలలకు ఒక పంట పండేది. గృహావసరాలకు సరిపోయేది. రోకళ్ళతో ధాన్యం దంచుకుని తినేవారు. వ్యవసాయశాస్త్ర విజ్ఞానం పెరిగింది. 90 రోజులకు పండే వరి రకాలున్నాయి. ఎకరానికి 75 కిలోల బస్తాలు, 30–40 బస్తాలు పండుతున్నవి. జనాభా పెరిగినా అవసరాలకు మించి వరి పండుతున్నది. రైతులకు పెట్టుబడి ఖర్చు పెరిగింది. ఆహార కొరత లేకుండా చూసే బాధ్యత ఉన్న ప్రభుత్వాలు పండించండి! అధిక దిగుబడులు సాధించండి. అనడమే కాని తాను సేకరించే ధాన్యానికైనా గిట్టుబాటు ధర ఇవ్వదు. విలువ ఆధారిత ఉత్పత్తుల వైపు రైతులను మళ్ళించడం, రూపాయకు కిలో బియ్యం లాంటి పథకాలకు ప్రాణం పోసి వరి పండిస్తున్న రైతుల మెడకు ఉరేస్తున్నది. పనికి ఆహార పథకాన్ని తొలగించి, గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా డబ్బు పంపిణీ చేస్తున్నది. ఈ డబ్బుతో మహదానందంగా నాజూకు బియ్యం కొనుక్కుంటున్నారు. బాసుమతి బియ్యంతో చేసిన బిర్యాని తింటున్నారు.

## కృష్ణాజిల్లాలో పూసాబాసుమతి 1121 వరి సాగు




1. పూసా బాసుమతి 1121 వరి రకం మన కృష్ణాజిల్లాలో 2010–2011 ఖరీఫ్ సీజన్‌లో 40 ఎకరాలలో ప్రయోగాత్మకంగా మొదటిసారి సాగుచేయబడింది. కర్ణాటక రాష్ట్రంలో రాయచూర్ ప్రాంతంలో పెద్ద ఎత్తున ఈ రకాన్ని పండిస్తూ మిల్లింగ్ కూడా చేస్తున్న కె.వి కృష్ణారావు గారు కృష్ణాజిల్లాలో ప్రయోగాత్మకంగా ఎకరానికి 15 కిలోల విత్తనాన్ని ఉచితంగా ఇచ్చి ప్రోత్సహించారు.

ఆ సీజన్‌లో వర్షాలు అధికంగా కురవడం, సూర్యరశ్మి రోజులు తక్కువగా ఉన్నప్పటికీ 20-25 బస్తాలు (75 కి.) దిగుబడి వచ్చింది.

2. ఈ ధాన్యం కొనడానికి గుడివాడ-పామర్రు రోడ్డులో చినఎరుకపాడు గ్రామ పరిధిలోని కామధేను రైస్‌మిల్లు (9440139004) వారు చేసిన వాగ్దానం ప్రకారం ఖరీఫ్ సాగులో పండిన పంటకు బస్తాకు రూ.1200/-లు ఆ తరువాత, దాళ్వా సాగులో 150 ఎకరాల్లో పండిన పంటకు బస్తాకు రూ. 1000/-లు ఇవ్వడం (మిల్లుకు చేర) జరిగింది. దాళ్వాలో ఎకరాకు 30 బస్తాల దిగుబడి వచ్చింది.
3. ఇప్పుడు 2011-2012 ఖరీఫ్ సీజనులో కృష్ణాజిల్లాలో 250 ఎకరాలలోనూ 12 ఎకరాల్లో ప.గో.జిల్లా పెదపాడు గ్రామంలోనూ సాగుచేయబడింది. జవహర్‌లాల్‌నెహ్రూ కృషి విశ్వవిద్యాలయం, జబల్పూర్ నుండి విత్తనం సమకూర్చడం జరిగింది.

## కృష్ణా జిల్లాలో సాగులో ఉన్న గ్రామాలు

| | |
|---|---|
| ఆగిరిపల్లి మండలం | శోభనాపురం, చిన్న ఆగిరిపల్లి, న్యూగుంటుపల్లి, ఈదర |
| ఇబ్రహీంపట్నం మండలం | ఈలప్రోలు |
| బాపులపాడు మండలం | తిప్పనగుంట |
| గుడివాడ రూరల్ మండలం | చిన ఎరుకపాడు |
| పెదపారుపూడి మండలం | నాగాపురం |
| పామర్రు మండలం | జమీగొల్వేపల్లి, నిమ్మకూరు |
| తోట్లవల్లూరు మండలం | గరికపర్రు |
| పమిడిముక్కల మండలం | కపిళేశ్వరపురం |
| చల్లపల్లి మండలం | మంగళాపురం |
| ఘంటసాల మండలం | చిన కళ్ళేపల్లి |
| పెడన మండలం | బల్లిపర్రు |
| బంటుమిల్లి మండలం | కొర్లపాడు, దావోజిపాలెం |

బల్లిపర్రు, కొర్లపాడు రైతులు చేకూరి భాస్కరరావు (9866848091), వీరమాచనేని రామ్మోహనరావు (9440103391) వెదజల్లే పద్ధతిలో 15 ఎకరాల్లో సాగు చేశారు. జమిగొల్వేపల్లి గ్రామంలో మాజీ యమ్.పి.టి.సి తుమ్మల లక్ష్మణరావుగారు మొత్తం 16 ఎకరాల్లో బాసుమతి సాగుచేశారు. ట్రాన్స్‌ప్లాంటర్ యంత్రాన్ని ఉపయోగించి లక్ష్మణరావు 6, కామధేను రైస్‌మిల్లు వారు 6 ఎకరాల్లోనూ నాట్లు వేశారు. ఏ పద్ధతిన సాగు చేసినా 120-125 రోజులకు కోతకు వస్తుంది.



4. సేంద్రియ పద్ధతితోను అతి తక్కువ రసాయనిక ఎరువులను ఉపయోగించి వెదజల్లి, నాట్లు, కోత యంత్రాలను ఉపయోగించి ఈ పంటను 10-15 వేల రూపాయల పెట్టుబడితో పండించవచ్చు. ఈ పంటకు మంచి విత్తనం సమకూర్చడానికి, మార్కెట్ అవకాశాలను గమనించడానికి కృష్ణాజిల్లాలో తుమ్మల లక్ష్మణరావు అధ్యక్షతన (9440138533) బాసుమతి గ్రోయర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేయబడింది. రాబోయే రబీ మరియు 2012-2013 ఖరీఫ్ సీజనుకు కృష్ణాజిల్లాలో వెయ్యి ఎకరాలలో ఈ పంటకు మంచి విత్తనాన్ని సమకూర్చడానికి అసోసియేషన్ ఏర్పాట్లు చేస్తుంది.
5. ఇంత వరకు ఉత్తర భారతదేశం రైతులే ఈ పంటను పండిస్తున్నారు. ఎప్పుడు కావాలంటే అప్పుడు బాసుమతి బియ్యాన్ని దేశ విదేశాలకు ఎగుమతి అవకాశాలను మిల్లర్లకు, వ్యాపారస్తులకు కేంద్రప్రభుత్వం కల్పించింది. దక్షిణ భారతదేశంలో మనం ఇంతవరకు పండిస్తున్న ఏ రకం ధాన్యానికైనా క్రేంద్ర ప్రభుత్వపు దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి మాత్రమే ఎగుమతి అవకాశాలుంటాయి. రాయచూర్ ప్రాంతంలోను, మన కృష్ణాజిల్లాలోను, పూసా బాసుమతి 1121 రకం బియ్యానికి ఉత్తరాది బాసుమతి లక్షణాలన్నీ సలక్షణంగా ఉన్నాయి. ★





# చిలకడ దుంప సాగు మెళైన యాజమాన్య పద్ధతులు

-డా॥ సి.హెచ్. శ్రీలతావాణి, డా॥ పి. కిషోర్‌వర్మ, కె. గోపాలకృష్ణమూర్తి

ఆంధ్ర రాష్ట్రంలో పండించే దుంప పంటల్లో చిలకడ దుంప చాలా ముఖ్యమైనది. తక్కువ కాల పరిమితిలో ఎక్కువ ఉత్పత్తిని ఇచ్చే మంచి పోషకాలు గల ఈ దుంపను కూరగాను, ఆకులను పశువుల దాణాగానూ మరియు ఆల్కహాల్ తయారీలోనూ వినియోగిస్తున్నారు. ఆంధ్ర రాష్ట్రంలో 3.215 ఎకరాల్లో 25-720 టన్నుల ఉత్పత్తితో పండించబడుతోంది. మన రాష్ట్రంలో విశాఖపట్నం, తూర్పుగోదావరి, గుంటూరు, నెల్లూరు కొన్ని తెలంగాణా ప్రాంతాలలో ఈ దుంప సాగు చేయబడుతుంది.

**ఉపయోగాలు :**

1. వీటి ఆహార విలువలు బంగాళాదుంప కంటే మెరుగైనవి.
2. కూరగాయగా వాడతారు.
3. ఆకులను ఆకు కూరగా తింటారు.
4. ఆకులలో కెరటిన్, మాంసకృత్తులు, విటమిన్-సి, భాస్వరం ఎక్కువగా ఉంటాయి.
5. ఈ దుంపలను స్టార్చ్, పెక్టిన్, ఆల్కహాల్ తయారీలో ముడి సరుకుగా వాడతారు.

**నేలలు :**

మురుగు నీటి పారుదల సౌకర్యం గల ఒండ్రు, ఇసుక, గరప నేలలు సాగుకు అనుకూలం. బంక మట్టి నేలల్లో దుంపలు సరిగా ఊరవు.

**వాతావరణం :**

ఇది ఉష్ణ మండల పంట. ఎక్కువగా సూర్యరశ్మి తాకుతూ చల్లని రాత్రులు పగటి సమయం తక్కువ. రాత్రి సమయం ఎక్కువ ఉండే కాలంలో దుంపలు బాగా వృద్ధి చెందుతాయి. నీడ ఎక్కువగా ఉండే దుంపలు సరిగా ఊరవు. ఈ పంట ఎక్కువ వర్షాలు తట్టుకోలేదు.

**రకాలు :**

సామ్రాట్, కిరణ్, యస్ 30/21 శ్రీనందిని, శ్రీవర్ధిని, వర్ష, శ్రీరత్న, శ్రీబద్ర రకాలు అందుబాటులో ఉన్నాయి.

**విత్తనం :**

ఈ పంట తీగల ద్వారా వ్యాప్తి చెందుతుంది. ఒక మోస్తరు లేతగా



ఉన్న తీగలను నాటడానికి ఉపయోగించాలి. సుమారు 30 సెం.మీ పొడవు 3-4 కణుపులు 5-6 ఆకులు ఉన్న తీగలను నాటడానికి ఎంచుకోవాలి. నాటే ముందు తీగను ఫెనిట్రోథయాన్ 2 మి.లీ+1 గ్రా. కార్బండిజమ్ లీటరు నీటికి కలిపిన ద్రావణంలో ముంచి నాటడం వలన ముక్క పురుగు తీవ్రతను తగ్గించవచ్చు.

**నాటేకాలం :**

ఖరీఫ్ - జూన్, జులై
రబీ - అక్టోబర్, నవంబర్
వేసవి - ఫిబ్రవరి, మార్చి

**నారుమడులు :**

సాధారణంగా తీగలను నాటి దుంపను ఉత్పత్తి చేస్తారు. కొత్త ప్రాంతాలలో తీగల కొరకు నారుమళ్ళలో దుంపలను నాటి, తీగలను వృద్ధి చేయాలి. 4-5 సార్లు తీగలతో వ్యాప్తి చేశాక, తరువాత మళ్ళీ దుంపలను నాటి నారు పెంచుకోవాలి.

**నారుమడి తయారి :**

**ప్రాథమిక నారుమడి :** నాటేందుకు మూడు నెలల ముందు ప్రాథమిక నారుమడి పెంచాలి. ఒక హెక్టారుకు నాటేందుకు 100 చ.మీ ప్రాథమిక నారుమడి అవసరం. పొలంలో 60 సెం.మీ దూరంలో బోదెలు చేయాలి. ఒక్కో బోదెపై 25 సెం.మీ దూరంలో 125-150 గ్రా. బరువైన విత్తన దుంపలను నాటాలి. నాటిన 15 రోజులకు 1.5 కి. యూరియా 100 చ.మీ నారుమడిని వేయాలి. నాటిన 40-45 రోజులకు తీగలను ద్వితీయ నారుమడితో నాటేందుకు 20-30 సెం.మీ పొడవు ఉండేటట్లు కత్తిరించాలి.

**ద్వితీయ నారుమడి :** పొలం తయారీలో బాగా చివికిన పశువుల ఎరువును 500 కే.జీ దుక్కిలో వేయాలి. ప్రాథమిక నారుమడిలో పెరిగిన తీగల్ని (20-30 సెం.మీ పొడవు) 60 సెం.మీ దూరంలో చేసిన బోదెలపై 20 సెం.మీ దూరంలో నాటాలి. నాటిన 15-30 రోజులకు ఒకసారి 5 కి. యూరియాను వేయాలి. 45 రోజులకు తీగలు తయారవుతాయి.

**తీగల ఎంపిక :**



నేరుగా ప్రధాన పొలంలో నుండి తీసుకున్న తీగల కంటే రెండు నారుమడుల్లో పెంచిన తీగలు ఆరోగ్యమైనవిగా ఉండటమేకాక ధృడంగా పెరిగి ఎక్కువ దిగుబడినిస్తాయి. 20-30 సెం.మీ పొడవుతో 3-4 కణుపులు ఉన్న తీగలను నాటితే బాగా బతికి ఎక్కువగా దిగుబడినిస్తాయి. తీగలను నాటేటప్పుడు మధ్య భాగాన్ని భూమిలో పూడ్చి, రెండు చివరలు భూమిపై ఉండేటట్లు తీగల్ని నాటాలి. మరో పద్ధతిలో తీగల్ని నిలువుగా కాని, ఏటవాలుగా కాని 2-5, 7-5 సెం.మీ లోతులో నాటాలి.

**ఎరువుల యాజమాన్యం :**

ఎకరానికి 6-8 టన్నుల పశువుల ఎరువుతో పాటుగా 25 కి. భాస్వరం, 16 కి. పొటాష్‌ను ఇచ్చే ఎరువులను దుక్కిలో వేయాలి. నత్రజని 2 దఫాలుగా అంటే నాటిన 30 మరియు 60 రోజులకు వేయాలి. 16 కి. పొటాష్‌ను రెండవ దఫాగా నాటిన 60 రోజులకు వేయాలి.

**అంతరకృషి :**

పైరు తొందరగా పెరిగి కలుపు మొక్కల పెరుగుదలను అదుపు చేస్తుంది. నాటిన 15-30 రోజల మధ్యలో ఒకసారి కలుపు తీసి



మట్టిని ఎగదోయాలి. దీని వల్ల దుంప నాణ్యత పెరుగుతుంది.

**నీటి యాజమాన్యం :**

తీగలు నాటేటప్పుడు నేటిలో తేమ ఉండాలి. నాటిన వెంటనే నీరు పెట్టాలి. వాతావరణం పొడిగా ఉన్నప్పుడు వారానికి ఒకసారి నీరు పెట్టాలి. నాటిన 30 రోజుల వరకు పంట నీటి ఎద్దడికి గురికారాదు. దుంప పెరుగుదల దశలో వారం రోజల వ్యవధిలో నీరు పెట్టాలి.

**సస్యరక్షణ :**

ఈ పంటలకు చీడ పీడల సమస్య తక్కువ అయినప్పటికీ పంటను ఆశించే పురుగుల్లో ముఖ్యమైనది ముక్క పురుగు. దీని గ్రబ్స్, తల్లి పురుగులు, తీగలను, దుంపలను ఆశిస్తాయి. ముక్క పురుగు ఆశించిన లేత ఆకులు మాడి నల్లగా మారతాయి. ఈ పురుగు సోకిన దుంపలు ఒక విధమైన టర్పంటైన్‌ను పోలిన వాసనను కలిగి తినడానికి పనికి రావు.

**నివారణ :**

★ నాటేముందు తీగలను లీటరు నీటికి 2.5 మి.లీ క్లోరిపైరిఫాస్ + 3 గ్రా. కార్బండిజమ్ ద్రావణంలో ముంచి నాటాలి.
★ నాటిన 60 రోజుల తరువాత బోదెలకు మట్టిని ఎగద్రోయాలి.
★ 100 చ.మీ లకు ఒకటి చొప్పున లింగాకర్షక బుట్టలను పెట్టాలి.
★ కోత కోసిన తరువాత మిగిలిన కొమ్మలు, తీగలను కాల్చి నాశనం చేయాలి.

**పంట కోత :**



నాటిన నాలుగు నెలల్లో పంట కోతకు సిద్ధంగా ఉంటుంది. ఆకులు పసుపు రంగుకు మారినప్పుడు దుంపలు త్రవ్వుకోవాలి. తీగలను కోసివేసి గడ్డిపారతో త్రవ్వి దుంపలను తీయాలి. తేలిక పాటి నేలల్లో నాగలితో దున్ని దుంపలను తీసుకోవచ్చు. కోసిన దుంపలను నీడలో 3-5 రోజుల వరకు నిలువ చేయవచ్చు. దుంపలను సన్నని ఇసుక పొరల్లో ఉంచి 75 రో॥ వరకు నిల్వ చేయవచ్చు.



# సమస్య - పరిష్కారం

నోవా రైతు సేవా కేంద్రం వారి సౌజన్యంతో

మీ ప్రశ్నలు పంపించవలసిన చిరునామా :
అగ్రి క్లినిక్ సమగ్ర వ్యవసాయ మాసపత్రిక
ప్లాట్ నెం. 5, MJR రెసిడెన్సి,
విఠల్ నగర్, చినతోకట్ట,
న్యూ బోయినపల్లి, సికింద్రాబాద్ - 11
Phone : 040 - 40206238
E-mail : agriclinic.org@gmail.com

**మిరపలో బూడిద తెగులు నివారణ ఎలా?**

యాకోబ్‌రెడ్డి, రామచంద్రాపురం గ్రామం,
ములుగు మండలం, వరంగల్ జిల్లా.
ఫోన్ : 9603489996

వాతావరణంలో పగలు, రాత్రి ఉష్ణోగ్రతల తేడా అధికంగా ఉన్నప్పుడు ఈ తెగులు ఉధృతి అధికంగా ఉంటుంది. ఈ తెగులు సోకిన ఆకుల అడుగు భాగాన బూడిద రంగులో శిలీంధ్రజాలం కప్పబడి ఉంటుంది. దీనివలన ఆకులు పండుబారి రాలిపోతాయి. తెగులు ఉధృతి అధికంగా ఉన్నప్పుడు మొక్క ఆకులన్నీ రాలిపోయి దిగుబడులు తగ్గి అధిక నష్టం కలుగజేస్తుంది. ఈ తెగులు నివారణకు 3 నుండి 4 గ్రాముల నీటిలో కరిగే గంధకంను లీటరు నీటికి లేదా నోవా వారి సంజీవని 3గ్రా. లేదా కిన్నోవా 3 గ్రా. / లీటరు నీటికి కలిపి ఆకుల అడుగు భాగం తడిచేలా పిచికారి చేయాలి.

**పుచ్చలో తామరపురుగు ఉధృతి అధికంగా ఉంది. దీని నివారణ తెలపండి?**

శ్రీనివాసులు, లక్ష్మీపురం గ్రామం,
మిడ్తూర్ మండలం, అనంతపురం జిల్లా
ఫోన్ : 9908363793

పుచ్చలో తామరపురుగులు అధికంగా ఉన్నప్పుడు ఆకులలోని రసం పీల్చివేయడం వలన ఆకులు గిడసబారి, పసుపురంగుకి మారి క్రమంగా ఎండిపోయి దిగుబడులు తగ్గిపోయి నష్టం వాటిల్లుతుంది. దీని నివారణకు నోవా వారి స్పైపర్ 2.5 మి.లీ. / లీటరు నీటికి లేదా ఎన్-కౌంటర్ ప్లస్ 1 మి.లీ. / లీటరు నీటికి లేదా పంచామృత్ 2.5 మి.లీ./ లీటరు నీటికి కలిపి పిచికారి చేసి తామరపురుగుల ఉధృతిని అరికట్టడమే కాకుండా అధిక దిగుబడులు సాధించవచ్చు.

**మినుము పంటలో లద్దెపురుగు ఉధృతి అధికంగా ఉంది. నివారణ ఎలా?**

మార్కండేశ్వర రావు,
మైలవరం మండలం, కృష్ణా జిల్లా.
ఫోన్ : 9640582055

మొలక దశలో ఈ పురుగు ఆశించి మొలకలను కొరికివేయడం వల్ల మొక్కలు మొలకదశలోనే చనిపోవును. మినుము పంటలో లద్దెపురుగు ఆశించడం వల్ల ఆకులను కొరికి తినివేసి జల్లెడాకులు వలె మార్చివేస్తుంది. పూత దశలోను మరియు పిందె దశలో ఆశించినపుడు వాటిని తినివేయడం వల్ల అధికనష్టం కలుగుతుంది. దీని నివారణకు వేసవిలోతుదుక్కులు చేసి భూమిలో ఉన్న ప్యూపాలను నాశనం చేయాలి. ఆముదం పంటను ఎరపంటగా పెంచడం వల్ల గ్రుడ్లు మరియు గొంగళిపురుగులను ఏరి నాశనం చేయవలెను. ఎకరానికి 4 లింగాకర్షక బుట్టలను ఏర్పాటుచేసి రెక్కల పురుగుల ఉధృతిని తగ్గించవచ్చు. ఇమామెక్టిన్ బెంజోయిట్ 1 గ్రా. / లీటరు నీటికి కలిపి లేదా నోవా వారి స్వర్ణ 0.3 నుండి 0.5 మి.లీ. / లీటరు నీటికి కలిపి వీటిని నివారించడమే కాకుండా నాణ్యమైన అధిక దిగుబడులు సాధించవచ్చు.

**శనగలో శనగపచ్చపురుగు ఉధృతిని అరికట్టడం ఎలా?**

లక్ష్మయ్య, మార్కాపురం
ఇంకొల్లు మండలం, ప్రకాశం జిల్లా
ఫోన్ : 9542448122

శనగను అధికంగా నష్టపరిచే వాటిలో శనగపచ్చపురుగు ప్రధానమైనది. దీని ఉధృతి శనగ పంట నాటిన 20 రోజులనుండి అధికంగా ఉంటుంది. ఈపురుగు ఆకులను మరియు పిందెలను తిని అధికనష్టం కలుగజేస్తుంది. దీనివలన పంట దిగుబడులు తగ్గి రైతు అధికనష్టం వాటిల్లుతుంది. దీని నివారణకు ఎరపంటగా బంతి, ఆవాలు పంటలను నాటి గ్రుడ్లు మరియు గొంగళిపురుగు దశలను నాశనం చేయవచ్చు. ఎకరానికి 4 లింగాకర్షక బుట్టలను ఏర్పాటుచేసి రెక్కల పురుగుల ఉధృతిని గమనించాలి. ఇమామెక్టిమ్ బెంజోయిట్ 1 గ్రా. / లీటరు నీటికి కలిపి లేదా నోవా వారి స్వర్ణ 0.3 నుండి 0.5 మి.లీ. / లీటరు నీటికి కలిపి వీటిని నివారించడమే కాకుండా నాణ్యమైన అధిక దిగుబడులు సాధించవచ్చు.

**మిరపలో బొబ్బర ముడత, దొప్ప ఆకులు, చిట్టి ఆకులు వచ్చి మొక్క గిడసబారిపోతుంది. ఏం చేయాలి?**

వీరాంజనేయులు, మేదరమెట్ల గ్రామం,
ఇంకొల్లు మండలం, ప్రకాశం జిల్లా
ఫోన్ : 9542448122

మిరపలో పై లక్షణాలు కనిపించినయెడల అది వైరస్ వలన వస్తాయి. మిరపలో అనేక రకాల వైరస్‌లు కలిసి మొక్కను ఆశించి ఈ రకమైన లక్షణాలను చూపిస్తాయి. ఈ వైరస్ ఆశించినపుడు మొక్క కణజాలంలో ఈ వైరస్ కణాలు అభివృద్ధి చెంది, జీవక్రియ మందగించి ఆకులు పసుపు ఆకుపచ్చ రంగుకి మారి మొక్కలు గిడసబారతాయి. వైరస్ ఒక మొక్క నుండి వేరొక మొక్కకు రసం పీల్చు పురుగుల ద్వారా

వ్యాప్తిచెందుతాయి. ఈ వైరస్‌ను పూర్తిగా నివారించుటకు మందులు అందుబాటులో లేవు. కాని రసం పీల్చు పురుగులను నివారించి వైరస్ వ్యాపించకుండా కొంతవరకు అరికట్టవచ్చు. తొలిదశలో ఈ వైరస్ సోకిన మొక్కలను పీకి నాశనం చేయవలెను. రసం పీల్చు పురుగుల నివారణకు దీపపు ఎరలను మరియు పసుపురంగు పూసిన అట్టలను అక్కడక్కడ ఏర్పాటు చేసి వీటి ఉధృతిని తగ్గించవచ్చు మరియు ట్రైజోఫాస్ 2 మి.లీ. / లీటరు నీటికి లేదా ఎసిటామిప్రిడ్ 2 మి.లీ. / లీటరు నీటికి లేదా ఎసిఫేట్ 3 గ్రా. / లీటరు నీటికి లేదా నోవా వారి ఎన్-కౌంటర్ ప్లస్ 1 మి.లీ. / లీటరు నీటికి లేదా పంచామృత్ 2.5 మి.లీ. / లీటరు నీటికి లేదా స్ప్రెపర్ 2.5 మి.లీ. / లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో పిచికారి చేసి మిగిలిన పంటకు సోకకుండా అరికట్టడమే కాకుండా వైరస్‌ను తట్టుకునే అంతర్గత శక్తిని పెంపొందించి మీ పంటను వైరస్ భారినుండి కాపాడుతుంది.

**మిరపలో వంకర కాయలు, గడ్డుపూత, బుడ్డకాయలు వస్తున్నాయి. ఎందువల్ల? నివారణ ఎలా?**

**లక్ష్మయ్య,**
**మార్కాపురం మండలం, ప్రకాశం జిల్లా**
**ఫోన్ : 9959763583**

మిరపలో ఈ లక్షణాలు మిడ్జ్ ఈగ వలన కనిపిస్తాయి. మిడ్జ్ ఈగ మిరప మొగ్గదశలో ఉన్నపుడు అండాశయం మీద గ్రుడ్డు పెట్టి వెళ్ళిపోవును. ఆ గ్రుడ్డు మాగెట్‌గా మారి మిరప పూతలోని అండాశయంను తినివేయడం వలన కాయలు అసంపూర్ణ ఫలదీకరణం చెంది ఈ లక్షణాలు కనిపిస్తాయి దీనిని పూర్తిగా నివారించలేము. కాని ట్రైజోఫాస్ 2 మి.లీ. లేదా ప్రొఫినోఫాస్ 2 మి.లీ. లేదా కార్బోసల్ఫాన్ 3 గ్రా. లేదా నోవా వారి కాస్మోప్లస్ 1 మి.లీ. మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయడం వలన కొంతవరకు నివారించవచ్చు.

★


**వ్యవసాయ సంబంధిత సమాచారం కోసం**
**నోవా రైతు సేవా కేంద్రం, హైదరాబాద్‌కు ఫోన్ చేయండి**
**ఫోన్స్ : 8885510789/ 7842024789**



**అగ్రిక్లినిక్**
సమగ్ర వ్యవసాయ మాసపత్రిక

**చందా వివరములు**
**విడి ప్రతి రూ. 30/-**

| సంవత్సర చందా | |
|---|---|
| సంస్థలు, కంపెనీలు | రూ. 360/- |
| రైతులు, శాస్త్రవేత్తలు, విద్యార్థులు | రూ. 300/- |
| **3 సంవత్సరముల చందా :** | |
| సంస్థలు, కంపెనీలు | రూ. 1,000/- |
| రైతులు, శాస్త్రవేత్తలు, విద్యార్థులు | రూ. 850/- |
| **జీవిత చందా :** | |
| సంస్థలు, కంపెనీలు | రూ. 5,000/- |
| రైతులు, శాస్త్రవేత్తలు, విద్యార్థులు | రూ. 3,500/- |

**చదవండి! చదివించండి!! నేడే చందాదారులు కండి.**

డిడి/చెక్‌లు అగ్రిక్లినిక్, హైదరాబాద్ పేరుమీద ఈ క్రింది చిరునామాకు పంపగలరు.

అగ్రిక్లినిక్ సచిత్ర వ్యవసాయ మాసపత్రిక
ప్లాట్ నెం. 5, M.J.R. రెసిడెన్సి, విఠల్‌నగర్, చిన్నతోకట్ట,
న్యూ బోయినపల్లి, సికింద్రాబాద్ - 500 011.
Phone : 040-40206238, Fax : 040-27957081
Email : agriclinic.org@gmail.com / info@agriclinic.org



మీ కుశాగ్ర బుద్ధికి మెరుగులు దిద్దండి పంటకాలము - నాణ్యమైన దిగుబడి మరియు అధిక లాభాలు పొందుటకై - వాడండి జైన్ డ్రిప్

శాస్త్రీయ పద్ధతులతో నీటిపారుదల రంగంలో ఉన్నత ప్రామాణాలతో కూర్చబడిన తెలివైన ఆవిష్కరణ, జైన్ డ్రిప్ మాత్రమే మొక్కకు కావలసిన జవసత్వాల కొరకు ఒకేసారి కాక అవసరం మేరకు బొట్లు బొట్లుగా వేరుకు అందించు నీరు, పోషక పదార్థములు, అవసరం మేరకే అందించు మేలైన సాధనం జైన్ డ్రిప్.

జైన్ కంపెనీ అంటే పంట పండించు అన్ని రకముల సేవలకు కూడలి, సర్వే చేయుట అచ్చుగుద్దినట్లు తీర్చిదిద్దు ప్రణాళిక వ్యూహం, మేటి డిజైన్, పరికరముల అమరిక, వాటి బాగోగులు చూచుటకు విక్రయాంతర సేవలు, నవీన వ్యవసాయ పద్ధతులు నేర్పుటకు సాంకేతిక పరివారము అంతే కాక ఇంకా అభివృద్ధి చెందుటకు కావలసిన ఇంటబయట పరిశోధనలు వీటన్నింటిని తూచ తప్పకుండా ఆచరించు ఏకైక కంపెనీ జైన్.



**JAIN**
**Jain Irrigation Systems Ltd.**
ఆఫీస్ నెం. : 1-1-782/బి/5, పార్క్ ఎదురుగా, కెనరా బ్యాంక్ దగ్గర,
గాంధీనగర్, హైదరాబాద్ - 500 080. ఫోన్ : 040-27914474
తెలంగాణ : 9440797842, ఆంధ్ర : 9440797807,
రాయలసీమ : 9440797838 & 9440797840

నాణ్యతతో నమ్మకం!

నమ్మకంతోనే విశ్వాసం!!

# Agastya Agro Limited




Plot No. 39&40, 2nd Floor, Chittareddy Colony, Tarbund 'X' Roads, Hyderabad - 500 009, A.P. India
Tele Fax : +91 - 40 - 2781 1583 Email : agastyaagro@yahoo.com / aalchv@gmail.com

నిరంతర రైతు సేవలో నమ్మకమైన సేవలందిస్తున్న సంస్థ




# రైతుల సంక్షేమమే ధ్యేయంగా సేవలు కొనసాగాలి

## ప్రకాశం జిల్లా వ్యవసాయశాఖ జె.డి నర్సింహులు



విశ్రాంత రైతుల సంక్షేమం కొరకు నోవా అగ్రిటెక్ కంపెనీ చేపడుతున్న సేవాకార్యక్రమాల స్ఫూర్తితో కార్పోరేట్ కంపెనీలు, సంక్షేమ కార్యక్రమాలు, చేపట్టాలని ప్రకాశం జిల్లా, వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు వి. నర్సింహులు పిలుపునిచ్చారు. అన్నదాతలు చేస్తున్న వ్యవసాయ యజ్ఞం వలన సమాజానికి అన్నపానీయాలు అందుతున్నాయని, వారిపట్ల ఆదరాన్ని చూపించి, రుణం తీర్చుకునే బాధ్యత అందరిపై ఉందని ఆయన వ్యాఖ్యానించారు. జిల్లాలోని టంగుటూరు మండలం, జమ్ములపాలెం గ్రామంలో డిసెంబరు 4వ తేదీన స్వర్గీయ ఏలూరి నాగేశ్వరరావు స్మారక ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తూ ఆయన ప్రసంగించారు. వృద్ధులు, ఇతర ప్రజలు ఈ శిబిరాల వలన లబ్దిపొందడం, కంటి వ్యాదులను నివారించుకుని మరింత శక్తివంతంగా తమ రోజువారి విధులను నిర్వహించుకోగలగడానికి ఇటువంటి శిబిరాలు దోహదపడతాయని ఏలూరి ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ ఏలూరి సాంబశివరావు ప్రకాశం జిల్లాలో ఇప్పటి వరకు అనేక శిబిరాలను నిర్వహించి ఒక కంపెనీ యజమానిగా సామాజిక బాధ్యతను ప్రశంసనీయంగా నిర్వహించడం అభినందనీయమని నర్సింహులు ప్రసంశించారు.

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో ఇప్పటికే అనేక శిబిరాలను నిర్వహించామని, శంకర కంటి ఆసుపత్రి, గుంటూరు వారి సహకారంతో ఇప్పటి వరకు 1250 మంది రోగులకు ఉచిత శస్త్ర చికిత్సలు నిర్వహించినట్లు తెలిపారు.

జీవితమంతా శ్రమించి, ప్రపంచానికంతా అన్నం పెడుతూ, విశ్రాంత జీవితంలో సాంత్వన పొందాల్సిన రైతుల అభ్యుదయం కొరకు ఈ శిబిరాలు నిర్వహిస్తున్నామని, ఎంత చేసినా అన్నదాతల రుణం తీర్చుకోలేమని ఏలూరి తెలిపారు. ఈ కార్యక్రమంలో "ఆత్మ" ప్రాజెక్టు డైరెక్టర్ నర్సింహారావు పాల్గొని, పేదలకు, రైతులకు వినియోగపడుతున్న ఉచిత కంటి వైద్య శిబిరాలు మరిన్ని నిర్వహించి, ప్రజల మెప్పు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శంకర కంటి ఆసుపత్రి ఇన్‌చార్జి శివరామ్ ప్రసాద్, నోవా అగ్రిటెక్ ప్రాంతీయ మేనేజర్ అజయ్‌బాబు, మాజీ జడ్.పి.టి.సి రావూరి అయ్యవారయ్య, కంటి వైద్యరాలు డా॥ మాధురి పాల్గొన్నారు. వైద్య శిబిరంలో 500 మంది రోగులకు పరిక్షలు జరిపారు. వీరిలో 150 మందికి శస్త్ర చికిత్సలు అవసరం కాగా వారిని గుంటూరు శంకర కంటి ఆసుపత్రికి తరలించారు.







# డ్రమ్ సీడర్‌తో నేరుగా వరి విత్తు పద్ధతిలో మెళకువలు

**ప్రస్తుత తరుణంలో వరిని సాంప్రదాయ పద్ధతిలో సాగు చేసి నీటి వనరులపైన వత్తిడి పెంచడం కంటే వరిని ఇతర పద్ధతుల ద్వారా సాగు చేసినట్లయితే నీటిని ఆదా చేయడంతో పాటు కూలీల సమస్యను అధిగమించి ఖర్చును కూడా ఆదా చేసే అవకాశం ఉంది. ప్రత్యామ్నాయ పద్ధతులతో వరిసాగును చేపట్టడానికి గత రెండు మూడు సంవత్సరాలుగా బాగా ప్రాచుర్యం పొందుతున్న పద్ధతి డ్రమ్‌సీడర్‌తో మొలకెత్తిన వరి విత్తనాలను విత్తేపద్ధతి.**

**నేలలు:** సాధారణంగా వరిని సాగు చేసే అన్ని నేలలు అనుకూలంగా ఉంటాయి.

**ప్రధాన పొలం తయారి :** సాధారణ పద్ధతిలో వరి నాటేటప్పుడు భూమిని తయారుచేసినట్లుగానే ఈ పద్ధతి కూడా తయారు చేయాలి. వీలైనంత వరకు చదునుగా ఉండాలి.

**కాలము :** ఖరీఫ్ మరియు రబీ సీజనులలో అవలంభించవచ్చు.

**రకము :** రైతుకు ఇష్టమైన ఏరకమైన ఈ పద్ధతిలో సాగుచేసుకోవచ్చు.

**విత్తన మోతాదు :** రకాన్ని బట్టి ఎకరాకు 12-16 కిలోలు అవసరం అవుతుంది.

**విత్తనశుద్ధి :** కిలో విత్తనానికి ఒక గ్రాము కార్బండిజమ్, ఒక లీటరు నీటికి కలిపి 12-24 గంటలు నానబెట్టాలి.

**విత్తనాన్ని మండె కట్టడం :** విత్తనాలను 24 గం॥ నానబెట్టి 12-24 గం॥ మండెకట్టాలి. ఈ పద్ధతిలో గింజలకు ముక్కు పగిలి తెల్లపూత వస్తే సరిపోతుంది. మొలక పొడవుగా ఉంటే డ్రమ్ సీడర్‌లో పోసినప్పుడు అవి అల్లుకుపోయి రంధ్రాల ద్వారా రాలవు.

**విత్తడానికి కూలీలు :** ఒక ఎకరం విత్తడానికి కేవలం ఇద్దరు సరిపోతారు. డ్రమ్‌సీడర్ బరువు కేవలం 8 కిలోలు కావున దాన్ని లాగడానికి ఒక మనిషికి గింజలు నింపడానికి, మరొక మనిషి అవసరమవుతారు.

**ప్రధాన పొలంలో విత్తడం :** విత్తే సమయంలో నీరు లేకుండా బురదగా ఉంటే సరిపోతుంది. డ్రమ్‌సీడర్‌లో ఎకరానికి 4 ప్లాస్టిక్ డ్రమ్ములుంటాయి. ప్రతి డ్రమ్ముకు 20 సెం. దూరంలో రెండు చివర్ల





రంధ్రాలు చేసి ఉంటాయి. ఈ డ్రమ్‌లలో మొలకెత్తిన గింజలను కేవలం 3/4 వంతు నింపాలి. ఒకసారి గింజలను నింపిన డ్రమ్‌సీడర్ లాగితే 8 వరుసల్లో వరుసకు మధ్య 20 సెం.మీ దూరంలో గింజలు పడతాయి. వరుసల్లో కుదురుకు, కుదురుకు మధ్య దూరం 5-8 గింజలు రాలడం జరుగుతుంది.

**విత్తడానికి పట్టే సమయం:** ఒక ఎకరం విత్తడానికి సాధారణంగా 2-3 గంటలు సమయం పడుతుంది.

**ఎరువుల యాజమాన్యం :** సాధారణ పద్ధతిలో వరి సాగుకు సిఫారసు చేసిన మోతాదు సరిపోతుంది. దమ్ములో నత్రజని ఎరువులు వేయకుండా భాస్వరం ఎరువు మొత్తం, సగం పొటాష్ ఎరువులను వేయాలి. దమ్ములో కాని, విత్తేటప్పుడు గాని నత్రజని ఎరువులను వేస్తే కలుపు విపరీతంగా వస్తుంది. కాబట్టి నత్రజని ఎరువులను మూడు సమభాగాలుగా చేసి 20, 40, 60 రోజులకు వేయాలి.

**కలుపు యాజమాన్యం :** నేరుగా గింజలను విత్తడం వలన కలుపుమొక్కలు కూడా వరి గింజలతో పాటే మొలకెత్తుతాయి. అందువల్ల ఈ పద్ధతిలో కలుపు మందును ఖచ్చితంగా వాడాలి. ఎకరాకు ప్రెటిలాక్లోర్+సెసనర్ 400 మి.లీ లేదా ఆక్సాడయార్జిల్ 35 గ్రా. అర లీటరు నీటిలో కరిగించి 20 కిలోల పొడి ఇసుకలో కలిపి విత్తిన 5వ రోజు (మొలకలు పచ్చగా తిరిగిన తరువాత) సాయంత్రం పొలమంతా చల్లాలి. కలుపు మందు చల్లే రోజు పొలంలో పలుచగా నీరు పెట్టి కలుపు మందు చల్లాలి.

మొలకెత్తిన 20-25 రోజులకు ఏకారణం చేతైనా వెడల్పాటి ఆకులు మరియు సన్నాకు కలుపు ఉంటే ఎకరానికి 100-120 మి.లీ బిస్‌పైరిబాక్ సోడియం పిచికారి చేయాలి.

**నీటి యాజమాన్యం:** 'శ్రీ' పద్ధతి లాగానే డ్రమ్‌సీడర్ పద్ధతిలో కూడా నీరు పెట్టాలి. విత్తనం వేసినప్పటి నుండి పొట్టదశ వరకు నీరు నిల్వ కుండా తడిగా ఉండాలి. నీరు ఎక్కువైతే బయటకు పోవడానికి కాల్వలు ఏర్పాటు చేసుకోవాలి. దీని వలన వేర్లు ఆరోగ్య వంతంగా పెరిగి మొక్కలు ఎక్కువ పిలకలు పెడతాయి. పైరు పొట్టదశ నుండి పంట కోసే వారం పది రోజుల ముందు వరకు పొలంలో 2 సెం.మీ నీరు నిల్వ ఉండేలా చూసుకోవాలి.

**పురుగులు మరియు తెగుళ్ళ యాజమాన్యం:** సాధారణ పద్ధతిలో పోల్చుకుంటే పురుగులు మరియు తెగుళ్ళ తాకిడి తక్కువగా ఉంటుంది. మొక్కలకు గాలి, వెలుతురు బాగా ప్రసరించడం వలన మొక్కలు ఆరోగ్యంగా పెరుగుతాయి.

**పంటకోత :** పంట 7-10 రోజుల ముందు కోతకు వస్తుంది. డ్రమ్‌సీడర్ పద్ధతిలో వరి సాగు చేయడం వలన విత్తనం పొదుపు, నారు పెంచడానికి, నారు తీతకు, నాటు వేయడానికి అయ్యే ఖర్చు సుమారు 2500-3000 రూపాయల వరకు రైతుకు పెట్టుబడి తగ్గుతుంది.



**డ్రమ్ సీడర్‌తో మొలకెత్తిన వరి విత్తనాలను విత్తే పద్ధతి - ప్రయోజనాలు**

- రైతుకు పెట్టుబడి తగ్గుతుంది. విత్తనంలో పొదుపు, నారు పెంచడానికి, నారు తీతకు, మోయడానికి అయ్యే ఖర్చు సుమారు రూ. 2500-3000 వరకు ఆదా అవుతుంది.
- ముదురు నారు నాటే అవసరం లేదు.
- డ్రమ్ సీడర్‌తో విత్తుటకు ఎకరాకు 12 నుండి 16 కిలోల వరి విత్తనం సరిపోతుంది.
- వరి నారు ఖర్చు, నాటే ఖర్చు మొత్తం తగ్గుతుంది.
- నారు పోసి నాటే పద్ధతి కంటే కనీసం 10 రోజుల ముందు పంట కోతకు వస్తుంది.
- డ్రమ్ సీడర్ పరికరం ఫైబరుతో చేయడం వలన లాగడం కూడా చాలా సులువు.
- రోజుకు 3-4 ఎకరాల్లో విత్తనం నాటవచ్చు.
- ఈ పద్ధతిలో నీటిని ఆదా చేయవచ్చును.
- పైరు పడిపోవడం, తెగుళ్ళు పురుగుల సమస్య తక్కువ.

**డా॥ ఎమ్. వెంకటరాములు** సైంటిస్టు (టి.ఒ.టి),
**డా॥ జె. హేమంత కుమార్** కార్డినేటర్ ,
దాత్‌సెంటర్ (ఎ.ఎన్.జి.ఆర్.ఎ.యు), ఖమ్మం



# సోయా సాగుతో లాభాల బాటలో గుంటూరు రైతులు

## ప్రత్తికి ప్రత్యామ్నాయంగా సాగు

పంట మార్పిడి విధానం ఆధునిక వ్యవసాయంలో అతిముఖ్యమైన అంశం. ప్రత్తి, మిరప సాగులో నిష్ణాతులైన గుంటూరు జిల్లా రైతు శాస్త్రజ్ఞులు ఇప్పడిప్పడే సోయాసాగుకు మరలుతున్నారు. ముఖ్యంగా అధిక పెట్టుబడి, నీటి ఎద్దడి సమస్యలతో, మార్కెట్‌లో ఎగుడు దిగుడులతో ప్రతిసంవత్సరం నష్టపోతున్న జిల్లాలోని ప్రత్తిపాడు మండలం పెదగొట్టిపాడు గ్రామ రైతులు ఈసారి ఖరీఫ్‌లో ప్రయోగాత్మకంగా 100 ఎకరాలలో సోయాసాగుకు ఉపక్రమించారు. ప్రత్తిలో ఎకరాకు రూ. 45 వేల పెట్టుబడి అవసరం కాగా, సోయా పంటకు అత్యధికంగా ఎకరాకు 6 వేల రూపాయల లోపే ఖర్చవతుందని ఆచరణాత్మకంగా రుజువు చేసుకుని, ఇతర రైతులకు మార్గదర్శకంగా నిలుస్తున్నారు. ఈ సంవత్సరం ఎకరాకు 6 క్వింటాళ్ల కనీస దిగుబడిని సాధించి ఆనందిస్తున్నారు. ఒక మాదిరిగా వర్షం కురిసిన, మరిన్ని రసాయన ఎరువులు వినియోగించిన దిగుబడులు మరింత పెరిగేవని రైతులు అంటున్నారు. పంట అనంతరం సోయా ఆకుల వలన భూమిలో సేంద్రియ కర్బనం పెరిగి ఇప్పడు మరో పంటకు అవకాశం కలగడంతో అందరూ శనగ పంటను వేశారు. ఇటీవల లాంఫామ్ శాస్త్రవేత్తలు డా॥ వై. కోటేశ్వరరావు, డా॥ ఆదినారాయణ, డా॥ మహాలక్ష్మిలతో కలసి గుంటూరుజిల్లా ఎడిఆర్ డా॥ శంకర్‌రెడ్డి ఈ గ్రామంలోని సోయా సాగు భూములను పరిశీలించారు. జపాన్ రైజోబియం కల్చర్ ద్వారా ఈ గ్రామంలో సాగుకు రైతులను ప్రేరేపించిన అభ్యుదయ రైతు కాటా సాంబశివరావు ఈ సాగు గురించి ఇలా తెలియజేస్తున్నారు.

అధిక వర్షమును, అధిక బెట్టను తట్టుకుని మంచి దిగుబడినిచ్చు పంట, తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం వచ్చుపంట, ఎండాకాలము బెట్ట దుక్కి దున్ని నేలను చదును చేయవలెను. దుక్కిలో 100 కిలోలు సూపర్‌ఫాస్పేట్, 50 కిలోల యూరియా, 25 కేజీల పొటాషియం దుక్కిలో చల్లవలయును. విత్తనాల మొలకశాతం 50 ఉన్నచో ఎకరానికి విత్తనాలు 25 కి.–30 కి. వరకు విత్తనం అవసరం. విత్తనానికి 250 గ్రా. జపానికం రైజోబియం కల్చర్ గంజిలో కలిపి నీడన ఆరబెట్టి విత్తవలెను. విత్తనము విత్తిన 24 గం. లోపు తరువాత సూపర్ 400 యమ్.ఎల్, ఇఫ్ సూరర్ 200 యమ్.యల్ నేలపై స్ప్రే చేయవలెను. పైరు మొలిసిన 15–25 రోజులలోపు అంతరకృషి చేయవలెను. అంతరకృషికి ముందు ఎకరానికి 25 కిలోల యూరియా చిమ్మవలెను. పైరు మొలిసిన 25–30 రోజులకు ఆకుచుట్టు పురుగు వచ్చును దాని నివారణకు 500 యమ్.ఎల్ నువక్రాన్ కాని 500 యమ్.ఎల్ క్రోలిరిపైరిపాస్ కాని పిచికారి చేయవలెను. 30–40 రోజులకు అంతరకృషి చేయవలెను. 50–60 రోజులకు ఆకు పండిపోయి తరువాత కోతకు వచ్చును. పైరుకోసి ఒక రెండు రోజులు ఎండనిచ్చి ట్రాక్టరు సహాయంతో నూర్పిడి చేసుకొనవచ్చును. 60–70 రోజులకు జల్లెడ పురుగు వచ్చును. దాని నివారణకు 10 కిలోలు తవుడు, ఒక కిలో బెల్లం, ఒక లీటరు కోరాబాన్ కలిపి పైరుపై చల్లవలెను. సోయాచిక్కుడు గింజలలో 20 శాతం నూనె, 43 శాతం ప్రొటీన్లు ఉండును. సోయాచిక్కుడు గింజలు ఉపయోగించుట వలన ప్రజలకు మంచి ఆరోగ్యము లభించును. నూనె తీసిన పిప్పిని పశువుల మేతగానూ, బిస్కెట్ తయారీకి మిల్‌మేకర్‌గానూ ఉపయోగించెదరు. దీనిని ఇతర దేశములకు ఎగుమతి చేయడం వలన ప్రభుత్వమునకు మంచి లాభం వచ్చుచున్నది. సోయాపైరు వలన తరువాత పంటకు రసాయనిక ఎరువులతో పనిలేకుండా పంట పండించుకొనవచ్చును. ఎకరానికి 5–10 క్వింటాళ్ళ దిగుబడి వచ్చును.

– కాటా సాంబశివరావు,
**పెదగొట్టిపాడు, గుంటూరు జిల్లా, ఫోన్ : 9985099275**

# దేశానికి బాట - మన రైతు పోరుబాట

## ఆత్మహత్యల మాటమరిచి వీధుల్లోకి వచ్చిన రైతన్న




**గత సంవత్సరం జనవరి 2011 అగ్రిక్లినిక్ సంచికలో ప్రచురించిన విధంగా "అందరినోటా రైతుమాటే" ఈ సంవత్సరం ప్రారంభంలోనూ కొనసాగుతున్నది. రైతు సమస్యలను ప్రతిబింబిస్తూ రాష్ట్ర శాసనసభలో రెండు రోజుల పాటు అవిశ్వాస తీర్మానంపై చర్చ జరగడం, శాసనసభలోని పదోవంతు సభ్యులు ఈ ప్రక్రియ అనంతరం, రైతు సమస్యలపై ప్రజా తీర్పును ఎదుర్కోవడానికి సిద్ధపడడం సంతోషకరమైన విషయం. వాస్తవానికి 2011 సంవత్సరం రైతు చరిత్రలో అంత హర్షించదగినది కానప్పటికీ, ఆత్మహత్యల బాటపట్టకుండా రైతాంగం పోరుబాట పట్టడం, సంఘటితపడి ప్రజా ప్రతినిధులను, ప్రభుత్వాన్ని నిలదీయడం వలనే అన్ని పక్షాలూ తమ ఎజెండాలను ప్రక్కనపెట్టి రైతు ఎజెండాపై మాట్లాడడం మొదలుపెట్టాయి. ఈ ప్రేరణకు, స్ఫూర్తికి కోనసీమ రైతుల పంట విరామం ప్రాతిపదిక కావడం తెలుగు రైతు గర్వించదగ్గ విషయం.**

స్వాతంత్ర్యానికి పూర్వం, అనంతరం ఎన్నడూ రైతు ఇలా కాడి పారేసి, భూమితల్లిని క్షమించమని కోరుతూ విరామం తీసుకోవడం ప్రపంచ చరిత్రలోనే అరుదైన విషయం. భూమికి, రైతుకు అనాధిగా వస్తున్న అనుబంధం తెగిపోలేదని, పోదని, కానీ తాము నష్టపోయి, అశేష జనానికి అన్నంపెట్టే బాధ్యతను ఎందుకు తీసుకోవాలని రైతులు ప్రశ్నించడం ప్రారంభించారు. 2 లక్షల ఎకరాలలో, పచ్చనైన మాగాణం, పచ్చదనం తివాచీ పరచినట్లుండే సుందర నందన వనం పచ్చిక బీడుగా కనబడుతుంటే హృదయమున్న నేతలు పరామర్శకు వచ్చి, పార్లమెంటులో సైతం ప్రతిధ్వనిస్తే దానికి ఫలితముండదని ఎవరైనా భావించగలరా! రాష్ట్రములోని గోదాములు పంజాబ్ బియ్యంతో నిండిపోతే, మా పంటను ఎక్కడ దాచుకోవాలని ప్రశ్నించిన రైతుల వాదన నెగ్గింది. హుటాహుటిన రాష్ట్రంలోని గోదాములన్నీ ఖాళీకావడం, రైతుల లోగిళ్ళలో ఉన్న ధాన్యం కొనుగోలుకు నోచుకోవడం, కొద్దిపాటిగానైనా బోనస్ రూపంలో మద్దతు ధర పెరగడం, జాతీయ బుద్ధిజీవుల, సంఘటిత రంగాల లాబీని, బలీయమైన బాసుమతి లాబీని తట్టుకుని ఎగుమతులకు అనుమతి పొందడం గర్వకారణం.

పంట విరామ ఉద్యమ ఫలితంగా ప్రభుత్వం మోహన్‌కందా కమిటీని నియమించడం, ఆ కమిటీ కోనసీమ సమస్యలకు పరిష్కారంగా గోదావరి డెల్టాలో డ్రైనేజి వ్యవస్థను ఆధునీకరించడం, పంట కాల్వల పూడికలను, ఆక్రమణలను తొలగించి, వాటిని



ఆధునీకరణ ప్రక్రియలను వెంటనే చేపట్టడం జరగాలని సిఫార్సు చేసింది. ఆ సిఫార్సు ఫలితంగా ప్రస్తుతం గోదావరి డెల్టాతోపాటు, కృష్ణా డెల్టా ఆధునీకరణ పనులు కూడా ప్రారంభమైనాయి. వరితోపాటు కొబ్బరి, కోకోవా ఇతర ఉద్యాన, సుగంధ ద్రవ్యాల పంటలపై, ఇతర అనుబంధ వ్యవసాయ రంగాల అభివృద్ధికి ఒక ఉద్యానవన అధికారి నియామయం, ఇతర వృత్తుల అభివృద్ధికి, మెరుగైన వ్యవసాయ పద్ధతుల ద్వారా లోపాలను సరిచేసుకోవడానికి పలు సూచనలిచ్చింది.

2011లో వరికి మద్దతు ధరపై స్వతంత్ర రైతుసంఘాలు ఉద్యమబాట పట్టాయి. అమలాపురం, ఏలూరు, హైదరాబాద్, ఢిల్లీ స్థాయిలలో ఈ పోరాటం కొనసాగింది. ధాన్యం నిల్వలను కొనుగోలు చేయడంలో రాష్ట్రంలో దళారులు, మిల్లర్ల పాత్రను నిర్మూలించి నేరుగా గిట్టుబాటు ధర కల్పించాలని, వరి పంటకు ఖర్చులు విపరీతంగా

పెరిగిపోవడం, రైతుకు గిట్టుబాటు ధర లేకపోవడం, ఈ అంతరాన్ని తగ్గించి ఖర్చులకు అదనంగా 50 శాతం కలిపి ధరను నిర్ణయించాలని రైతులు కోరారు. దీనికి మద్ధతుగా ప్రతిపక్ష రాజకీయ పార్టీలు కూడా వివిధ చోట్ల వివిధ రూపాలలో ఉద్యమబాట పట్టారు.

**కౌలు రైతుల ఆత్మ హత్యలు :**

రాష్ట్రంలో ఈ సంవత్సరం కౌలు రౌతుల ఆత్మహత్యలు విపరీతంగా పెరిగిపోయాయి. ఒక వంక కౌలుదారుల సంక్షేమ ఆర్డినెన్సుతో భూయజమానులు-కౌలుదారుల మధ్య చిరకాలంగా ఉన్న అవగాహనలకు తెరపడి, వారిద్దరిమధ్య అపోహలు రాజ్యమేలుతున్నాయి. దానితోపాటు పంట ఖర్చులు విపరీతంగా పెరిగిపోవడం, తుఫానులబారిన పడడం, వడ్డీ వ్యాపారుల పీడన తట్టుకోలేక అధికారుల, మంత్రుల సమక్షంలోనే చాలా మంది రైతులు ఆత్మహత్యలకు ప్రయత్నించారు. మెట్ట ప్రాంతాలలో ఎక్కువ పెట్టుబడితో సాగుచేసే ప్రత్తి మరియు మిరప పంటలకు వరుణ దేవుడి కరుణ లేక కష్టాలు ప్రారంభమైనాయి. అకాల కరెంటు కోతలు, మబ్బులు మొఖం చాటేయడంతో పెట్టిన పెట్టుబడులు తిరిగిరావని రైతులు దిగులుపడుతున్నారు. ముఖ్యంగా ప్రత్తి పంట పూర్తిగా దెబ్బతింది.

**పంట భూముల స్వాధీనం-ప్రతిఘటించిన రైతులు :**

విలువైన వ్యవసాయ భూములను సేద్యానికి దూరం చేయడాన్ని రైతులు జీర్ణించుకోలేకపోయారు. థర్మల్ కేంద్రాలు, వివిధ పరిశ్రమల కొరకు, పెట్రో కారిడార్ల కొరకు రైతుల వద్ద నుండి భూమిని సేకరించడంతో జరుగుతున్న అపార నష్టాన్ని చూసి చలించిన రైతులు ప్రతిఘటించడం పోలీస్ కాల్పుల వరకు దారితీసింది.

- ★ రాష్ట్రంలోని 80 శాతం మండలాల్లో వర్షాభావంతో కరువు విలయతాండవం చేసింది. 85 లక్షల ఎకరాలలో పంట నాశనమైనట్లు అధికారుల లెక్కలే చెబుతున్నాయి. కానీ వాస్తవానికి నష్టం అంచనాలు ఇంకా ఎక్కువగానే ఉన్నాయి.
- ★ వేళాపాళా లేకుండా కరెంటు కోతలు, అర్ధరాత్రి, అపరాత్రి అనకుండా శివరాత్రి జాగారంలా ప్రతిరాత్రి రైతు కరెంటుకోసం పొలాలచుట్టూ తిరగడం, ప్రమాదాలకు గురికావడం, విద్యుత్‌షాకులతో పాటు పాముకాట్లకు గురికావడం, అడవి జంతువుల బారిన పడడంతో సుమారు 200 పైగా రైతులు మరణించినట్లు సమాచారం.
- ★ 34 లక్షల ఎకరాలలో ప్రత్తి పంట పూర్తిగా నాశనం కావడం, ఎకరాకు ఒక క్వింటాలు మాత్రమే కనీసంగా ప్రత్తి దిగుబడులు రావడం రైతులను కలచివేశాయి.
- ★ అనేక జిల్లాల్లో రసాయన పురుగు మందులు మామూలుగానే ఇటు రైతుల ఆరోగ్యంపైన, అటు భూసారంపైన ప్రభావం చూపాయి.
- ★ కీలకమైన వ్యవసాయ శాఖకు పూర్తిస్థాయి క్యాబినేట్ మంత్రి లేకపోవడం, వ్యవసాయ ఉద్యాన విశ్వ విద్యాలయాలకు ఉపకులపతులు లేకపోవడం ప్రభుత్వ ప్రాధాన్యతలకు అద్దంపడుతుంది.
- ★ పలు వ్యవసాయ సంబంధమైన కీలక బిల్లుల ఆమోదం కొరకు చట్టసభలో ఎదురుచూస్తున్నాయి. రాష్ట్రాల పరిధిలో ఉన్న వ్యవసాయ విశ్వ విద్యాలయాల ఏర్పాటుకు కేంద్రం చొరవ తీసుకోవడంపై ప్రతిపక్షాలు అభ్యంతరం తెలపడంతో కేంద్ర వ్యవసాయ మంత్రి శరద్‌పవార్ డిసెంబరు నెలలో నూతన సంవత్సరానికి మూడు రోజుల ముందు దానిని వెనక్కి తీసుకున్నారు. కీలకమైన ఆహార భద్రతా బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం, పలువురు రైతు నేతలు, వ్యవసాయ హితులు ప్రతిపాదించిన రైతు రక్షణ నిధికి ఏ ప్రతిపాదనలు చేయలేదు. 2004లో ప్రవేశపెట్టిన విత్తన బిల్లు, జీవ సాంకేతిక నియంత్రణాసాధికారత బిల్లు, చిల్లర వ్యాపారంలో విదేశీ పెట్టుబడి నిధుల బిల్లు, రైతుల రక్షణకు, పంట భూముల పరిరక్షణ కొరకు, రైతుల పునరావాసం కొరకు ప్రతిపాదిత బిల్లు ఇవేవీ వెలుగుచూడలేదు.
- ★ 2011లో రైతు ఉద్యమాలు ఉవ్వెత్తున ఎగసిపడ్డాయి. రాష్ట్రంలో ప్రతిపక్షనేత చంద్రబాబునాయుడు జాతీయ స్థాయిలో వివిధ పార్టీల అనుసంధానంతో ఏర్పాటైన ఉద్యమ కమిటీకి కన్వీనర్‌గా ఎంపికయ్యారు. ఈ కమిటీలో యుపిఎ, ఎన్‌డిఎ ఫ్రంట్‌లలో భాగస్వాములైన ములయమ్‌సింగ్ యాదవ్, శరద్‌యాదవ్‌లతో పాటు వామపక్షాలు, బిజెడి ఇతర పార్టీలు కలసిరావడం విశేషం. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన వైఎస్ఆర్‌సిపి రైతుల కొరకు కొత్త ప్రణాళికలను ప్రకటించింది. 2011లో రైతుల పక్షాన నిలిచి పోరాటం చేసిన వారిలో చంద్రబాబునాయుడుతోపాటు, లోక్‌సత్తా అధినేత జయప్రకాష్‌నారాయణ్, వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి, పార్లమెంటులో కావూరి సాంబశివరావు, పంట విరామానికి మద్దతుగా బిజెపి అగ్రనాయకులు రాజ్‌నాథ్‌సింగ్, వెంకయ్య నాయుడుతోపాటు సిపిఐ, సిపిఎమ్ జాతీయ నాయకులు కూడా గళం విప్పినవారిలో అగ్రగణ్యులుగా ఉన్నారు.

**రైతులకు లక్షరూపాయల వడ్డీలేని రుణం :**

ప్రతిపక్షాల పోరాటాలకు సిఎం కిరణ్‌కుమార్ రెడ్డి ధీటుగా స్పందించారు. లక్ష రూపాయల వరకు రైతులకు వడ్డీలేని రుణాలను ఆయన ప్రకటించారు. వ్యవసాయాన్ని లాభసాటి వృత్తిగా మార్చేందుకు తీసుకునే అనేక చర్యలలో భాగంగా డైరీల అభివృద్ధికి కొత్త క్షీర అభివృద్ధి మిషన్‌ను ప్రారంభించారు. వ్యవసాయ అనుబంధ రంగాల దిగుబడులకు విలువను జోడించే ప్రక్రియ పరిశ్రమల స్థాపన అవసరాన్ని గుర్తించి వాటి ప్రోత్సాహానికి ప్రత్యేక వ్యూహాలను అమలుచేయనున్నట్లు తెలిపారు. మొత్తానికి రైతుల సంఘటిత ఉద్యమం వారి కోర్కెల సాధనకు అనువుగా 2012లో సమాజంపై, ప్రభుత్వంపై మిక్కిలి ప్రభావం చూపనున్నాయి. 2050 నాటికి 150 కోట్లకు చేరనున్న భారత జనాభాకు ఆహార భద్రత కల్పించేందుకు, తద్వారా వ్యవసాయాన్ని లాభసాటి వృత్తిగా మార్చాల్సిన అవసరాన్ని అందరూ గుర్తించడం నూతన సంవత్సరంలో శుభసూచికం. అయితే రైతులు మాత్రం మరింత సంఘటితపడి తమ మనుగడను కాపాడుకోవడంతో పాటు సాధికారత కొరకు ముందడుగు వేయాల్సిన అవసరం ఉంది. గత సంవత్సరం రైతాంగ ఉద్యమంలో పాల్గొన్న హరిత విప్లవ సారథులందరికీ పేరుపేరునా ఆకుపచ్చ వందనాలు...

– అగ్రిక్లినిక్ డెస్క్



# 15 ఏళ్ళలో పావు మిలియన్ రైతుల ఆత్మహత్యలు

## ఆధునిక మనువుల వివక్షతే పెనుశాపం

గతంలో చాతుర్వర్ణ వ్యవస్థకు నాంది పలికి పంట ఉత్పత్తి దారులను, వృత్తిదారులను శూద్రజాతికిందకు చేర్చిన మనుధర్మ శాస్త్ర అవశేషాలు నేటికీ ప్రతిఫలిస్తూనే ఉన్నాయి. కాలానుగుణంగా శిథిలావస్థకు చేరుతున్న ఆనాటి అధర్మశాస్త్రం నేడు మరో రూపంలో ముందుకు వస్తున్నది. ఆధునిక మనువులు సమాజాన్ని రాజకీయ, వ్యాపార, ఉద్యోగ వర్గాలకు ఒక న్యాయాన్ని, రైతులు, రైతు కూలీలను, ఇతర వృత్తులవారి పట్ల మరో రకంగానూ ప్రవర్తించి, సామాజిక వివక్షతకు గురిచేస్తున్నారు.

రైతుల ఆత్మహత్యల విషయంలోనూ ఇదే రకమైన వివక్షతను సమాజం పాటిస్తున్నది. ప్రస్తుత ప్రభువులకు తమ పాలనలో రైతుల ఆత్మహత్య జరిగిందనే వార్త వింటేనే కంపరమెత్తుతుంది. అదే ఇతర వర్గాలు, సంఘటిత రంగంగా ఉండి, కాస్త పేరున్న వ్యక్తులకు మాత్రం లభించిన ఏనలేని ప్రాధాన్యత వార్తా ప్రసార సాధనాల్లోగాని, ప్రభుత్వ చర్యల్లో కాని కనబడుతుంది.

రైతు ఆత్మహత్య చేసుకున్న వార్త వెలువడటం ఇష్టంలేని పాలకులు, ఆ పరిస్థితి రాకుండా నివారించాలని అభిలషిస్తారని ఎలా నమ్మగలం? అందుకే అనివార్యంగా రైతు మరణాలను వ్యక్తిగతమైనవిగానూ, ఇతర కారణాలను అన్వేషించి ప్రక్కదారి పట్టిస్తారు.

గిట్టుబాటు ధరలు దక్కకో, పంట ఎండిపోతేనో, లేక పండిన పంట అమ్మినా, ఇంట్లోని సర్వస్వం అమ్ముకున్నా, అప్పు తీరకపోతేనో, ఇలా అనేక కారణాల వలన ఆదుకొనే ఆపన్నులు లేక కుడి, ఎడమల దగాకు గురై తమ ఉసురు తామే తీసుకుంటున్నారని సార్వజనీనంగా విశ్వసిస్తున్నా, నిజాన్ని అంగీకరించక పాలక, ప్రతిపక్షాలు 'మీ హయాంలో ఇన్ని జరిగాయి, మా హయాంలో కొన్నే జరిగాయంటూ' ఎదురు దాడుల ద్వారా సమస్యను తప్పుదారి పట్టించడం మనం చూస్తూనే ఉన్నాము.

రైతుల ఆత్మహత్యల విషయంలో జాతీయ క్రైమ్ రికార్డ్ బ్యూరో గత పదహారు సంవత్సరాలలో భారతదేశంలో ఎంతమంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నదీ రాష్ట్రాల వారీగా నివేదికలు సమర్పించింది. రాష్ట్రాల వారీగా వెలువరించిన ఈ లెక్కలను చూసిన తర్వాత ఏ పార్టీ ప్రభుత్వం కూడా తమ హయాంలో జరిగిన ఆత్మహత్యలను కాదనలేని స్థితికి వచ్చింది. అధికారికంగానే రైతులు ఆత్మహత్యల దస్తావేజు కళ్ళముందుండగా ఇక ఎవ్వరూ బొంకడానికి వీల్లేదు. తక్షణ కర్తవ్యంగా పవిత్రమైన వృత్తిలో ఉన్న వ్యవసాయ దారుడు ఎందుకు స్వచ్ఛందంగా ఉరికి పాల్పడుతున్నాడనే వాస్తవిక విశ్లేషణ, తద్వారా రైతులకు సామాజిక వివక్షత బదులు, న్యాయం చేయడం ఒక్కటే లక్ష్యంగా ఉండాలి.

ఎన్.సి.ఆర్.బి. నివేదిక ప్రకారం, 1995 నుండి 2010 వరకు 16 సంవత్సరాల కాలంలో 2,56,913 మంది రైతులు భారతదేశం మొత్తం మీద ఆత్మహత్యలకు పూనుకున్నట్లు స్పష్టమైన నివేదిక ప్రస్తుతం సమాజం ముందుంది. అంటే దేశంలోని పావు మిలియన్ సభ్యులు, దేశం ఈశాన్య భాగంలోని ఒక చిన్న రాష్ట్రమంతా జనాభా ఆత్మహత్యలకు ఒడిగట్టిందంటే అందులో దాగి ఉన్న విషాదాన్ని, మానవత్వ కోణాన్ని మనం అర్ధం చేసుకోవాలి. దురదృష్టవశాత్తు ఈ సంస్థ 1995 నుండే అధికారికంగా లెక్కలు సేకరించడంతో, అంతకుముందు సంవత్సరాలలో జరిగిన ఆత్మహత్యల వివరాల సంఖ్యలు లేవు.

మానవజాతి చరిత్రలోనే ఒకే వృత్తికి చెందినవారు ఇన్ని లక్షల ప్రజలు బలవంతంగా తమ ప్రాణాలను తామే తీసుకోవడం బహుశా స్వతంత్ర్య భారతంలోనే జరిగి ఉండవచ్చు.

దేశానికి అన్నంపెట్టే రైతన్న, రైతే దేశానికి వెన్నుముకగా ప్రకటించుకుని మురిపంచెందే నాయకులు, 'తిండి, బట్ట, ఇల్లు' సిద్ధాంతం అతి ముఖ్యమైతే, దానిలోని ప్రాథమిక ఉత్పత్తిదారుడైన రైతు శలభంలా మాడిపోతుంటే, మానవత్వం మంటగలిసిపోతుంటే ఈ దేశంలో వారికి బ్రతకడానికి అర్ధంలేనపుడు ఏమౌతుందీ సమాజం? ఎటు పోతుందీ సంఘం, వ్యవస్థ?

రైతుల ఆత్మహత్యల గురించి విశ్లేషించవలసి వస్తే, ఆత్మహత్యలలో మూడింత రెండు వంతుల మంది ఐదు రాష్ట్రాలలోని వారే కావడం విశేషం. మహారాష్ట్ర, కర్నాటక, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాలలో ఆత్మహత్యలు అధికంగా జరిగాయి.

ఈ ఐదు రాష్ట్రాలలో చత్తీస్‌ఘడ్ తప్ప మిగిలిన నాలుగు రాష్ట్రాలు సంపన్న రాష్ట్రాలే కావడం విశేషం. అంటే దీనర్థం సంపద పంపిణీలోనూ, సామాజిక సంక్షేమంలోనూ పేద, బక్క చిక్కిన రెతులకు వాటా దక్కలేదని వారి హక్కులను ప్రభుత్వం పట్టించుకో కుండా విక్షతకు గురిచేసిందనేది స్పష్టమైన అర్థంగా భావించవద్దు. అంతేకాకుండా రైతాంగ భద్రత, ఆహార భద్రత అనే రెండు పెద్ద అంశాలు ఈ ప్రాంతంలో శాంతి భద్రతల పరిస్థితిని ప్రభావితం చేశాయని భావించవచ్చు. ఆయా రాష్ట్రాలలో ప్రబలంగా ఏర్పడిన అభద్రత, తీవ్రవాద వామపక్ష ఉద్యమానికి ప్రేరణగా నిలచిందనడంలో సందేహంలేదు.

ఇక వ్యవసాయం పట్ల పెరిగిపోయిన నైరాశ్యం వలన 2001 నాటికి దేశ వ్యాప్తంగా సుమారు 70 లక్షల మంది రైతులు వ్యవసాయం నుండి తప్పుకున్నట్లు అంచనాలు తెలుపుతున్నాయి. అంతేకాకుండా వ్యవసాయ యజ్ఞానికి ఛోదకుడిగా ఉన్న రైతును నమ్ముకుని ఉన్నవారు అనేక రెట్ల మంది కూడా వ్యవసాయానికి దూరమైనట్లు ఈ నివేదికలు తెలుపుతున్నాయి. 2011 లెక్కలు ఇంకను బయటికి రావలసి ఉంది. అవి కూడా వ్యవసాయం చేస్తున్న రైతుల సంఖ్య మరింత క్షీణించినట్లు తెలుపుతాయనడంలో సందేహం లేదు.



గత 10 సంవత్సరాల కాలంలో సెజ్‌ల పేరుతో రైతుల వద్దనుండి లాకున్న పొలాలు రియలెస్టేటులుగా మారిపోయి సంపన్న వర్గాల చేతులలోకి వెళ్ళిపోయాయి. భూసంస్కరణల ద్వారా లభించిన పేద రైతుల భూమిహక్కును తిరిగి పట్టణ సంపన్న వర్గాలు లాక్కొనే పరిస్థితి దాపురించింది. ఈ పరిణామంతో అనేక మంది భూమిలేని పేదలుగా రూపాంతరం చెంది తమ పవిత్ర వ్యవసాయ వృత్తికి దూరమైనారు. వ్యవసాయ సంక్షోభానికి ఇటువంటి పరిస్థితులన్నీ దారితీసి రైతులను నిరుపేదలుగా సమాజం ముందుకు నెట్టివేస్తున్నాయి. ఇటు ఉన్న భూములను కోల్పోయి అటు ఉపాధికి కూడా దూరమై రైతన్నలు కౌలు రైతులుగా, భూమిలేని నిరుపేద కూలీలుగా కుటుంబ భారం, అప్పుల బాధ భరించలేక ఆత్మహత్యలకు వడిగడుతున్నారు.

విశ్లేషకుల అంచనా ప్రకారం 2009తో పోలిస్తే 2010లో ఆత్మహత్యల సంఖ్య తగ్గినట్టు కనిపించినప్పటికీ, వాటి తీవ్రత, కొనసాగుతున్న సంక్షోభ తీవ్రత వలన అధికమయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

**1995-2010 మధ్య జరిగిన రైతుల ఆత్మహత్యల వివరాలు-అఖిల భారత స్థాయిలో...**

| సంవత్సరం | సంవత్సరాంతానికి ఆత్మహత్యల సంఖ్య |
|---|---|
| 1995 | 19,720 |
| 1996 | 13, 729 |
| 1997 | 13,622 |
| 1998 | 16,015 |
| 1999 | 16,082 |
| 2000 | 16,603 |
| 2001 | 16,415 |
| 2002 | 17,971 |
| 2003 | 17,164 |
| 2004 | 18,241 |
| 2005 | 17,131 |
| 2006 | 17,060 |
| 2007 | 16,632 |
| 2008 | 16,196 |
| 2009 | 17,368 |
| 2010 | 15,964 |
| **మొత్తం : 1995-2010 వరకు** | **2,56,913** |

## ఆత్మహత్యల పరంపర

- ప్రపంచం మొత్తంలో ఇతరుల కంటే ఎక్కువ మంది ఆత్మహత్యలు చేసుకున్నది రైతులే.
- ఉత్తర, మధ్య అమెరికాలో సాధారణ ప్రజానీకం కంటే రెండు రెట్లు అధికంగా రైతుల ఆత్మహత్యలున్నాయి.
- బ్రిటన్‌లో వారానికి ఒక రైతు ఈ రకంగా మరణిస్తాడు.
- భారత్‌లో ప్రతి 32 నిమిషాలకు ఒక రైతు ఆత్మహత్య చేసుకుంటున్నాడు.
- వ్యవసాయంలో పారిశ్రామిక ఉత్పత్తుల వరవడి ప్రారంభం కావడంతో పోటీని తట్టుకోలేక చిన్న, సన్నకారు రైతులు ఒత్తిడికి గురై చనిపోతున్నారు.

## ఆత్మహత్యలు ఎందుకు?

- ప్రపంచంలో వివిధ మానవహక్కులు, శాస్త్రవేత్తల పరిశోధనలో వెల్లడైన అంశాలు.
- ఆర్థిక ఒత్తిళ్ళు, కరువు, వరదలు తరచుగా సంభవించి పంట నష్టపోయి, వ్యవసాయం సంక్షోభంలో పడి, పెట్టుబడికి తెచ్చిన అప్పును తీర్చలేని సమయంలో రైతులు ఆత్మహత్యలకు పాల్పడతారు.
- ప్రభుత్వ విధాన నిర్ణయాలు, ప్రకృతి వైపరీత్యాలు, పురుగులు, తెగుళ్ళు ప్రబలడం, పంటలు, భూములను కోల్పోవడం, సమాజంలో ఆదరణ లేమి, అక్కున చేర్చుకునే వారు కరువైన స్థితిలో నిరాశకు గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.
- సామాజిక వివక్షతకు గురైనపుడు, ఒంటరివాడినని, చేయి అందించే దిక్కు లేనపుడు అనివార్య పరిస్థితుల్లో ఆత్మహత్యలకు పాల్పడతారు.
- మానసిక ఆరోగ్యానికి, ఒత్తిళ్ళకు గురైనపుడు, సరైన మానసిక వైద్యుల పర్యవేక్షణలో చికిత్స జరగినపుడు రైతులు ఆత్మహత్యలకు పాల్పడతారు. అదే విధంగా నిరంతరం పురుగు మందులు స్ప్రే చేయడం, విష రసాయనాలతో సహజీవనం కూడా మెదడును ఒత్తిడికి గురిచేస్తాయని అధ్యయనాలు తెలుపుతున్నాయి.

## అందని రుణ సహాయం

- ప్రపంచ స్థాయి నాణ్యతతో ఉత్పత్తి రంగంలో పోటీ పడాలంటే అత్యధిక రేటు పెట్టి విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల కొరకు డబ్బు వెచ్చించి దిగుబడులు సాధించాలి.
- అభివృద్ధి చేసిన విత్తనాన్ని రెట్టింపు ధరతో కొనేందుకు తగినంత విస్తృత స్థాయిలో రుణం కావాలి.
- కాని ప్రభుత్వాలు అందుకు సహకరించే పరిస్థితి లేకపోవడంతో చిన్న రైతులు నిరాశకు గురౌతున్నారు.
- ఆంధ్రప్రదేశ్‌లో నలభైలక్షల రైతుల్లో కేవలం లక్ష మందికి మాత్రమే రుణ సౌకర్యం లభిస్తుంది.
- చాలామంది చిన్న రైతులు, కౌలు రైతులు బ్యాంకు రుణాలకు అర్హులు కాకపోవడంతో తప్పనిసరిగా వడ్డీ వ్యాపారులపై ఆధారపడి 20 శాతం పైగా చెల్లించి రుణం తీసుకునే పరిస్థితి.
- చాలా సందర్భాలలో భూమిని తాకట్టుపెట్టి రుణాలు తీసుకొని వాటిని చెల్లించలేక తెగనమ్ముకోవడం జరిగింది.
- అరకొర ఆదాయంతో జీవనాన్ని గడుపుతున్న రైతన్నపై మూలిగే నక్కలా



అప్పుడప్పుడూ తనతోపాటు కుటుంబ సభ్యులలో ఎవరైనా తీవ్రమైన అనారోగ్యం పాలుకావడం, పెళ్ళీడుకొచ్చిన కుమార్తెకు వివాహం వంటి ఒత్తిళ్ళు ఏర్పడి, ఖర్చులు భరించలేక విపరీత పరిణామాలు ఏర్పడతాయి.

- కరువు ప్రాంతంలో ఆత్మహత్యలు అంటురోగంలా ప్రబలుతాయి. అందుకే చాలామంది రైతులు సస్యరక్షణకు వినియోగించే మందునే త్రాగి చనిపోతుంటారు.
- **16 ఏళ్ళలో భారత్ మొత్తం మీద ప్రమాదాలు, ఇతర ఆత్మహత్యల సంఘటనలు మనదేశంలో కేవలం వేల సంఖ్యలో ఉండగా, నేషనల్ క్రైం బ్యూరో లెక్కల ప్రకారం కేవలం రైతుల ఆత్మహత్యల సంఖ్య 2010 వరకూ 2,55,913 మంది కావడం ఆశ్చర్యం కలిగించక మానదు.**

## అర్జున్ సేన్ గుప్తా నివేదిక ప్రకారం

- రైతుల ఆత్మహత్యల్లో 86.5 శాతం ఆర్థిక సమస్యల వల్లేనని సర్వేల్లో తేలింది.
- భారతీయ క్రైం బ్యూరో నివేదికల ప్రకారం లెక్కలు చూస్తే మానవ చరిత్రలో రైతుల ఆత్మహత్యల వంటి ఘోర పరిణామాలు మనల్ని కలిచి వేయకమానవు. ఆ లెక్కల ప్రకారం
- భారతదేశంలో 2007 ఒక్క సంవత్సరంలోనే ఆత్మహత్యలు చేసుకున్న వారి సంఖ్య 16,632 మంది.
- దేశంలో రైతుల తలసరి ఆదాయం : రూ. 2,115/-
- రాష్ట్రంలో 2007లో ఆత్మహత్యల సంఖ్య : 1797 మంది.
- రాష్ట్రంలో అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతుల సంఖ్య : 82%

**– అగ్రిక్లినిక్ డెస్క్**


# జనవరి 18న ప్రకాశం జిల్లాలో మహా రైతు సదస్సు

నోవా అగ్రిటెక్ కంపెనీ తలపెట్టిన ఆధునిక మిరపసాగు యజ్ఞం విజయవంతమైన నేపథ్యంలో ప్రకాశం జిల్లా, మార్టూరు మండలం, జొన్నతాళి గ్రామం, ఎన్.హెచ్-5 పెట్రోల్ బంక్ ప్రక్కన గల నోవా ఆధునిక మిరపసాగు వ్యవసాయ క్షేత్రంలో ఈ నెల 18వ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు **మహా రైతు క్షేత్ర ప్రదర్శన – సదస్సు**ను ఏర్పాటు చేసింది.

**వివరములకు మరియు రిజిస్ట్రేషన్ కొరకు సంప్రదించండి :**

**పుల్లెల అజయ్‌బాబు**, రీజనల్ మేనేజర్ - గుంటూరు, ఫోన్ : 9177998789
**ఉప్పలపాటి శ్రీరామమూర్తి**, క్షేత్ర పర్యవేక్షకులు, 9652892585
**వి. సుధాకర్**, ఫీల్డ్ ఆఫీసర్, నోవా అగ్రిటెక్ ప్రై. లిమిటెడ్, ఫోన్ : 7842061789




# సేద్యం ఆధునీకరణకు "సిఎం" పిలుపు

# నాబార్డు భారీ రుణ ప్రణాళిక లక్ష్యం రూ. 85,326 కోట్లు

వ్యవసాయాన్ని లాభసాటి వృత్తిగా మార్చే ప్రక్రియలో బ్యాంకులు సామాజిక బాధ్యత నిర్వర్తించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి ఉద్బోధించారు. జాతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాంకు(నాబార్డు) డిసెంబరు 27న నిర్వహించిన రుణ సదస్సులో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. వ్యవసాయ వాణిజ్య రంగాల అభివృద్ధికి తక్కువ వడ్డీకి రుణాలు లభించాలని, ఈ సూత్రానికి అనుగుణంగానే సకాలంలో రుణాలు చెల్లించే రైతులకు లక్ష రూపాయల వడ్డీలేని రుణాన్ని కల్పిస్తున్నామని, ఈ రబీ నుండి ఈ పథకం అమలవుతుందని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా వెల్లడించారు. వ్యవసాయ రుణాలపై వడ్డీ మాఫీతోపాటు అవసరమైనప్పుడు రీషెడ్యూలు చేసేందుకు రిజర్వు బ్యాంకు నిర్ణయం తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.




వ్యవసాయాన్ని ఆధునీకరించి, ప్రస్తుత సమస్యలను అధిగమించేందుకు, తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించేందుకు యాంత్రీకరణ ఆవశ్యకతను బ్యాంకులు గుర్తించాలని, మార్కెట్ సంక్షోభానికి పరిష్కారంగా తమ సరుకులను నిల్వ చేసేందుకు శీతలీకరణ, గిడ్డంగుల సౌకర్యం పెద్ద ఎత్తున కల్పించాలని సూచించారు. రైతుల పెట్టుబడికి, పంటనష్ట పరిహారానికి మధ్య పొంతనలేని పంటల భీమా పథకంలో మార్పుచేయాలని ముఖ్యమంత్రి కోరారు. గ్రామీణాభివృద్ధికి విశేష కృషి జరుపుతున్న నాబార్డు రైతులకు అదనపు ఆదాయాన్ని కల్పించే విధంగా పాడి, మత్స్యపరిశ్రమ, ఉద్యానరంగాలకు రుణపరపతి పెంచాలని కోరారు. వచ్చేనెల నుండి కోటి మంది మహిళలకు వడ్డీలేని రుణాలు ఇవ్వనున్నట్లు గుర్తుచేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నాబార్డు 2012-13 రుణ ప్రణాళిక పత్రాన్ని విడుదల చేశారు. ఈ ప్రణాళిక లక్ష్యం రూ. 85,326 కోట్లుగా ఉందని సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్‌కె మిత్ర వివరిస్తూ అందులోని లక్ష్యాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి ఆనం రామ్‌నారాయణరెడ్డి, గ్రామీణాభివృద్ధి మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, నాబార్డు ఆంధ్రప్రదేశ్ ప్రాంత మేనేజర్ పి. మోహనయ్య తదితరులు పాల్గొన్నారు.

– అగ్రిక్లినిక్ డెస్క్



# భవిష్యత్ వ్యవసాయంపై ఎన్.ఆర్.ఐ. మేధోమధనం

## జనవరి 11న గుంటూరుకు తరలిరానున్న శాస్త్రవేత్తల తారాతోరణం


**అమెరికాలో స్థిరపడిన ప్రముఖ విద్యావేత్తలు స్వదేశంలో రైతులకు సహాయపడేందుకు లాభాపేక్ష లేకుండా స్థాపించిన ఎన్ఆర్ఐ అగ్రిటెక్ కంపెని అనతికాలంలోనే తన లక్ష్యాలకు చేరువైంది. వినూత్నమైన హైబ్రిడ్, వైవిధ్య రకాల విత్తనాలను తయారు చేసి వేరువేరు పంటలలో రైతులకు సరఫరా చేయడం, వ్యవసాయాన్ని సమృద్ధికరంగా నిర్వర్తించే దశలో ప్రధానమైన విత్తనాన్ని నాణ్యతా రూపంలో అందజేయడంలో ఈ సంస్థ పేరెన్నికగన్నది. దేశంలో వ్యవసాయ విప్లవ ఫలితంగా గణనీయమైన ఉత్పత్తులను పెంచి స్వావలంబన సాధించాము. అయితే విపరీతంగా రసాయనాలను వినియోగించడం వలన, సాధించిన ఫలితాలు భవిష్యత్‌ను అందకారంలోకి నెట్టివేశాయి. భూసారం తగ్గిపోవడం, నీటి ఎద్దడి, దిగుబడుల సామర్థ్యం క్షీణించడం, జన్యుపరమైన నష్టాలు, ఉత్పత్తి ఖర్చు పెరిగిపోవడం, మార్కెట్ సౌకర్యాలు అస్థవ్యస్థంగా ఉండడం వ్యవసాయ రంగాన్ని సంక్లిష్టం చేశాయి. ఈ సందర్భంలో భూమి, ఇతర సహజ వనరులు తమ స్వభావాన్ని కోల్పోకుండా చేసి వైవిధ్య విధానంలో ఆహారాన్ని ఉత్పత్తి చేయడంతో పాటు, రైతులకు వ్యవసాయం లాభసాటిగా ఉపయోగపడేటట్లు చేయడం కర్తవ్యంగా ఎన్ఆర్ఐ అగ్రిటెక్ కంపెనీ మరో వ్యవసాయ విప్లవానికి సిద్ధపడే వ్యూహాన్ని అమలుపరుస్తూ విజన్ 2020 వైపు కదులుతున్నది. శాస్త్ర దృక్పదంలోనూ, ప్రకృతి, రైతులను ఉత్తేజపరుస్తూ, ఆహారతయారీతో పాటు పోషక విలువలు మరియు జాతి జనులందరికీ సమృద్ధి వ్యవసాయం ద్వారా ఆహారభద్రతను కల్పించడం ఈ దార్శనికత లక్ష్యంగా సంస్థ భావిస్తుంది.**

ఈ నేపథ్యంలో వ్యవసాయ భవిష్యత్‌పై జనవరి 11వ తేదీన గుంటూరు హోటల్ గ్రాండ్ నాగార్జునలో ఒకరోజు సెమినార్‌ను నిర్వహించనున్నది. ఈ సెమినార్‌లో పాల్గొననున్న ప్రముఖులలో జవహర్‌లాల్‌నెహ్రూ కృషీ విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సలర్ డా॥ జి. కల్లు, ప్రతిష్టాకరమైన ఖర్గపూర్ ఐఐటి సంస్థ ప్రొఫెసర్ ఎస్.కె. సేన్, కెనడాలో పరిశోధనలు చేస్తున్న డా॥ జగదీష్‌కుమార్, జవహర్‌లాల్‌నెహ్రూ కృషీ విశ్వ విద్యాలయం విత్తన నిపుణులు ప్రొఫెసర్ ఎస్.కె. రావు, ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం వరి పరిశోధనా ప్రధాన శాస్త్రజ్ఞులు డా॥ పి.వి సత్యన్నారాయణ, కూరగాయ విత్తనాల పరిశోధనా సంస్థ (ఐఐహెచ్‌ఆర్) ప్రధాన శాస్త్ర వేత్త డా॥ మాధవీరెడ్డితో పాటు ఎన్ఆర్ఐ అగ్రిటెక్ చైర్మన్ డా॥ ఆలపాటి రవీంద్ర, ఈనాడు అన్నదాత, ఈటీవి

చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డా॥ వీరపనేని రంగారావు తదితరులు ఈ సదస్సులో పాల్గొననున్నారు.

2020 నాటికి భారత్ ప్రపంచంలో ప్రధాన వ్యవసాయ శక్తిగా ఎదగడానికి కావలసిన నూతన నిర్దేశకాలను, ముఖ్యంగా వ్యవసాయం లాభసాటి వృత్తిగా మార్చేందుకు కావలసిన వ్యూహాలను ఈ సెమినార్‌లో చర్చిస్తారు. దీనిలో శాస్త్రజ్ఞులు, విధాన నిర్ణేతలు, అభివృద్ధి అధికారులు, వ్యవసాయ ఉత్పాదక సంస్థలు (ఇన్‌పుట్) మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొననున్నారు.

**మాతృభూమికి పసిడి కాంతులద్దుతున్న ప్రవాసాంధ్రుల సంస్థ - ఎన్‌ఆర్‌ఐ :**



**పసిడి యజ్ఞంలో ప్రముఖులు డా॥ ఎ. రవీంద్ర, చైర్మన్, ఆలపాటి రాజేంద్రప్రసాద్, మేనేజింగ్ డైరెక్టర్, డా॥ ఆలపాటి సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్**

తెలుగువాడెక్కడున్నా అక్కడ మహోన్నత తేజం అలరారుతుంది. వెనుకటికి మహాభారతగాథలో ధర్మరాజున్నచోట పొలాలు పసిడి కాంతులతో వికశిస్తాయని, పాడిపంటలతో అలరారుతుంటాయని మనం చదువుకున్నాం. అదే తెలుగు రైతుకూ వర్తిస్తుంది. నీటి చాలును అనుసరించి ప్రపంచాన్ని చుట్టివచ్చి, సింహాలు తిరిగే సీమలో నాగేటి చాలును నడిపి ప్రపంచానికి ఆదర్శ వ్యవసాయ నిపుణత నేర్పిన, నేర్పుతున్న ఘనత మనవాడిదే. ఆఫ్రికా కీకారణ్యాలలో, అరివీర భయంకరంగా మృగాలు గర్జించే సీమలో గులాబీలు పండించినా, వంశధార, నాగావళి, గోదావరి, కృష్ణ, పెన్న, కావేరి నదుల మధ్య మహోన్నత వ్యవసాయ యజ్ఞం చేస్తున్న ఘనత వహించడం మనవారికే దక్కుతుంది. శాస్త్రవేత్తలైనా, వ్యవసాయానికి సంబంధం లేని సమాచార సాంకేతిక విప్లవ రథసారధులైనా, డాక్టర్లైనా, యాక్టర్లైనా ఏదేశమేగినా ఎందుకాలిడినా, ఏ పీఠమెక్కినా ఎవ్వరేమన్నా, తెలుగుజాతి అంతా ఒక్కటేననే స్ఫూర్తి వారి మదిలో మెదిలింది. ఈ జాతి జీవనంలో తామూ పాలు పంచుకోవాలని, తాము పుట్టిపెరిగిన గ్రామాల్లో పైర్లు పచ్చగా ఉండాలని, తమను పెంచి పోషించిన పెద్దల ఔన్నత్యం, ఆత్మగౌరవం చిన్నబోరాదని, భావించి, తెలుగురైతులు మోస్తున్న కష్టాలను తామూ కొంత పంచుకోవాలని, తామున్న దేశాలలో అమలవుతున్న అత్యంత సాంకేతిక పరిణతి తమ రైతులకు ఆలంబనగా ఉండాలని కోరుకుంటూ, అంకితభావంతో స్థాపించిన సంస్థ ఎన్‌ఆర్‌ఐ అగ్రిటెక్. వ్యవసాయమే ప్రధాన వృత్తిగా కొనసాగుతున్న మనదేశంలో కాలగమనంలో వచ్చిన మార్పుల వలన రైతులు ఏటా ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొనుచున్నారు. గ్రామీణ నేపథ్యం నుండి ఉన్నత స్థితిని అందుకొని, అమెరికాలో స్థిరపడిన ప్రవాసాంధ్రులు అభ్యుదయ భావాలతో, గ్రామీణాభివృద్ధికి సాయంచేయవలెననే దృఢ సంకల్పంతో ఎన్‌ఆర్‌ఐ అగ్రిటెక్ సంస్థను 2008లో స్థాపించినారు.

రైతుల ఆదాయము పెంచడానికి చీడ పీడలను తట్టుకొని అధికదిగుబడులనిచ్చే రకములను, సంకరజాతి విత్తనాలను ఉత్పత్తి చేయుట / సాగుఖర్చు తగ్గించడానికి నూతన సాంకేతిక పరిజ్ఞానంపట్ల రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించి, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి, వారు ప్రగతి పథంలో సాగేందుకుతమవంతు కృషి చేస్తున్నది. స్వలాభాపేక్షలేకుండా, రైతుసేవే ప్రధాన కర్తవ్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వ హించేందుకు మనరైతులకు సుపరిచితులైన ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త డా॥ ఆలపాటి సత్యనారాయణ నేతృత్వంలో పరిశోధనలు కొనసాగించబడుచున్నవి. సంస్థను స్థాపించిన అనతి కాలంలోనే (4సం॥లు) వివిధపైర్లలో, మేలైన వంగడాలను, సంకరజాతి విత్తనాలను రూపొందించి రైతులకు అందించారు. ఈ సంస్థ ఈ లక్ష్యాలను నెరవేర్చేందుకు అంకితభావంగల శాస్త్రవేత్తలకు బాధ్యతలు అప్పగించి, ఆధునిక పరిశోధనలకు, అభివృద్ధికి అవసరమైన విత్తన క్షేత్రాలను సమకూర్చింది. తాడికొండ మండలం, నిడుముక్కల గ్రామంలో నిర్వహిస్తున్న విత్తన క్షేత్రాన్ని పరిశీలిస్తే, ఎవ్వరికైనా ఈ విషయం ఇట్టే తెలిసిపోతుంది. చెరుకుపల్లి మండలం, గూడవల్లి గ్రామంలోని వరి. అపరాల పరిశోధనా కేంద్రం డా॥ ఆలపాటి ప్రతిభకు, అంకిత భావానికి, నిదర్శనంగా మనం భావించవచ్చు. ప్రభుత్వ పరిశోధనా కేంద్రాలను తలదన్నే విధంగా, అంతర్జాతీయ ప్రమాణాలతో, మొదటి సస్య విప్లవంలో వీరునిగా ఉన్న అనుభవంతో, సుమారు 70 ఏళ్ళ ప్రాయంలో అలుపెరుగని సేనానిగా ఆయన తెలుగుజాతికి సమర్పిస్తున్న వరి విత్తనాలు, అపరాలు అపూర్వమైనవి. అంతేకాదు ఎన్‌ఆర్‌ఐ సంస్థలలో విద్యార్థుల ఆరోగ్యం కొరకు మంగళగిరి సమీపంలోని కాజ గ్రామంలో నిర్వహిస్తున్న సేంద్రియ కూరగాయల సాగు ఎన్‌ఆర్‌ఐ అగ్రిటెక్ వారి సామాజిక బాధ్యతకు నిదర్శనంగా పేర్కొనడంలో ఏమాత్రం సందేహం లేదు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా నాలుగేళ్ళ క్రితం ప్రారంభమైన విత్తన ఉత్పత్తి క్రమేణా రాష్ట్ర వ్యవసాయ రంగంలో నూతన ఒరవడులకు కేంద్ర బిందువు కానున్నదనడంలో సందేహం లేదు. ఈ సంస్థ నుండి వెలువడుతున్న పేరెన్నికగన్న వివిధ పంటల విత్తనాలు..

| | |
|---|---|
| మిరప | సాయి, జయ, శివాని, సూర్య |
| వరి | రవి, అపర్ణ |
| బెండ | లక్ష్మి |
| కంది | రాజ |
| పెసర | అమూల్య |
| మినుము | కృష్ణ |
| చిక్కుడు | పవన్ |
| మొక్కజొన్న, అలసంద, ప్రత్తి, సోయాచిక్కుడు, నువ్వులు, కూరగాయలు | |

**విత్తన వ్యాపారంతోపాటు - సాగులో శిక్షణ కూడా...**

- భూసార సంరక్షణ (ఆరోగ్యమైన పంటలకొరకు మేలైన భూమి యాజమాన్యంపై శిక్షణ)
- పంటల యాజమాన్యంలో ఖర్చుతగ్గించు పద్ధతులు.

- ✧ హైబ్రిడ్ విత్తనోత్పత్తిలో శిక్షణ తద్వారా స్వయం ఉపాధిపొందే మార్గాలు.
- ✧ రైతులకు అవసరమైన మేలైన విత్తనం వారే ఉత్పత్తి చేసుకునేపద్ధతులు.
- ✧ గ్రీన్‌హౌస్, పాలిహౌస్‌లలో కూరగాయల పెంపకం.
- ✧ సేంద్రియ వ్యవసాయం.
- ✧ పెరటి తోటల పెంపకం
- ✧ శ్రీ వరి సేద్యం.
- ✧ హైబ్రిడ్ రకాల నారు పెంచడము.
- ✧ పసుపులో విత్తనఖర్చు తగ్గించుకోవడము మొదలైనఅంశాలు రైతులకుబాగా ఉపయోగపడ్డాయి.

వీరు రూపొందించిన సాయి హైబ్రిడ్ మిరప, రవి వరి రకము, రాజ కంది, హైబ్రిడ్ బెండ లక్ష్మి మొదలగునవి రైతుల విశ్వాసం పొందాయి.

## 'రవి' వరి :



వరిలో నిలిచిపోయిన దిగుబడులు, సాగుఖర్చులు పెరిగి,దిగుబడులు పెరగక గిట్టుబాటు ధరరాక రైతులు ఎంతో నష్టపోతున్నారు. ఈ నష్టాలను భరించలేక 2011 సం॥లో ఖరీఫ్ సీజనులో రైతులు పంటశెలవు కూడా ప్రకటించుకోవడం అందరికితెలిసిందే. ప్రస్తుతము సాగులో ఉన్న అధిక దిగుబడులిచ్చే రకాలకన్నా అధిక దిగుబడి ఇవ్వగలిగిన వరి రకం రవి. అధిక దిగుబడులతో ఈరకము, వరిసాగు కూడా రైతులకు గిట్టుబాటవుతుందనే నమ్మకం, ధైర్యం కలిగించగలిగింది.

### 'రవి' వరి లక్షణాలు :

- ★ కాలపరిమితి 130-135 రోజులు
- ★ మధ్యస్త ఎత్తుగా పెరుగుతుంది. (105-110 సెం.మీ.)
- ★ పిలకశక్తి మధ్యస్థం
- ★ పిలకలు ధృఢముగా ఉంటాయి
- ★ సకాలములో కోస్తే పైరు పడిపోదు.
- ★ బియ్యం దిగుబడి 66శాతం, సూపర్ ఫైన్
- ★ కంకిలో 650-750 గింజలు ఉండి అత్యధిక దిగుబడులు సాధించడానికి అనువైనది. ఎకరాకు 50 బస్తాల పైగా దిగుబడి సాధిస్తున్నారు.
- ★ 3 వారాల వరకు నిద్రావస్త ఉండి కోతదశలో వర్షాలు పడినా వెన్నుమీద మొలకెత్తదు.
- ★ దోమపోటు, ఎండాకు తెగుళ్ళను తట్టుకొంటుంది మరియు తక్కువ మోతాదు ఎరువులతో ఎక్కువ దిగుబడి వస్తుంది, కాబట్టి సాగు ఖర్చు తక్కువ.
- ★ చౌడు భూములకు కూడా అనువైనది.
- ★ సాంబామసూరికన్నా 25% అధికదిగుబడి ఇచ్చుటచే రైతులకు సగటున ఎకరాకు రూ 10,000 అదనపు ఆదాయము వచ్చును.

## హైబ్రిడ్ మిరప 'సాయి' :



వైరస్ తెగుళ్ళను, పైముడతను, అధిక తేమను తట్టుకొని రైతుపొలాల్లో 50క్వి. పైగా నాణ్యమైన, దిగుబడి ఇవ్వగలిగిన హైబ్రిడ్ మిరప సాయి

### హైబ్రిడ్ మిరప 'సాయి' లక్షణాలు.

- ★ మొక్క గుబురుగా పెరుగుతుంది.
- ★ కణుపుల మధ్య దూరం తక్కువ, కాబట్టి కాపు చిక్కన.
- ★ ఆకులు చిన్నవి, ముదురాకు పచ్చరంగులో ఉంటాయి, తక్కువ ఎరువులతో ఎక్కువ పంట పండుతుంది
- ★ కాయ పొడవు, (9.7 సెం.మీ.), లావు(4.3 సెం.మీ.) మధ్యస్తం
- ★ పండు మిరప కాయలు నాణ్యమైన నిగారింపు ఎరుపు రంగు కలిగి ఉంటాయి.
- ★ సగటు దిగుబడి ఎకరాకు 30-35 క్వి అత్యధికముగా ఎకరాకు 52-55 క్వి.వరకు ఎండుమిర్చి దిగుబడి రైతులు సాధించారు
- ★ పై ముడతను తట్టుకోగలదు.
- ★ 2010 లోఅధిక వర్షాలలోకూడా ఉరకను తట్టుకొని, హైబ్రిడ్ మిరప సాయి అధిక దిగుబడులనిచ్చిరైతుల మన్ననలను పొందినది.

## 'రాజ' కంది



సాగులో వున్న ఇతర రకాల కన్నా నాణ్యమైన అధిక దిగుబడినిచ్చి, మెట్టసాగులో రైతులకు గణనీయమైన లాభాలను చేకూరుస్తున్నది.

### 'రాజ' కంది లక్షణాలు

★ మధ్యస్త ఎత్తు గుబురుగా పెరుగుతుంది, కాబట్టి యాజమాన్యము తేలిక

★ కాండము లేత ఆకుపచ్చని రంగులో దృడముగా ఉంటుంది.

★ ప్రధాన కొమ్మలు పొడవు, కొమ్మ పొడవునా జడకాపు కాస్తుంది, కాబట్టి కొమ్మలు పొడవుగా పెరగడానికి పైరు బెట్టకు గురి కాకుండా చూచుకో వాలి.

★ కాపు చిక్కన

★ కాయలు పెద్దవి, లేత ఆకుపచ్చగా ఉంటాయి.

★ కాయలో గింజలు ఎక్కువ (4-6)

★ గింజలు ఎరుపు, పెద్దవి 100 గింజల బరువు (12-14గ్రా )

★ పంట కాలము 160 రోజులు, చివరి దశలో బెట్టకు గురి కాకుండా ఆశించిన దిగుబడులు పొందగలరు.

★ అన్ని ప్రాంతాలకు అనువైన రకము.


★ వరి చేల గట్లపై కూడ నాటుకోవచ్చును.

★ సాగులో ఉన్న అన్ని కంది రకాలకన్నా పూతకాలము తక్కువగా (20- 25రో)ఉన్నందువలన సస్యరక్షణ ఖర్చుతగ్గును. సాధారణ రకాల పూత కాలము 60-65 రో.

★ అధిక దిగుబడులతో(ఎకరాకు 10-12 క్వి) రైతులలో బహుళ ప్రాచుర్యం పొందినది.

★ ఒకేసారి కోతకు వస్తుంది.కాయల కొమ్మలు కోసిన తరువాత నీరు పెడితే కార్శి పంట నుండి కూడా ఎకరాకు 3-4క్వి. అదనపు దిగుబడులు కూడా సాధించడానికి అనువైన రకము.

## 'అమూల్య' పెసర



పల్లాకు తెగులు వలన అపరాల విస్తీర్ణం తగ్గుముఖంపట్టిన వేళ, తెగులును తట్టుకొని మెట్ట, మాగాణి సేద్యాలలో నాణ్యమైన అధిక దిగుబడులలో రైతుల మన్నన పొందుతూ ఉంది.

## హైబ్రిడ్ బెండ 'లక్ష్మి'



పల్లాకు తెగులును తట్టుకొని, నాణ్యమైన అధిక దిగుబడినిచ్చేరకము.

### హైబ్రిడ్ బెండ 'లక్ష్మి' లక్షణాలు

★ 3-4 కొమ్మలతో మధ్యస్త ఎత్తుగా పెరుగుతుంది.

★ ఆకులు ఐదు భాగములుగా చీలి ముదురాకు పచ్చగా ఉంటాయి.

★ కాండము పచ్చగా ఉండి తక్కువ నూగు కలిగి ఉంటుంది.

★ పూలు లేత పసుపు రంగులో ఉంటాయి.

★ కాయలు ముదురాకు పచ్చగా మధ్యస్త పొడవుగా ఉంటాయి.

★ 25-30 కోతలతో అధిక దిగుబడినిస్తుంది.

★ పల్లాకు తెగులు (YVMV) ను తట్టుకోగలదు

★ మంచి రుచి, నాణ్యత గల కాయ

★ అధిక దిగుబడులతో రైతులలో బహుళ ప్రాచుర్యం పొందినది.

## 'పవన్' చెట్టుచిక్కుడు

ఎన్ఆర్ఐ వారి పవన్ రకము ఏడాది పొడువునా కాసేచెట్టుచిక్కుడు రకం. చెట్టుచిక్కుడై నందునఅధిక సాంద్రతలో నాటుకొనవచ్చును, పైరుయాజమ్యానము తేలిక.యాజమాన్యఖర్చు తక్కువ. ఇతర కాలాల్లో పండిన పంటకు అధిక ధర లభించడముతో ఎక్కువ ఆధాయం పొందవచ్చు.

ఈ పంటలతో పాటు మొక్కజొన్న, ప్రత్తి, మినుము, నువ్వులు, సోయా చిక్కుడు, గోరుచిక్కుడు, టమాటా, తీగ కూరగాయలు, ఆకుకూరలు మొదలైన పంటలలో అధిక దిగుబడి నాణ్యత గలరకాలను ఎన్ఆర్ఐ అగ్రిటెక్ వారుసాగులోకి తీసుకువచ్చారు.

విత్తనాభివృద్ధితో బాటుగా, ఈ సంస్థ రైతులకు, రైతు సదస్సుల శిక్షణా కార్యక్రమముల ద్వారా ఆధునిక వ్యవసాయ పరిజ్ఞానము, సాగుఖర్చుతగ్గించుకొనుట, భూసార పరిరక్షణ, హైబ్రిడ్ విత్తనోత్పత్తి, సేంద్రియ వ్యవసాయం, శ్రీవరి సాగు,పెరటి తోటల పెంపకము, గ్రీన్‌హౌస్‌లో కూరగాయల సాగు మొదలగుపద్ధతుల పై కూడా రైతులకు అవగాహన కల్పించుచున్నది. వ్యవసాయ మాసపత్రికలు,ఎలక్ట్రానిక్ మీడియా ద్వారాను, టెలిఫోన్ల ద్వారా సంప్రదించే రైతుల సమస్యలకు అప్పటికప్పుడే పరిష్కారాలు సూచించి రైతు సేవలో తమవంతు కృషి చేస్తున్నారు.




చదవండి! చదివించండి!! నేడే చందాదారులు కండి!!!

సంవత్సర చందా ₹ 300/-

విడిప్రతి ₹ 30/-

అగ్రిక్లినిక్ ఆదరించండి!

సమగ్ర వ్యవసాయ మాసపత్రిక

## ఆధునిక వ్యవసాయానికి సిద్ధం కండి!

# సంక్షుభిత వ్యవసాయానికి సమగ్ర సస్య చికిత్స

# అగ్రిక్లినిక్ SM

## సమగ్ర వ్యవసాయ మాసపత్రిక

### చందా వివరములు

| చందా వివరములు | | సంస్థలు, కంపెనీలు | రైతులు, శాస్త్రవేత్తలు, విద్యార్థులు |
|---|---|---|---|
| 1. | ఒక సంవత్సర చందా | రూ. 360/- | రూ. 300/- |
| 2. | 3 సంవత్సరాల చందా | రూ. 1000/- | రూ. 850/- |
| 3. | జీవిత చందా | రూ. 5000/- | రూ. 4,000/- |

చందాలను "అగ్రిక్లినిక్, హైదరాబాద్" పేరున డిమాండ్ డ్రాఫ్ట్ (ఎం.ఒ / డి.డి) ద్వారా క్రింది చిరునామాకు పంపగలరు

Kisan SM
MEDIA INNOVATIONS PVT. LTD.

ప్లాట్ నెం. 5, MJR రెసిడెన్సి, విఠల్‌నగర్, చిన్నతోకట్ట,
న్యూ బోయినపల్లి, సికింద్రాబాద్ - 11. ఫోన్ : 040-40206238,
E-mail : info@agriclinic.org / agriclinic.org@gmail.com,
kisanmediainnovations@gmail.com


**Visit us at : www.agriclinic.org**

అన్ని రకాల పంటలలో వివిధ సూక్ష్మపోషక లోపాల నివారణకు
మరియు నాణ్యమైన అధిక దిగుబడులకు

# నోవా అగ్రిటెక్ వారి విశిష్ట ఉత్పాదనలు




నోవా ఎస్.ఒ.పి. (Sulphate of Potash)



కె-మ్యాగ్ (Potassium Schoenite)




నోవా మ్యాగ్ (Magnesium Sulphate 9.6%)



నోవా సిఎల్ఎక్స్ (AP Formula I)



లిక్విమ్యాక్స్ (AP Formula VI)



నోవా మ్యాక్స్ (AP Formula IV)




నోవా సూపర్ 789 (AP Formula IV Chelated)




నోవా బూస్ట్ (AP Formula VII)



నోవా బోరాన్ (Boron 20%)


నోవా జింక్ 33% (Zinc Sulphate Mono Hydrate 33%)



నోవా జింక్ 12% (12% EDTA Chelated)



ఎన్-కప్ (Copper Sulphate 24%)

NOVA Agri Tech Pvt Ltd ®

# నోవా అగ్రిటెక్ ప్రై. లిమిటెడ్

హైదరాబాద్ - 11 కస్టమర్ కేర్ నెం. 040-27957082

E-mail : nova.agritech@gmail.com Website : www.novaagritech.com

An ISO 9001 : 2008 Certified Company ...for better HARVEST